వనిత
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్
fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 207 పేజీలు: 10+4 వెల: 8.00

నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు
పుణేఫాద్‌లో కుప్పకూలిన ప్రైవేటు హెలికాప్టర్
5

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత



మాదాపూర్‌లో కూల్చివేసిన ఎన్ కనెన్వన్షన్ సెంటర్

## నటుడు నాగార్జునకు బిగ్‌షాక్.. అక్రమ నిర్మాణాలపై 'హైడ్రా' కొరడా

### హైకోర్టు స్టే



ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతలపై సినీహీరో నాగార్జునకు హైకోర్టులో ఊరట లభించింది. అక్రమ కట్టడం పేరుతో తన కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేయటాన్ని >>2

**భారీ పోలీసు బందోబస్తు మధ్య కొనసాగిన కూల్చివేతలు**

**తమ్మిడికుంట చెరువులో దాదాపు మూడున్నర ఎకరాలు కబ్జా అయినట్లు గుర్తింపు**

**ఆ చెరువులోని మరికొందరి అక్రమ కట్టడాలు కూడా నేలమట్టం**

**నిబంధనలు పాటించని నిర్మాణాలపై కఠిన చర్యలు: హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), అగస్టు 24 ప్రభాతవార్త:** మహానగరంలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కన్నెర్ర జేసింది. మాదాపూర్‌లోని ప్రముఖ సినీహీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా అధికారుల బృందం నేలమట్టం చేసింది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఎన్ కన్వెన్షన్ కూల్చివేత పనులను కొనసాగించింది. తమ్మిడి చెరువును కబ్జాచేసి పెద్దఎత్తున నిర్మాణాలను చేపట్టారని ఆరోపణల నేపథ్యంలో హైడ్రా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిపెట్టారు. దాదాపు మూడున్నర ఎకరాలు కబ్జాచేసి కన్వెన్షన్ హాల్‌ను నిర్మించారని అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను తొలగించటంతో పాటు >>2

### హైడ్రాచర్య బాధాకరం -నాగార్జున



మాదాపూర్ ఎన్‌కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా అధికారుల బృందం కూల్చివేయటంపై సినీహీరో నాగార్జున స్పందించారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్‌పై కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్లు తెచ్చుకున్నప్పటికీ >>2

### అనుమతిలేని నిర్మాణం -రంగనాథ్



మాదాపూర్‌లోని తమ్మిడి కుంట ఎప్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. తమ్మిడికుంటలోని >>2

### చెరువును మింగేశారు -డి.సిఎం భట్టి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు24:** చెరువులను కాపాడటమే తమ లక్ష్యమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రముఖ తెలుగుసినీనటుడు నాగార్జునకు >>2

# ఇక ఏకీకృత పెన్షన్ వ్యవస్థ

**విజ్ఞాన్ ధార అమలుకు రూ.10576 కోట్లు.. కేంద్ర కేబినెట్ ఆమోదం**

**11,12 తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** దేశంలోని ప్రభుత్వఉద్యోగులంతా తమకు కొత్తపింఛన్ విధానం వద్దని, పాత పింఛన్ విధానమే అమలు చేయాలని ఆందోళనలు చేస్తున్న క్రమంలోప్రభుత్వం రెండింటినీ కాదని కొత్త పింఛన్ వ్యవస్థను అమలులోకి తీసుకువస్తోంది. ఏకీకృత పింఛన్ పథకం (యుపిఎస్)గా పిలుస్తున్నఈ పథకం అమలు వల్ల 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మేలు జరుగుతుందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. శనివారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకు వచ్చిన ప్రతిపాదనలను ఆమోదించారు. 2025 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈ కొత్త యుపిఎస్ వ్యవస్థను అమలు చేస్తారు. ఉద్యోగులకు మరో ఆఫర్ కూడా ఇచ్చింది. >>2

# రెండు, మూడు రోజుల్లో పిసిసి కొత్త సారథి!

**ఆ తర్వాతే కేబినెట్ విస్తరణ**

### ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన సిఎం రేవంత్



శనివారం అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు చైర్మన్ ఖలీద్ సైఫుల్లారహ్మాని సిఎం రేవంత్ రెడ్డితో భేటీ దృశ్యం. ఎంపి అసదుద్దీన్ ఉన్నారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు24:** 2,3 రోజుల్లో తెలంగాణ నూతన పిసిసి సారథి పేరును అధిష్ఠానం ప్రకటించనుంది. పిసిసి అధ్యక్ష పదవిని ఈసారి బీసీకే ఇవ్వాలని అధిష్ఠానం స్పష్టంగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం, పార్టీ సారథిగా పదవీకాలం సైతం ముగియడంతో కాంగ్రెస్‌కు నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ మేరకు రెండు,మూడు రోజుల పాటు ఢిల్లీలోనే ఉన్నముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు. ఢిల్లీలోనే ఉన్నన్ని రోజులు ఇద్దరు కేంద్ర మంత్రులతో సమావేశాలు ముగిసిన తర్వాత పార్టీ అంశాలపై దృష్టి పెట్టారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసి వేణుగోపాల్‌తో సమాలోచనలు చేశారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ కూడా ఢిల్లీ పెద్దలతో సమావేశమయ్యారు. పిసిసి అధ్యక్షుడి మార్పు, మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు,పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి,భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమారెడ్డిలతో >>2



శనవారం మీడియాతో హైల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్

# మంకీ పాక్స్ లేదు..

### 4,600 డెంగ్యూ కేసులు నమోదు

**హైల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24:** కరోనా ప్రళయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రపంచ దేశాల్లో చాప కింద నీరులా మంకీ పాక్స్ విస్తరిస్తున్నది. ఈ వైరస్ విషయంలో ఇప్పటికే డబ్ల్యుహెచ్ఓ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించగా మంకీపాక్స్ కేసులు మన పొరుగు దేశాల్లోనూ క్రమంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేప థ్యంలో తెలంగాణలో మంకీపాక్స్ పై డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్ కీలక ప్రకటన చేశారు. >>2

# ఎపికి వెళ్లిన నిధులివ్వండి



శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌తో భేటీ అయిన డి.సిఎం భట్టి

**రుణాలు 'రీస్ట్రక్చర్'కూ అవకాశం ఇవ్వాలి**

**8 అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో డి.సిఎం భట్టి భేటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు24:** విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. శనివారం ఢిల్లీలో నిర్మలా సీతారామన్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను నిర్మలా సీతారామన్‌కు వివరించామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరామన్నారు. విభజన చట్టంలోని నిధుల పంపకం త్వరిగతిన చేయాలని కోరినట్లు వెల్లడించారు. విద్యుత్ విషయంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి గుర్తు చేశామన్నారు. ఏపీ,తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిధులు ఏపీ ఖాతాలోనే వేశారని, అందులోని తెలంగాణ వాటా నిధులు తిరిగి వెనక్కి ఇవ్వాలని కోరామన్నారు. 2019-20 నుంచి ఇప్పటి వరకు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సంబంధించి కేంద్రం నిధులు తెలంగాణకు అందలేదని వాటిని కూడా విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు. కేంద్ర ప్రయోజిత పథకాల నిధుల విడుదలతో పాటు విభజన చట్ట ప్రకారం రావాల్సిన నిధుల గురించి గుర్తు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం బడ్జెటేతర రుణాలు చేసిందని,అవి రాష్ట్ర ఖజానాపై తీవ్ర రుణ భారాన్ని మోపుతున్నాయన్నారు. వీటిని రీ షెడ్యూల్ చేసి కొంత ఉపశమనం కలిగించాలని కోరానన్నారు. రూ.31,795 కోట్ల మేర అధిక వడ్డీకి గత ప్రభుత్వం రుణాలు చేసిందని వెల్లడించారు. 10.75శాతం, 11.25 శాతం వడ్డీ రేటుతో రుణాలు తీసుకుందని, రుణాలు 'రీస్ట్రక్చర్' చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని, వడ్డీ రేట్లు తగ్గించేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారనని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయని, ప్రతి నెల జీతాల కంటే ఎక్కువ అప్పులు, వాటి వడ్డీలకే చెల్లించేందుకే ఆదాయం అయిపోతుందని పేర్కొన్నారు. మొత్తం తెలంగాణ ప్రభుత్వం 8 అంశాలపై కేంద్ర మంత్రిని కోరగా, వాటిపై ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. వీటి పరిష్కారం కోసం త్వరలోనే రాష్ట్ర అధికారులతో కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఒక సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు.

**సోమశిల-సంగమేశ్వర బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ వేగం పెంచండి:**
**కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన మంత్రి జూపల్లి**
7


# ఇంజినీరింగ్ ఫార్మసీ కౌన్సెలింగ్ ఆలస్యం!



**పిసిఐ అనుమతుల కోసం నిరీక్షణ**

**సెప్టెంబర్ రెండో వారంలో కౌన్సెలింగ్‌కు అవకాశం**

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ కౌన్సెలింగ్ ఆలస్యం కానుంది. ఇప్పటికే ఎప్ సెట్-2024లో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ పూర్తి కాగా.. ఈ పాటికే ఫార్మసీ కౌన్సెలింగ్ కూడా ప్రారంభం కావల్సి ఉంది. అయితేఇప్పటికీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) నుంచి ఫార్మసీ కాలేజీలకి అనుమతులు రాకపోవడంతో.. ఫార్మసీ కౌన్సెలింగ్ ఆలస్యం కానున్నట్టు తెలుస్తోంది. అయితే పీసీఐ నత్తనడకన అనుమతుల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది ఫార్మసీ కౌన్సెలింగ్ ఆలస్యం కానున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఎప్ సెట్-2024 ద్వారా కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో ఉన్న 86,943 సీట్లకి గానూ 75,107 సీట్లనుభర్తీ చేశారు. మరో11,836 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం క్లాసులు కూడా ఈ నెల 17 నుంచి అధికారికంగా ప్రారంభమయ్యాయి. కానీఇప్పటి వరకు ఫార్మసీకౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయలేదు. ప్రతి ఏడాది ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ పూర్తయ్యే కంటే ముందే ఫార్మసీ కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను జారీ చేసి.. కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారు. కానీ ఈ ఏడాది పీసీఐ ఫార్మసీ కాలేజీలకు అనుమతులు ఇవ్వడంలో ఆలస్యం కానున్న నేపథ్యంలో ఇప్పటి వరకు కౌన్సెలింగ్ నోటిఫికేషన్ జారీ కాలేదు. అయితే పీసీఐ రాష్ట్రంలోని ఫార్మసీ కాలేజీలకి సెప్టెంబర్ మొదటి వారంలో అనుమతులు ఇచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.సెప్టెంబర్ 2వ వారంలో కౌన్సెలింగ్‌ను ప్రారంభించే అవకాశం ఉంటుంది. కౌన్సెలింగ్ ప్రక్రియ అక్టోబర్ చివరి నాటికి ముగియనున్నట్టు తెలుస్తోంది. దీంతో ఫార్మసీ క్లాసులు నవంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్టు >>2



# ఊపిరితిత్తుల కేన్సర్‌కు టీకా రెడీ

**లండన్, ఆగస్టు 24:** ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం అవుతున్న వ్యాధుల్లో కేన్సర్ కీలకంగా ఉంది. వీటిలో ఊపిరితిత్తుల కేన్సర్‌కు లక్షలాదిమందిప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా 1.8 మిలియన్లమంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. ఈక్రమంలోప్రపంచంలోనే తొలిసారిగా ఊపిరితిత్తుల కేన్సర్‌కుబ్రిటన్ పరిశోధకుల బృందం టీకాను రూపొందించింది. బిఎన్‌టి116 పేరిట తయారుచేసిన టీకాను యుకెకు చెందిన ఒక ఊపిరితిత్తుల కేన్సర్ రోగికి ప్రయోగించారు. కోటి ఆశలతో ఈ టీకా పనితీరును పరిశీలిస్తున్నారు. ఇది విజయవంతం అయితే వేలాదిమందిప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ టీకాను బయోఎన్‌టెక్ కంపెనీ రూపొందించగా జానస్జ్ రాక్జ్‌కు జబ్(67) అనే ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుడికి ఆరు సిరంజిల వ్యాక్సిన్‌ను ఇచ్చారు. తొలివ్యాక్సిన్ వేయించుకున్న జానస్జ్ మాట్లాడుతూ ఈ ప్రయోగం విజయవంతం అయితే తనలా ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతున్న వందలాదిమందికి ఉపయోగపడుతుందన్నారు. వ్యాక్సిన్ ప్రయోగంలో తాను మొదటి వ్యక్తినా లేక వందో వ్యక్తినా అనే విషయం తనకు పట్టింపులేదన్నారు. ఈటీకా ఎంతో సాయపడుతుందనితాను విశ్వసిస్తున్నట్లుచెప్పారు. వ్యాక్సిన్ వేగంగా ఉత్పత్తికి వెళితే ఇతర రోగుల ప్రాణాలు కాపాడవచ్చనిఅన్నారు. కీమోథెరపీ కంటే కచ్చితత్వంతో ఇదిపనిచేస్తుందని వర్సిటీ కళాశాల లండన్ ఆసుపత్రి వైద్యులు ధీమాగా ఉన్నారు. ఇది ఆరోగ్యకర కణాలపై ఏవిధమైననష్టాన్ని కలిగించదని స్పష్టంచేసారు. నొప్పిలేకుండా వ్యాధినినివారించవచ్చని తెలిపారు. ఇది కీమో కంటే చాలా మెరుగైన చికిత్స అనిఅన్నారు. రోగిశరీరంలోని క్యాన్సర్ కణితులను గుర్తించి వాటిపై పోరాడటానికి రోగ నిరోధక వ్యవస్థలకు శిక్షణ ఇస్తుందని ఇదిరోగ నిరోధక ప్రతిస్పందనలను అణిచివేసే కణాలను సమర్థవంతంగా తొలగించగులుగుతందని వైద్యులువెల్లడించారు. రోగులపై ఈ వ్యాక్సిన్‌ట్రయల్స్ అమెరికా,జర్మనీ, హంగెరీ, పోలెండ్, టర్కీ, స్పెయిన్ దేశాలలోకూడా మొదలయ్యాయి.



శనివారం మహిళా కమిషన్ ఎదుట హాజరైన అనంతరం మీడియాతో కెటిఆర్. చిత్రంలో సబిత, కవిత తదితరులు

# కాంగ్రెస్, బిఆర్ఎస్ మహిళా 'రణం'

**కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చిన మాజీ మంత్రి కెటిఆర్**

**క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ మహిళా నేతల డిమాండ్**


**పోటీగా బిఆర్ఎస్ మహిళా నేతల ప్రదర్శన**

**బుద్ధభవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత**



శనివారం కార్యాలయం వద్ద కెటిఆర్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మహిళా కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 24,ప్రభాతవార్త:** మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు పథకంపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదుపై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు శనివారం 11గంటల సమయంలో మహిళా కమీషన్ ముందు హాజరయ్యారు. ఈ క్రమంలో మహాలక్ష్మి పథకం ద్వారా లబ్దిపొందుతున్న మహిళల పట్ల కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన మహిళా కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో బుద్ధభవన్‌లోని మహిళా కమీషన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా వారు మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేసారు. కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కేటీఆర్ వాహనాన్ని అడ్డుకునేందుకు మహిళా కాంగ్రెస్ నేతలు యత్నించారు. పోటీగా బీఆర్ఎస్ మహిళా నేతలు పెద్దఎత్తున అక్కడికి చేరుకోవడంతో మహిళా కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మహిళా నేతలకు మధ్య తీవ్ర వాగ్వివాదం నడిచింది. ఇరుపార్టీల మహిళా నేతలమధ్య తోపులాట జరిగింది. దీంతో బుద్ధభవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హైదరాబాద్ మహిళా కమీషన్ ముందు హాజరైన కేటీఆర్ తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. కేటీఆర్‌తో పాటు లోపలికి వెళ్లేందుకు బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లకు >>2



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన మాజీ ప్రధాని దేవెగౌడ

# ఇక ఏకీకృత పెన్షన్ వ్యవస్థ

>> కొత్తపింఛన్‌వ్యవస్థ అంటే ఎన్పీఎస్ కావాల లేక ఏకీకృత కొత్త పింఛన్‌వ్యవస్థ అంటే యుపిఎస్ కావాలా అన్నది వారే ఎంపికచేసుకోవచ్చని కేంద్ర మంత్రి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కనీస పింఛన్‌ను అమలుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఉద్యోగుల కుటుంబాల్లో భరోసా కల్పించేందుకు హామీపూర్వక పింఛన్ అమలుచేస్తామని, కుటుంబ పింఛన్, హామీపూర్వక కనీస పింఛన్లను ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక హామీ పూర్వకపెంఛన్‌లో గడచిన 12నెలల్లో సగటు 50శాతం మూల వేతనం రిటైర్మెంట్‌కు ముందే పొందే వీలుంటుంది.అయితే వారు కనీసం 25 ఏళ్ల సర్వీసు కాలం పూర్తి చేసి ఉండాలి. అలాగే పదేళ్ల సర్వీసు కాలం పూర్తిచేసిన అందరు కూడా ఈ హామీపూర్వక పింఛన్ పొందేందుకు అర్హత పొందుతారు. అలాగే కేంద్రకేబినెట్ మరో రెండుకీలక నిర్ణయాలకు కూడా ఆమోదం పలికింది. 11,12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. పారిశ్రామిక, ఐటి విప్లవం తరహాలోనే త్వరలో బయో విప్లవం రాబోతున్నదని బయో టెక్నాలజీ, జీవశాస్త్ర రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలుపెరుగుతాయని అన్నారు. శాస్త్రసాంకేతికశాఖ ఆధ్వర్యంలోని సమీకృత కేంద్రరంగపథకం సైన్స్‌స్ట్రీమ్‌లో విలీనమైన మూడు పథకాలను కొనసాగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 'విజ్ఞాన్‌ధార' పేరుతో ఈపథకం అమలుచేసేందుకు కొనసాగించారు. ఈ పథకం కింద 10,576 కోట్ల రూపాయలు నిధులు కూడా కేటాయించారు. పరానయవరణ వ్యవస్థను పటిష్టంచేయడంకోసం శాస్త్ర సాంకేతికత విభాగంలో సామర్థ్యం పెంపుతోపాటు పరిశోధన, ఆవిష్కరణ సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడం ముఖ్య లక్ష్యాలుగా నిర్దేశిస్తోంది.

## మహిళా 'రణం'

>> అనుమతి ఇవ్వక పోవడంతో వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఇదే సమయంలో కేటీఆర్ మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుద్ధ భవన్‌వద్ద ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. క్షమాపణలు చెప్పేవరకు వదిలి పెట్టబోమంటూ మహిళాకమిషన్ కార్యాలయం రాష్ట్రఅధ్యక్షురాలు సునీతారావ్ బైఠాయించారు. ఈ క్రమంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ శ్రేణులు ఇరువురు పోటాపోటీగా ఆందోళనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.పరస్పరం తోపులాటలు,నినాదాలతో మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట పరిస్థితి రణరంగంగా మారింది.దీంతో పోలీసులు ఆందోళన చేస్తున్న మహిళా కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేసారు.

### క్షమాపణలు చెప్పిన కెటిఆర్ మహిళా కమిషన్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై చేసిన వ్యాఖ్యలకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) క్షమాపణలు చెప్పారని రాష్ట్ర మహిళా కమిషన్ వెల్లడించింది. బస్సు ప్రయాణంపై మహిళలను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలకుగాను రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. దీనిపై కేటీఆర్ శనివారం తమ ముందు హాజరై వివరణ ఇచ్చారని మహిళా కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. తన వ్యాఖ్యల పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారని, అధికారికంగా క్షమాపణలు చెప్పారని పేర్కొంది.

# ఎన్‌కన్వెన్షన్ కూల్చివేత

>> చెరువులను రక్షించటం,విపత్కర పరిస్థితుల్లో నగరానికి ఏలాంటి నష్ట వాటిల్లకుండా చూసుకునే ప్రధాన ఉద్దేశంతోనే హైడ్రా ఏర్పాటైంది. ఈ క్రమంలోనే ఇటీవల నగరంలోని పలు ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా రుళిపించింది. ఈ నేపథ్యంలోనే నగరం నడిబోడ్డున ఉన్న మాదాపూర్‌లో అక్రమంగా నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు అందినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఈనెల 21వ తేదిన మంత్రి లేఖ కూడా రాశారు. దీంతో విచారణ చేపట్టిన హైడ్రా శనివారం ఉదయమే ఎన్.కన్వెన్షన్ కూల్చివేత పనులను ప్రారంభించింది. తమ్మిడికుంట ఎఫ్‌టీఎల్ మొత్తం విస్తీర్ణం దాదాపు 29.24 ఎకరాలు కాగా 2014లో 2.39 ఎకరాల్లో 19 అక్రమ నిర్మాణాలను నిర్మించినట్లు హైడ్రా గుర్తించింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో 2020లో దాదాపు 4.69 ఎకరాల్లో 32 ఆ క్రమ కట్టడాలను నిర్మించినట్లు తేలింది. తమ్మిడి కుంట బఫర్ జోన్ మొత్తం విస్తీర్ణం 10 ఎకరాల ఉంటుందని హైడ్రా పేర్కొంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఎన్‌కన్వెన్షన్ తో పాటు తమ్మిడి చెరువులో ప్రైవేటు వ్యక్తుల షెడ్లను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు ఆయా శాఖల అధికారుల బృందం హైడ్రా బృందం కూల్చివేసింది. కూల్చివేతలలో ఎక్కడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేట్టారు. ఎన్ కన్వెన్షన్ కు వచ్చే దారులను అధికారులు పూర్తిగా మూసివేశారు. బుల్‌డోజర్లు, క్రేన్లు, భారీ అధునాతన మిషన్లతో అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు పూర్తిస్థాయిలో నేలమట్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ బీజేపీ నేత, జనంకోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి 2012లోనే తమ్మిడికుంట చెరువు కబ్జాకు గురవుతుందనే విషయాన్ని బహిరంగంగా వివిధ శాఖల అధికారులకు,లోకాయుక్తకు ఫిర్యాదుల రూపంలో అందించారు. 2014లో హెచ్ఎండీఏ తమ్మిడి కుంట చెరువు ఎఫ్‌టీఎల్,బఫర్‌జోన్‌లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ జారీ చేయబడింది. 2014లో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత ఎన్-కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్దమైన ప్రక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించింది. దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ సమక్షంలో ఎఫ్‌టీఎల్ సర్వే నిర్వహించబడం జరిగింది. సర్వే నివేదిక కూడా తెలియజేయటం జరిగింది. ఈ తరువాత ఎన్ కన్వెన్షన్ మియాపూర్ ఆడిషనల్ జిల్లా కోర్టును సంప్రదించింది. 2017లో సర్వే నివేదికపై జిల్లా జడ్జి కోర్టు ఆదేశంతో కేసు పెండింగ్‌లో ఉంది.ఈ లోపుగా ఎన్ కన్వెన్షన్ తన అక్రమ నిర్మాణ సామ్రాజ్యాన్ని విస్తరింపచేసిందని జనంకోసం పలుసార్లు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నే ఉంది..

**కూల్చివేతలను స్వాగతిస్తున్నాం:కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి**

ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతను స్వాగతిస్తున్నామని జనంకోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. జనంకోసం ఈనెల 20వ తేదిన చేసిన ఆధారాలతో కూడి ఫిర్యాదుపై స్పందించి భూగామేట్ తమ్మిడికుంట చెరువులో ఎన్ కన్వెన్షన్ ఇతర ఆక్రమణలను తొలగించటంపై ఆయన హర్షం వ్యక్తం చేవరాశ. చెరువు విస్తీర్ణం 29ఎకరాల 24గుంటలు ఉండగా అందులో 3ఎకరాల 30 గుంటలు ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్‌లలో హీరో అక్కినేని నాగార్జున కబ్జాచేశారని, ఐరిగేషన్ నార్త్‌ట్యాంక్ డివిజన్ ఈఈ 2021 లోనే లోకాయుక్తలో వ్రాత పూర్వక స్టేట్ మెంట్ ఇచ్చిన ఆధారాలను హైడ్రాకు జనం కోసం ఇచ్చిందన్నారు. దాని ఆధారంగా హైడ్రా చర్యలు తీసుకుందని, ఒక మంచి నిర్ణయాన్ని తీసుకుని తమ్మిడికుంటను కాపాడిన హైడ్రాను అభినందిస్తున్నామన్నారు ప్రతీ చెరువులో రాజకీయ నాయకుల పాత్ర ఉందని, వారు మాట్లాడకుండా ఉండటం మంచిదన్నారు.

## హైడ్రాచర్య బాధాకరం

>> కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతలు చేపట్టడం బాధాకరమన్నారు. తమ ప్రతిష్టను కాపాడటం కోసం కొన్ని వాస్తవాలను తెలియజేయటం కోసం చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఏలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన స్పష్టం చేశారు.తాము నిర్మించిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ భూమి పట్టాభూమియని, ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా అక్రమణకు గురికాలేదన్నారు. ప్రైవేటు స్థలంలో నిర్మించిన భవనమన్నారు. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేయబడిందన్నారు. కూల్చివేతలు కేవలం తప్పుడు సమాచారంతో,చట్టవిరుద్ధదంగా జరిగిందన్నారు. శనివారం ఉదయం కూల్చివేతలకు ముందు తమకు ఏలాంటి నోటీసులు జారీ చేయలేదనానరు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయటం సరికాదన్నారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పునిస్తే కూల్చివేతలను తానే నిర్వహించి ఉండేవాడినని ఆయన పేర్కొన్నారు. తాజా పరిణామాల వల్ల తాము ఆక్రమణలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఆ అభిప్రాయం పోగెట్టాలనేదే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. అధికారులు చేసిన చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని,అక్కడే తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని అక్కినేని నాగార్జున వెల్లడించారు.

## అనుమతిలేని నిర్మాణం

>> అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్ ఉందని, చెరువులోని ఎఫ్‌టీఎల్‌లో ఎకరా 12 గుంటలు బఫర్‌జోన్ పరిధిలోని 2ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారన్నారు. ఈ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి ఏలాంటి అనుమతులు లేవని, బిల్డింగ్ రెగ్యూలరైజేషన్ స్కీమ్ (బిఆర్ఎస్) కింద అనుమతుల కోసం ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించిందని, కాని సంబందిత అధికారులు బీఆర్ఎస్‌కు అనుమతించలేదన్నారు. తమ్మిడికుంట చెరువు చుట్టుపక్కల మాదాపూర్, హైటెక్స్ పరిసర ప్రాంతాలను అనుసంధానించే నాలాలలో తనిఖీలు చేయని ఆక్రమణల కారణంగా తీవ్ర నీటి ఎద్దడి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు, నీటి నిల్వ సామర్థ్యం 50-60శాతానికి కుంచించుకుపోవడంతో తమ్మిడి కుంట చెరువు దిగువ ప్రాంతాలు నిత్యం భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ముంపుకు గురవుతున్నాయన్నారు. ఫలితంగా దిగువ ప్రాంత ప్రజలకు తీవ్ర ఆస్తినష్టం జరుగుతోందన్నారు. ఈ క్రమంలోనే ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ శాఖల సమన్వయంతో తమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాలను కూల్చివేయటం జరిగిందన్నారు. తెలంగాణ హైకోర్టు మద్యాహ్నం మధ్యంతర స్టే ఇచ్చిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.

## చెరువును మింగేశారు

>> చెందిన హైదరాబాద్‌లోని ఎన్-కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై ఆయన స్పందించారు. ఈమేరకు శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్,రాక్స్(సరస్సులు,రాళ్లు)కు నెలవు అన్నారు. వీటిని కాపాడు కోవాలంటూ పర్యావరణ వేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారని గుర్తు చేశారు. చెరువులను అక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసేందే హైడ్రా అని ఆయన వివరించారు. హైడ్రాను ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే నిర్మాణాలు చేపట్టారని,వాటిని కూల్చేస్తున్నారని భట్టి విక్రమార్క స్పష్టత ఇచ్చారు. శాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు,విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయో తెలుసుకుంటున్నామన్నారు. రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ ఫోటోలను తీసి,అంతకు ముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం,చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు.అన్ని లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.




శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జంతు సంరక్షణపై నిరసన తెలుపుతున్న ఆందోళన కారులు

## ఇంజినీరింగ్ ఫార్మసీ కౌన్సెలింగ్ ఆలస్యం!

>> తెలుస్తోంది. ఫార్మసీ కౌన్సెలింగ్‌లో ఇంటర్‌లో బైపీసీ చేసిన విద్యార్థులతోపాటు.. ఎంపీసీ విద్యార్థులకి కూడా అవకాశం కల్పిస్తారు. దీంతో ఎంపీసీ చేసి ఫార్మసీ కోర్సుల్లో చేరాలనుకునే వారు కౌన్సెలింగ్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇక బైపీసీ చేసిన వారిలో ఎక్కువ మంది నీట్ ద్వారా ఎంబీబీఎస్‌లో చేరడానికి చూస్తారు. ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్ పూర్తయిన తరువాత వాటిల్లో సీట్లు రాకపోతే ఫార్మసీ కోర్సుల్లో చేరుతారు. ఈ ఏడాది నీట్ కౌన్సెలింగ్ కూడా ఆలస్యం కావడంతో.. ఫార్మసీ కౌన్సెలింగ్ కూడా లేట్‌గా జరగనుంది. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 122 ఫార్మసీ కాలేజీలు పీసీఐ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది 119 ఫార్మసీ కాలేజీలకి పీసీఐ అనుమతి ఇచ్చింది. వాటిలో 4505 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది 122 ఫార్మసీ కాలేజీలు అనమతులకి దరఖాస్తు చేసుకున్నాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది ఫార్మసీ సీట్లు పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గత ఏడాది మూడు యూనివర్సిటీ ఫార్మసీ కాలేలతోపాటు.. మరో 116 ప్రైవేటు కాలేజీలకి అనుమతి ఉంది.

# పిసిసి కొత్త సారథి!

>> ఉమ్మడి సమావేశంతో పాటు విడివిడిగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకన్నట్లు సమాచారం. విస్తృత చర్చలు జరిపిన అధిష్ఠానం తుది నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. క్రియాశీలకంగా ఉండే వ్యక్తిని పిసిసి అధ్యక్షుడిగా నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.పిసిసి అధ్యక్ష పదవి నిర్ణయం తర్వాత మంత్రివర్గ విస్తరణలో సామాజిక కూర్పు ఆధారపడి ఉంటుందని సమాచారం. 2,3 రోజుల్లోనే పిసిసి అధ్యక్షుడి ఎంపిక,వెంటనే మంత్రి పదవులకు పేర్లు ఖరారు కావొచ్చని తెలుస్తోంది. పిసిసి కొత్త అధ్యక్షుడి ఎంపిక,మంత్రివర్గ విస్తరణపై గతంలో పలుమార్లు చర్చలు జరిగినా కొలిక్కి రాలేదు. ఈ మేరకు పదవులను ఆశించేవారి నుంచి ఒత్తిడి పెరగడంతో సామాజిక వర్గాల మధ్య సమతౌల్యం పాటిస్తూ పిసిసి అధ్యక్షుడు నియామకం అయిన వెంటనే మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గంలోకి ఆరుగురిని తీసుకునే అవకాశం ఉండగా, ప్రస్తుతం నలుగురికి చోటు కల్పించవచ్చని ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, వాకిటి శ్రీహరి ముదిరాజ్, మల్‌రెడ్డి రంగారెడ్డి,ప్రేమ్‌సాగర్‌రావు, ఎన్నికలకు ముందు పార్టీలో చేర్చుకునే సమయంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిలకు హామీ ఇచ్చారంటూ వారి పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఈ పేర్ల నుంచి మంత్రివర్గ విస్తరణలో నలుగురికి అవకాశం లభించవచ్చని అంటున్నారు. మిగిలన రెండు అలాగే ఉంచాలన్న ప్రాథమిక అభిప్రాయానికి కాంగ్రెస్ అధిష్ఠానం వచ్చినట్లు సమాచారం. బీసీల్లో బలమైన సామాజికవర్గంగా గుర్తింపు పొందిన ముదిరాజ్‌ల నుంచి వాకాటి శ్రీహరికి కచ్చితంగా చోటు లభిస్తుందని అంటున్నారు. బీసీల్లో మరో బలమైన యాదవ సామాజిక వర్గానికి,ఎస్టీల నుంచి లంబడాల్లో ఒకరికి, ఎస్సీల నుంచి మరొకరికి అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. పిసిసి అధ్యక్ష పదవికి బీసీల నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్,ఎస్సీల నుంచి సంపత్‌కుమార్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఎస్టీల నుంచి ఎంపీ పోరిక బలరాంనాయక్‌ల పేర్లను రాష్ట్ర నాయకులు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఎస్సీలకు అవకాశం ఇవ్వాలనుకుంటే వర్గీకరణ తీర్పు నేపథ్యంలో లక్ష్మణ్‌కుమార్‌కు,ఎస్టీలకు ఇవ్వాలనుకుంటే బలరాంనాయక్‌కు, బీసీలకైతే మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఎక్కువ అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని మంత్రివర్గం, పిసిసి చీఫ్,డిప్యూటీ స్పీకర్,చీఫ్ విప్... ఇలా అన్ని పదవులపై అధిష్ఠానం కసరత్తును పూర్తి చేసినట్ల సమాచారం. నూతన పిసిసి అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ వైపు మొగ్గు చూపినట్లు ప్రచారం జరిగినప్పటికీ అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. చివరి దశలో మళ్లీ మార్పులకు అవకాశం లేకపోలేదని అధిష్ఠానంపై కొందరు వత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 405033
2nd Prize Rs.7000/- 69351
3rd Prize Rs.3500/-
02536 22162 25995 27777 44587
46563 49331 53821 82579 89337
4th Prize Rs.200/-
0175 0480 0755 2856 2869
4829 6574 6630 6928 8465
5th Prize Rs.100/-
1929 2077 2148 3810 5000
6435 6824 7172 7396 8174
6th Prize Rs.50/-
0374 1706 3497 6147 7239 8420
0391 1722 3519 6197 7348 8441
0445 1835 3923 6223 7363 8619
0510 1984 4453 6310 7452 8677
0625 2036 4563 6424 7545 8883
0650 2058 4650 6453 7561 8904
0819 2121 4845 6464 7586 9002
1007 2155 4856 6542 7676 9059
1027 2365 4860 6592 7688 9349
1175 2417 5223 6611 7789 9488
1186 2501 5238 6624 7801 9535
1268 2570 5258 6639 7951 9546
1288 2640 5580 6641 7988 9590
1319 2643 5618 6643 8092 9840
1336 2917 5656 6841 8169 9928
1477 3098 5678 6870 8203
1487 3279 6078 7131 8309

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 601085
2nd Prize Rs.7000/- 12390
3rd Prize Rs.3500/-
15608 25881 35518 43255 56384
60830 80137 83644 84166 87875
4th Prize Rs.200/-
1243 1714 1907 3192 3537
4191 5243 8234 8877 9555
5th Prize Rs.100/-
0216 1494 2411 2422 3003
4726 4915 5206 7866 8971
6th Prize Rs.50/-
0000 2197 3565 4969 6999 8295
0107 2264 3633 5005 7081 8463
0214 2293 3806 5015 7106 8660
0224 2441 3848 5028 7115 8719
0642 2485 3901 5230 7142 8922
0932 2584 3984 5261 7168 8926
0971 2789 3985 5281 7176 9193
1225 2844 4029 5315 7254 9232
1443 2891 4087 5354 7452 9302
1485 2966 4094 5537 7508 9494
1514 3013 4353 5567 7536 9616
1553 3112 4450 5790 7650 9914
1734 3133 4470 5807 7742 9921
1740 3177 4562 6532 7811 9922
1749 3235 4758 6569 7821 9945
1869 3397 4762 6572 7987
2183 3561 4777 6681 8025

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 452590
2nd Prize Rs.7000/- 08300
3rd Prize Rs.3500/-
00787 14377 25726 30023 45447
54611 63876 65596 66708 87590
4th Prize Rs.200/-
0534 0756 1023 3533 3654
3886 4795 6424 7593 9137
5th Prize Rs.100/-
0386 2994 3378 4235 5377
5922 6330 7450 8391 9965
6th Prize Rs.50/-
0095 2473 3623 5807 7301 8394
0268 2619 3676 5918 7322 8606
0464 2695 3788 5934 7577 8643
0467 2763 3931 6064 7613 8668
0528 2850 4023 6079 7660 8784
0574 2965 4149 6097 7758 8823
0826 3108 4151 6102 7799 9169
0954 3177 4276 6150 7939 9253
1173 3204 4570 6254 8054 9661
1578 3226 4638 6599 8097 9683
1600 3289 4753 6666 8114 9716
1611 3299 4765 6722 8138 9795
1865 3382 4989 6907 8169 9822
2187 3455 5122 6956 8250 9860
2224 3475 5292 7044 8255 9999
2318 3482 5307 7145 8272
2398 3484 5396 7277 8277

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 619308
2nd Prize Rs.7000/- 55148
3rd Prize Rs.3500/-
01134 06390 07165 40155 41273
45821 55025 60632 77208 88971
4th Prize Rs.200/-
0574 0822 1478 1760 2909
5209 5397 6694 7476 7764
5th Prize Rs.100/-
1231 1647 2073 3722 3897
4428 5819 6370 7162 7399
6th Prize Rs.50/-
0310 1511 2828 4503 6883 8391
0384 1533 2846 4823 6904 8779
0394 1603 2859 5031 7002 8823
0441 1715 2946 5051 7013 8845
0569 1914 3053 5149 7072 9061
0588 1956 3090 5316 7156 9091
0650 2071 3380 5371 7296 9129
0688 2096 3382 5520 7414 9148
0803 2138 3393 5544 7421 9247
0876 2141 3421 5700 7614 9425
1031 2187 3482 5768 7675 9624
1042 2218 3496 5879 7719 9653
1314 2236 3546 6362 7757 9731
1373 2294 3635 6564 7788 9832
1382 2311 3867 6679 7983 9922
1383 2446 4025 6697 8081
1441 2598 4116 6798 8196

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867557
2nd Prize Rs.7000/- 50980
3rd Prize Rs.3500/-
04275 05142 27830 35691 41465
45691 48184 63113 66208 94686
4th Prize Rs.200/-
2829 3483 3737 4194 4419
4961 6459 7764 9901 9975
5th Prize Rs.100/-
0901 1400 1771 3604 4724
5746 6029 8197 9142 9948
6th Prize Rs.50/-
0069 1255 2625 3994 6000 8136
0167 1442 2661 4016 6190 8427
0267 1561 2870 4073 6255 8488
0382 1621 3082 4146 6389 8655
0417 1773 3104 4177 6394 8732
0451 1795 3112 4308 6429 8739
0464 1959 3240 4314 6638 8826
0492 2010 3360 4547 6698 8868
0534 2130 3377 4758 6727 8909
0541 2190 3478 4834 6921 8956
0771 2210 3642 4846 7344 9132
0782 2224 3669 4906 7871 9201
0849 2368 3724 5022 7877 9503
0982 2380 3778 5071 7992 9540
1047 2515 3891 5671 8031 9878
1092 2516 3901 5744 8050
1187 2581 3912 5781 8134

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867495
2nd Prize Rs.7000/- 43980
3rd Prize Rs.3500/-
22176 27867 45863 64930 71880
73165 81813 84183 86448 86594
4th Prize Rs.200/-
2855 3619 4809 5251 5877
7652 7822 8240 8425 9098
5th Prize Rs.100/-
0153 0197 0473 1333 2654
3088 3187 5242 5937 8306
6th Prize Rs.50/-
0035 2569 4295 6412 7350 8647
0273 2634 4618 6512 7647 8747
0312 2678 4742 6590 7662 8764
0407 2691 5097 6600 7683 8829
0485 2954 5159 6668 7685 9143
0710 2982 5509 6738 7808 9193
0715 3061 5522 6803 7815 9293
0993 3149 5860 6933 7842 9328
1104 3208 5894 6954 7903 9377
1127 3329 6030 6976 7968 9402
1153 3595 6126 6998 8104 9435
1267 3600 6184 7004 8170 9484
1577 3633 6292 7049 8191 9722
2156 3961 6302 7190 8265 9774
2224 3979 6307 7202 8287 9936
2287 4223 6360 7287 8512
2510 4227 6371 7341 8533

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 657490
2nd Prize Rs.7000/- 19907
3rd Prize Rs.3500/-
09461 29717 39264 50020 60309
63561 68635 80394 86291 94352
4th Prize Rs.200/-
0583 1638 1689 2735 4651
4931 5039 5331 6038 8771
5th Prize Rs.100/-
0222 0871 1812 1847 2349
3963 4290 6360 7970 8754
6th Prize Rs.50/-
0151 1366 2889 4846 6783 8614
0291 1382 2900 4897 6803 8686
0294 1395 3016 5005 6839 8746
0322 1515 3107 5014 6882 8792
0338 1540 3140 5205 6891 8840
0359 1618 3200 5236 6920 8896
0398 1757 3236 5317 6977 8908
0615 1933 3361 5328 6984 8975
0628 2120 3395 5410 7160 9275
0820 2144 3598 5631 7396 9518
0841 2311 3630 5643 7623 9592
0965 2320 4392 5798 7815 9654
1007 2333 4495 5955 8124 9749
1011 2428 4528 6232 8178 9793
1097 2572 4658 6274 8285 9983
1143 2680 4672 6428 8353
1186 2765 4726 6501 8466

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 267129
2nd Prize Rs.7000/- 47917
3rd Prize Rs.3500/-
02959 03593 08184 16580 25255
31650 38767 64275 75859 83759
4th Prize Rs.200/-
0021 0113 2541 2924 4633
5579 7524 7687 8259 9832
5th Prize Rs.100/-
0755 1198 2243 3808 5356
5498 5612 5780 5880 9210
6th Prize Rs.50/-
0036 1475 3077 4809 7088 8281
0115 1608 3085 4912 7147 8353
0214 1633 3182 4944 7167 8430
0370 1692 3231 4973 7171 8544
0406 1698 3361 5058 7223 8548
0598 1819 3450 5103 7262 8586
0664 1927 3475 5437 7326 8610
0805 2030 3485 5461 7342 8787
0907 2144 3592 5469 7399 8903
0911 2188 3651 5586 7407 9215
1056 2439 3890 5959 7514 9401
1077 2576 4160 6004 7710 9615
1170 2584 4186 6142 7758 9659
1206 2620 4201 6166 7789 9764
1283 2634 4413 6208 7800 9990
1352 2711 4669 6507 7871
1450 2828 4706 7047 8138

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 818267
2nd Prize Rs.7000/- 25334
3rd Prize Rs.3500/-
01260 05158 16530 28457 38706
46704 54818 58681 80366 91779
4th Prize Rs.200/-
0475 0805 0866 1135 1428
2918 4186 4615 5213 6117
5th Prize Rs.100/-
0433 1156 2939 4673 5114
5665 7794 8778 9535 9988
6th Prize Rs.50/-
0155 2205 3838 6248 7637 9322
0325 2334 3882 6362 7638 9358
0370 2505 4027 6444 7739 9369
0416 2556 4113 6480 7767 9427
0504 2567 4284 6584 7771 9456
0515 2686 4308 6589 7838 9472
0518 2687 4497 6661 7954 9543
0597 2987 4566 6814 8115 9639
0598 3034 4968 6819 8490 9735
0785 3085 4996 6849 8627 9764
0917 3160 5091 6971 8801 9819
0939 3228 5727 7090 8868 9918
0960 3250 5895 7130 8909 9931
1590 3286 5916 7206 8954 9934
1732 3309 5942 7243 8973 9940
2125 3769 5971 7259 8987
2153 3810 6231 7285 9318

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 425203
2nd Prize Rs.7000/- 33571
3rd Prize Rs.3500/-
02189 10805 17439 21683 22549
23366 41198 50949 63583 81717
4th Prize Rs.200/-
2990 5839 5985 6444 6528
8607 8810 9260 9549 9737
5th Prize Rs.100/-
1301 1437 2140 2777 4104
5188 5960 6429 7227 8117
6th Prize Rs.50/-
0030 1847 2964 4868 7085 8319
0043 1855 3083 5032 7140 8523
0197 2022 3204 5179 7210 8625
0389 2077 3348 5186 7248 8627
0409 2138 3371 5252 7258 8839
0455 2151 3594 5511 7278 8883
0652 2167 3903 5647 7448 9060
0665 2282 3942 5686 7451 9323
0693 2384 3985 5763 7508 9363
0880 2413 4043 5781 7520 9408
1214 2460 4186 6001 7728 9436
1477 2499 4365 6191 7789 9644
1500 2581 4473 6243 8015 9717
1636 2603 4605 6279 8047 9786
1694 2642 4699 6753 8071 9829
1775 2706 4729 6871 8138
1790 2915 4786 7052 8159

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 449968
2nd Prize Rs.7000/- 73667
3rd Prize Rs.3500/-
16624 27405 38292 38650 49410
51446 62285 84437 95106 95917
4th Prize Rs.200/-
0126 1087 1225 2894 3515
6302 6595 8074 8584 9429
5th Prize Rs.100/-
0495 0765 1515 1532 1753
3763 6226 7576 8023 8533
6th Prize Rs.50/-
0001 1963 3532 5453 6829 8640
0100 1990 3570 5522 6869 8683
0203 2065 3758 5652 6944 8830
0242 2082 4130 5667 6968 8867
0476 2128 4222 5798 6997 8880
0815 2201 4224 5892 7166 8957
0869 2232 4245 5953 7261 9168
1051 2360 4537 5960 7358 9349
1094 2444 4548 6037 7712 9390
1103 2713 4719 6072 7788 9445
1179 2867 4820 6158 7903 9499
1415 2885 4882 6240 7960 9541
1467 3028 4977 6420 7963 9684
1491 3156 5055 6569 8186 9869
1812 3269 5183 6576 8238 9923
1824 3355 5219 6605 8384
1862 3368 5343 6614 8448

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 315901
2nd Prize Rs.7000/- 26839
3rd Prize Rs.3500/-
15633 26508 37318 48284 48762
59560 61646 72390 83649 94385
4th Prize Rs.200/-
0632 2627 3501 3640 4606
4848 4919 5832 6327 9509
5th Prize Rs.100/-
0813 1331 4753 4953 5332
6912 7408 7409 7525 8516
6th Prize Rs.50/-
0001 1305 3138 4421 6499 8688
0082 1516 3201 4580 6604 8764
0139 1742 3275 4623 7090 8950
0416 1844 3506 4834 7129 8956
0429 1916 3529 4901 7385 9024
0483 1934 3859 4947 7412 9053
0608 2019 3868 4960 7428 9130
0611 2065 3878 5305 7599 9310
0666 2268 4017 5366 7681 9427
0706 2337 4080 5673 7701 9437
0754 2454 4084 5723 7825 9572
0959 2585 4159 5739 8012 9780
1003 2629 4208 5777 8054 9809
1005 2827 4265 5890 8055 9825
1015 2894 4303 6106 8455 9831
1234 2898 4344 6112 8549
1290 2945 4418 6153 8684

## వారం - వర్జ్యం

తేది : 25-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.3.40,
భరణి సా.4.44,
వర్జ్యం తె.4.19-5.52,
దు.సా.4.51-5.41,
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.5.45-6.20
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది. వస్తులాభం.

**వృషభం :** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ఆర్థికపరమైన లావాదేవీలు ఆశాజనకంగా వుంటాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సంతానం నుండి ధనలాభం.

**సింహం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండటం అన్ని విధాల మంచిది. ప్రయాణాలు చేస్తారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి సంతోషకరం.

**తుల :** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా వుంటారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన శ్రమ ఫలితం దక్కుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులకు కొత్త హెూదాలు పొందుతారు.

**మకరం:** పారిశ్రామిక, కళా, సినిమా రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## హైకోర్టు స్టే

>> సవాల్ చేస్తూ అక్కినేని నాగార్జున హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ జరిపిన జస్టిస్ వినోద్ కుమార్ ధర్మాసనం కూల్చివేతలపై హై డ్రా అధికారుల నుంచి వివరాలను తీసుకుంది. హైడ్రా అధికారుల వాదనపై సంతృప్తి చెందని ధర్మాసనం వెంటనే కూల్చివేతలు ఆపాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గతంలోనే కూల్చివేతలపై స్టే ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏలాంటి నోటీసులు లేకుండా కూల్చివేయటం సరికాదన్న నాగార్జున వాదనతో హైకోర్టు ఏకీభవించింది. ఈ క్రమంలోనే కూల్చివేతలు ఆపాలని జస్టిస్ టి.వినోద్ కుమార్ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నాగార్జునకు తాత్కాలికంగా ఊరట లభించింది.

## మంకీ పాక్స్ లేదు..

>> శనివారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటి వరకు ఒక్క మంకీ పాక్స్ కేసు కూడా నమోదు కాలే దని వెల్లడించారు. మంకీ పాక్స్ వైరస్ వ్యాప్తి చెందే అవకాశంఉందన్న డబ్ల్యుహెచ్‌వో హెచ్చరిక మేరకు అలర్ట్‌గా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో మంకీ పాక్స్ కోసం ప్రత్యేకంగా ఐసోలేషన్ బెడ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.వాతావరణంలోని మార్పు కారణంగా దోమలతో డెంగ్యూ,మలేరియా, హెచ్1,ఎన్1 వంటి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు తెలంగాణలో డెంగ్యూ వ్యాధి కేసులు 4,600 వరకు నమోదు అయ్యాయని, అందులో కొన్ని హైరిస్క్ కేసులను గుర్తించామని తెలిపారు. 10 జిల్లాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. హైదరాబాద్ జిల్లాలో 1697 కేసులునమోదు అయ్యాయని, సంగారెడ్డి,ఖమ్మం జిల్లాల్లో అధికంగా డెంగీ కేసులు వచ్చాయని తెలిపారు. అయితే, డెంగ్యూ వల్ల ఒక్క డెత్ కూడా నమోదు కాలేదని వెల్లడించారు. ప్రతి సంవత్సరం వచ్చే వ్యాధులు కాబట్టి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని.. కొంచెం జాగ్రత్తగా ఉంటే సరిపోతుందన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు జిల్లాలోని అధికారులను సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రంలో ఇంటింటి సర్వే చేయడంతో పాటు పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నామన్నారు. గ్రామాలు,మున్సిపాలిటీల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 42 ల్యాబ్స్ ఉన్నాయని, మొత్తం 33 జిల్లాలో అంబులెన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు.

# జమ్మూకాశ్మీర్‌లో ఒంటరిగానే పోటీ చేస్తాం

## పార్టీ నిర్ణయించిన సీట్లలో పోటీ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** జమ్మూ కశ్మీర్‌లో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని, పార్టీ నిర్ణయించిన సీట్లలో పోటీ చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. జమ్ముకశ్మీర్‌లో ఎన్ని కలకు సంబంధించి నేషనల్ కాన్ఫరెన్సు మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం విపక్షనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేలు ఫారుఖ్ అబ్దుల్లా ఇంటికి వెళ్లి ఒప్పందం చేసుకుని వచ్చారన్నారు. దేశ భద్రతను ప్రశ్నించే అంశాలపై కాంగ్రెస్ ఆలోచన ఏమిటని ప్రశ్నించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని పేర్కొన్న నేషనల్ కాన్ఫరెన్సును కాంగ్రెస్ పార్టీ సమరిస్తుందా అన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో రిజర్వేషన్ల విషయంలో బిజెపిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి ఇప్పుడు జమ్ముకశ్మీర్‌లో రిజర్వేషన్లు తొలగిస్తామంటున్నతో ఎలా చేతులు కలుపుతారన్నారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకంగా ఓ జెండా ఉండాలన్న అంశంపై సమర్థిందా అన్నారు. అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏను తీసుకొచ్చి, జమ్ముకశ్మీర్‌లో అశాంతి, ఉగ్రవాదం పెంచాలన్న వారికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతున్నారన్నారు. ఉగ్రవాదులను విడుదల చేస్తామంటున్న ఎన్సీకి మద్దతుగా ఉంటారా? కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. పాకిస్తాన్‌తో మళ్లీ చర్చలు జరపడం, తద్వారా లోయలో మళ్లీ ఏర్పాటు వాదాన్ని ప్రోత్సహించాలన్న ఆలోచనకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందా అన్నారు. పాకిస్తాన్‌తో సరిహద్దు వాణిజ్య పేరుతో జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచాలన్న వారికి మద్దతు ఇస్తున్నారా అన్నారు. కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండ్‌తో రాష్ట్రంలో విభజన రాజకీయాలకు బాటలు వేస్తున్న నేషనల్ కాన్ఫరెన్సు కుట్రలు, కుతంత్రాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందా? 370 రద్దు చేసిన తరువాత మోడి నాయకత్వంలో జమ్ముకశ్మీర్‌లో అభివృద్ధి జరుగుతుందన్నారు. మన దేశంలోకి విధ్వంసానికి కారణమవుతున్న పాకిస్తాన్‌తో చర్చలు అవసరమా అంటూ ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో యువ డాక్టర్‌పై అత్యాచారం జరిగితే రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఔరంగాజేబు పేరు మారిస్తే దేశమంతా ఆందోలనలు చేసిన స్వయం ప్రకటిత మేధావులు జమ్ముకశ్మీర్‌లో పవిత్రమైన శంకరాచార్య పర్వతం పేరు మారుస్తామంటే ఎందుకు మాట్లాడటం లేదన్నారు.

# విదేశ పర్యటన ముగించుకుని భారత్ చేరిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** పోలెండ్, ఉక్రెయిన్‌లలో పర్యటన ముగించుకున్న ప్రధాని నరేంద్రమోడీ భారత్‌కు చేరుకున్నారు. పాలం విమానాశ్రయంలో ఆయనకు కేంద్రమంత్రులు ఘనస్వాగతం పలికారు. పోలెండ్‌ను 45 యేళ్ల తర్వాత సందర్శించిన మొదటి భారత ప్రధానిగా నరేంద్రమోడీ నిలిచారు. అలాగే ఉక్రెయిన్‌లో కూడా ప్రస్తుత పరిస్థితుల్లో మోడీ పర్యటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి నిబంధనావళిని అనుసరించి తదుపరి సంపూర్ణ సహకారం అందించేందుకు తాము సిద్ధమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి ప్రధాని స్పష్టం చేసారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం మరింత బలపడాలని ఇరు దేశాలు కోరుకున్నాయి. శాంతియుత పరిష్కారం అవసరమని, చర్చలు, దౌత్యమార్గాల్లోనే ఉక్రెయిన్, రష్యా సమస్య పరిష్కారం అవుతుందని మోడీ స్పష్టం చేసారు. గత జూన్‌లో కూడా స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్‌లో జరిగిన సమావేశంలో కూడా ప్రధాని మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడికి ఇదే వైఖరిని స్పష్టం చేసారు. ఉక్రెయిన్ కూడా తమ దేశంలో భారత ప్రధాని పర్యటన పట్ల హర్షం ప్రకటించింది. శాంతియుత మార్గంలో చర్చలు పూర్తి అయ్యేందుకు భారత్ చొరవ చూపించడం మంచి పరిణామం అని భారత్ కూడా వచ్చే ఉన్నతస్థాయి శాంతిసదస్సులో పాల్గొనాలని జెలెన్‌స్కీ విజ్ఞప్తిచేసారు.

పోలెండ్‌లో కూడా అక్కడి ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో ద్వైపాక్షిక భేటీ నిర్వహించారు. ద్వైపాక్షిక బంధం బలపడాలని, వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత పెంచుకోవాలని నిర్ణయించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చేసిన తీర్మానాలను అమలుచేయాలని పోలెండ్, ఉక్రెయిన్ సమావేశాల్లో ఆకాంక్షను వ్యక్తం చేసారు. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిదుల సభ, భద్రతా మండళ్లలో చేసిన తీర్మానాలు అమలు చేయాలని ఆ దేశాల ప్రధానమంత్రులు కోరారు. అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమగ్ర ఉమ్మడిప్రణాళిక అమలుచేయాలని నిర్ణయించారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో పరస్పర సహకారం మరింత పెరగాలని సూచించారు.

**నేపాల్ ప్రమాద మృతులకు పరిహారం**

ఇదిలా ఉండగా నేపాల్‌లోని తనాహున్ జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలోని మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

అలాగే తీవ్రంగా గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ప్రధాని సహాయనిధి నుంచి పరిహారం అందచేయనున్నట్లు ప్రకటించారు. బస్సులోని యాత్రీకులందరూ మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన వారు కావడం గమనార్హం.

## అనురాగ్ విద్యాసంస్థలకు

# అన్ని అనుమతులు పొందాం

### నాడెంచెరువు బఫర్‌జోన్‌లో నిర్మాణం చేయలేదు

### అన్ని ఎన్‌ఒసిలు జారీ చేశారు.. కక్షపూరితంగా కేసు

### చట్టపరంగా ముందుకు వెళ్తాం: రాజేశ్వర్‌రెడ్డి వివరణ

**ఘట్‌కేసర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో గాయత్రీ ట్రస్టు, అనురాగ్ విద్యాసంస్థల భవనాలకు అన్ని అనుమతులు ఉన్నాయని ఆ సంస్థ చైర్మన్, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న నీటి పారుదల శాఖ ఇంజినీరు అనురాగ్ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించి, 23న గాయత్రీ ట్రస్ట్, అనురాగ్ సంస్థలు నాడెంచెరువు బఫర్‌జోన్‌లో భవన నిర్మాణాలు చేపడుతున్నారని పోలీస్‌స్టేషన్‌లో ఫిరా ్యదు చేయగా తమకు కనీస సమాచారం ఇవ్వకుండా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పేర్కొన్నారు.

సర్వేనంబర్ 813/పార్ట్, 796/పార్ట్‌కు సంబంధించిన భూమి, వ్యవసాయభూమి నుంచి వ్యవసాయేతర భూమిగా మార్చిన పత్రం ప్రొసీడింగ్స్ నెం: బి2/334/2019 తేదీ.03-04-2018 ద్వారా పొందడం జరిగిందన్నారు. సంబంధిత భూమికి నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి చెరువు కొలతలు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ భూమికి దూరం కొలిచి మ్యాప్ పొందుపరచడంతో నీటిపారుదల శాఖ నుంచి ఎల్ఆర్.నెం: ఈఈ/ఐబీ/హెచ్‌వైడి/డిబీ/ హెడిరు/డి4/2017-2018/2505, తేదీ. 15-12-2017 ద్వారా ఎన్ఒసి పొందామని తెలిపారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ అంగీకారంతోనే లేఖ నెం.ఈ2/1140/ 2018, తేదీ.9-05-2018 ద్వారా హెచ్ఎండిఎ కమిషనర్‌కు పంపిన ఎన్ఒసి పత్రంతో హెచ్ఎండిఎ, నీటిపారుదల, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలు, ఎయిర్‌ఫోర్ట్ ఆథారిటీలు జారీచేసిన ఎన్ఒసిలు పరిశీలించి ఫైనల్‌గా భవన నిర్మాణాలకు లేఖ నెం.2819/ఈసీ/పిఎల్‌జీ/ జిటికెఆర్/హెచ్ఎండిఎ/2021 తేదీ 8-07-2022 ద్వారా అనుమతులు ఇచ్చారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం తన పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ వ్యక్తిగతంగా జనగామ ఎన్నికల తర్వాత 4 కేసులు, హైదరాబాద్‌లో 2 కేసులు మొత్తం 6 కేసులు నమోదు చేయించారని, తనకు చెందిన విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాల, కోదాడలో ఎఐసిటిఇ, జెఎన్‌టియు అనుమతులు ఇచ్చిన తర్వాత కూడా ప్రస్తుతం నడుస్తున్న కోర్సుల్లో 480 సీట్లు కోత పెట్టి, రాష్ట్రంలో 99 శాతం కళాశాలలకు అనుమతులు ఇచ్చి తమకు ఇవ్వకుండా కక్ష గట్టారని తెలిపారు.

అనురాగ్ విశ్వవిద్యాలయంపై ఇప్పటికే విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంటెలిజెన్స్, ఇరిగేషన్, విద్యా, రెవెన్యూ శాఖల ద్వారా 9 నెలల కాలంలో నిత్య సోదాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఏమి అక్రమాలు దొరకకపోవడంతో 2017లోనే అనుమతులు ఇచ్చిన నీటిపారుదల శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి నాపై మరొక కేసు నమోదు చేయించి వర్సిటీని, చదువుతున్న విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కక్షపూరితంగా ప్రభుత్వం ఎంత ఒత్తిడి తెచ్చినా, అక్రమ కేసులు పెట్టినా చట్టప్రకారం చట్టానికి లోబడి అనుమతులు తీసుకున్నామని 25 సంవత్సరాలుగా అనురాగ్ సంస్థ ప్రస్థానంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యాబోధన కొనసాగిస్తున్నామని తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని సవాల్ చేస్తున్న నక్సలిజం

### వారి ఘాతుకానికి 17 వేలమందికిపైగా బలి

### రాష్ట్రాల సమన్వయ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**రాయ్‌పూర్, ఆగస్టు 24:** మావోయిస్టుల హింస ప్రజా స్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడిం చారు. ఇప్పటివరకూ 17 వేల మందికిపైగా నక్సలిజానికి బలయి పోయారని అందువల్లనే నక్సల్స్ నిర్మూలనకు బలమైన పకడ్బందీ వ్యూహం అవసరమని కేంద్ర హోంమంత్రి అభిప్రాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో నిర్వమించిన అంతర్‌రాష్ట్ర సమన్వయ సమావేశంలోకేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు.

చత్తీస్‌గఢ్, జార్ఖండ్; ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహారాష్ట్రలకు చెందిన ఉన్న తాధికారులు పాల్గొన్నారు. 2004-14 తో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53శాతం తగ్గుదల నమోదయిందని కేంద్ర మంత్రి తెలిపారు. 2026 మార్చినాటికి వామపక్ష తీవ్రవాదంనుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం ప్రకటించారు. మావోయిస్టు ప్రభావితప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రకృషిచేస్తోందన్నారు.

ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు అభివృద్ధి పనులుచేపడుతున్నట్లు తెలిపారు.చెన్ఐఎ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు శక్తివంతంగా కృషిచేస్తున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి నకల్స్ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయని, ఆయుధాలు పట్టుకున్నవారిని జాతీయ జనజీవన స్రవంతిలోకితీసుకువచ్చేందుకు ప్రయత్నాలుచేసామని చెప్పారు. కాగా రాయ్ పూర్‌లో ఏర్పాటుచేసిన కీలక భద్రతా సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్‌శర్మ, కేంద్రహోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్, కేంద్ర కార్యదర్శి గోవింద్‌మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరోడైరెక్టర్ తపన్ దేకా తదితరులు పాల్గొన్నారు. నక్సల్స్ బాధిత రాష్ట్రాలప్రధాన కార్యదర్శులు, పోలీస్ బాస్‌లు కేంద్ర పారామిలిటరీ దళాల డిజిపిలు, భద్రతా సంస్థల సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

# హైకోర్టులో ఎమ్మెల్యే పల్లా పిటిషన్

## చట్టం ప్రకారం ముందుకెళ్లాలని హైడ్రాకు కోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. బఫర్ జోన్‌లో అనురాగ్ యూనివర్సిటీ నిర్మించారని పల్లాపై కేసు నమోదు అయింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని వెంకటాపురంలో ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీ బఫర్ జోన్‌లో నిర్మించారని పోచారం పోలీస్ స్టేషన్‌లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పరమేశ్వర్ ఫిర్యాదు చేశారు. బఫర్ జోన్‌లో యూనివర్సిటీ నిర్మించారని చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీంతో పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఈ క్రమంలోనే ఆయన హైకోర్టులో శనివారంనాడు హౌస్ మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై హైకోర్టు విచారణ నిర్వహించింది. అనురాగ్ కాలేజ్ చెరువు బఫర్ జోన్‌లో లేదని పల్లా తరఫు లాయర్లు వాదించారు. ఇరు తరపు న్యాయవాదుల వాదనలు విన్న తర్వాత... చట్ట ప్రకారం ముందుకెళ్లాలని హైడ్రాకు హైకోర్టు ఆదేశించింది.

# కెటిఆర్‌కు రాఖీ కట్టిన సభ్యులపై మహిళా కమిషన్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** మహిళా కమిషన్ ఎదుట హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు కమిషన్ సభ్యులు రాఖీలు కట్టారు. మహిళా కమిషన్ సభ్యుల తీరును తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఖండించారు. ఆరుగురు సభ్యులు కెటిఆర్‌కు రాఖీ కట్టి అనుచిత చర్యకు పాల్పడినట్లుగా మహిళా కమిషన్ దృష్టికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ విశ్వసనీయతను దెబ్బతీసేలా వారు ప్రవర్తించారని పేర్కొన్నారు. ఇందులో ప్రమేయం ఉన్న సభ్యులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, వారిపై క్రమశిక్షణ చర్యలను ప్రారంభించాలని కమిషన్‌కార్యదర్శిని ఆమె ఆదేశించారు.

# బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టిన 'అనురాగ్'!

### పోచారం పిఎస్‌లో కేసు నమోదు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని వెంకటాపూర్ అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్, గాయత్రీ ఎడ్యుకేషనల్ ట్రస్టు యాజమాన్యంపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల రెవెన్యూ పరిధిలోని వెంకటాపూర్ నాడెం చెరువు సర్వే నెంబరు 813లోని బఫర్‌జోన్‌లో అనురాగ్ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్ వారు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని ఇరిగేషన్ ఏఈ. పరమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజు తెలిపారు. ఇరిగేషన్ ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెరువు బఫర్‌జోన్‌లో నిర్మించిన అక్రమ కట్టాడాలపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. వెంకటాపూర్ అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వారు అనురాగ్ ఇంజినీరింగ్ యూనివర్శిటీ కళాశాల భవంతులు, నీలిమ మెడికల్ కళాశాల భవంతులు నిర్మించినట్లు ఏఈ ఫిర్యాదులో తెలిపారు. అనురాగ్ గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందినవి కాగా ఇరిగేషన్ ఏఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

# గుజరాత్‌లో సైబర్ క్రైం పోలీసుల స్పెషల్ ఆపరేషన్

### దేశవ్యాప్తంగా 983 నేరాలకు పాల్పడిన 36 మంది కరుడుగట్టిన సైబర్ నేరగాళ్ల అరెస్టు

### రూ.38.28 లక్షల నగదు, బంగారు నగలు, 64 సెల్‌ఫోన్లు, 112 సిమ్‌కార్డులు జప్తు

### ప్రజల అప్రమత్తమే కీలకం.. కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో వరుసగా సైబర్ నేరాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలను లూటీ చేస్తు న్న 36 మంది అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేరగాళ్లు దేశ వ్యాప్తంగా 983 చోట్ల నేరాలకు పాల్పడి 12 కోట్ల 49 లక్షల రూపాయలకు పైగా దోచుకున్నారు. ఈ నేరగాళ్లను పట్టుకునేందుకు సైబర్ క్రైం పోలీసులు గుజరాత్‌లో రెండు నెలల పాటు మకాం వేయాల్సి వచ్చింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 38 లక్షల 28 వేల రూపాయల నగదుతో పాటే నాలుగు లాప్‌టాప్‌లు, కొంతమేర బంగారు నగలు, 64 సెల్‌ఫోన్లు, 112 సిం కార్డులు, 410 బ్యాంక్ పాస్ బుక్కులు, 64 క్రెడిట్ కార్డులు, ఏడు స్వైపింగ్ యంత్రాలు, ఆరు డొల్ల కంపెనీల స్టాంపులు జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. జంట నగరాలలో గడచిన కొన్ని నెలల కాలంలో పలు రకాల సైబర్ నేరాలు వెలుగు చూశాయి. ఇం దులో మొదటిది బేగంపేట్‌లో విశ్రాంత ఉద్యోగిని గుర్తు తెలి యని వ్యక్తులు వాట్సాప్‌లో ఫోన్‌లో మాట్లాడి మోతిలాల్ ఒస్వాల్ సెక్యూరిటీస్ కంపెనీలో ట్రేడింగ్‌కు సంబంధించి పెట్టుబడులు పెట్టాలని న మ్మించి 60 లక్షల 88 వేల 730 రూపాయలను కాజేశారు. దీనిపై బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు విచారణ చేబట్టగా గుజరాత్‌కు చెందిన చార్టెట్ అకౌంటంట్‌గా చలామణి అవుతున్న డ్రాపోట్ అభ్యర్థి కనని నికుంజ్ కిషోర్ భాయి (33), ప్రవీణ్ భాయ్ కలుభాయ్ వసోయా (55)లు ఈ నేరానికి పా ల్పడినట్లు తేలింది. వీరిని పట్టుకునేందుకు గుజరాత్‌కు వెళ్లి కొద్ది రోజులు అక్కడ మకాం వేసి పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి ఐదు సెల్‌పోన్లతో పాటు 18 క్రెడిట్ కా ర్డులు, 27 లక్షల 20 వేల రూపాయల నగదు, 226 బ్యాంకుల చెక్ బుక్కులు, తొమ్మిది బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆరు సిం కార్డులు, 15 నకిలీ ఐడి కార్డులు లభ్య మయ్యాయి. వీరిద్దరు పక్కాగా హైదరా బాద్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగిని నిండా ముంచారు. మరో ఘటనలో గుజరాత్‌కే చెందిన సాగర్ గోవర్ధన్ భాయ్ ప్రజాపతి అ లియాస్ సాగర్ ప్రజాపతి (27), పర్మార్ కిరిత్ నత్తుభాయ్ (33) అనే మరో ఇద్దరు సికింద్రాబాద్‌కు చెందిన 74 ఏళ్ల ఓ వైద్యుడికి వీడియో కాల్ చేసి తాము ముంబాయిలోని అంధేరి పోలీసు స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని నమ్మించారు. ఆర్‌బిఐ నుంచి మీకు ఒక లేఖ వచ్చింది. అందులో మీరు తప్పు చేసినట్లుగా వుంది. ఈ కే సులో మిమ్మల్ని విచారించాలి. అవసరం అయితే అరెస్టు చేస్తాం. అని బెదిరించి ఫోన్ ద్వారా కోటీ 60 లక్షల రూపాయలను ఫోన్ ద్వారా పలు దఫాలుగా తీసుకునా ్నరు. దీనిపై బాధితుడు చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు కేసు విచా రణ చేబట్టి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో మరో ఇద్దరు నింది తులు కూడా వుండగా వారు పరారీలో వున్నారు. ఈ ముఠా దేశ వ్యాప్తంగా పలుచోట్ల అనేక మందిని ఇలాగే మోసం చేసినట్లు తేలింది. ఈ ముఠాలో పట్టుబడ్డ ఇద్దరి నుంచి పది లక్షల ఎనిమిది వేల రూపాయల నగదు, 17 చెక్ బుక్కులు, 22 క్రెడిట్ కార్డులు, ఎనిమిది బ్యాంకుల పాస్ పుస్తకాలు, రెండు సెల్‌ఫోన్లు, డొల్ల కంపెనీల కు చెందిన ఆరు స్టాంపులు, ఒక లాప్‌టాప్, ఆరు సిం కార్డులు లభించాయి.మరో ఘటనలో గుజరాత్‌కే చెందిన చుడసమ కుల్‌దీప్‌సింహ్ అనోప్‌సింహ్ (43), జడేజా దైవత్‌సింహ్ (34), సినోజియా కేతన్ సురేష్ భాయి (23)లు కలిసి నగరంలోని రాంకోఠికి చెందిన ఓ వ్యాపారిని ఆన్‌లైన్ స్టాక్ మార్కెట్ వ్యాపారం పేరిట రెండు కో ట్ల రూపాయలను మోసం చేశారు. దీనిపై బాధితుడి నుంచి ఫిర్యాదు తీసుకుని విచారణ చేబట్టిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి వీరి వద్ద నుంచి లక్ష రూపాయల నగదు, మూడు తులాల బంగారు నగలు, ఆరు క్రెడిట్ కార్డులు, పది సెల్‌ఫోన్లు జప్తు చేశారు. ఈ ముఠా ఈ తరహాలో పలువురిని మోసం చేయగా హవాలా వ్యాపా రం కూడా చేసేది. ఇంకో ఘటనలో గుజరాత్‌కే చెందిన చింతన్ దేవేంద్ర కుమార్ షా (39), మదాని దినేష్ నారాయణ్ దాస్ (31)లు కలిసి సైదాబాద్‌కు చెందిన ఓ మహిళను పార్ట్ టైం ఉద్యోగం పేరిట 49 లక్షల 94 వేల 743 రూపాయలను మోసం చేశారు. వీరితో పాటు మరో 28 మంది సైబర్ నేరగాళ్లను కూడా అరెస్టు చేశారు.

వీరంతా వేరు వేరు ముఠాలకు చెందిన వారుగా తేలింది. వీరి అరెస్టుతో తెలంగాణలో 20 కేసులు పరిష్కారమవగా ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ నేరాలు 11, ట్రేడింగ్ నే రాలు నాలుగు, ఫెడెక్స్ నేరాలు నాలుగు, కెవైసి నేరం ఒకటి వుంది. ఈ నేరగాళ్ల ముఠాలు దేశ వ్యాప్తంగా 983 నేరాలకు పాల్పడగా 12 కోట్ల 49 లక్షల 53 వేల 316 రూపాయలను దోచుకున్నాయి. వీరి నుంచి కోటీ 51 లక్షల 40 వేల 344 రూపాయలను బాధితులకు అందజేయగా నేరగాళ్లకు సంబంధించి ఆయా బ్యాంకుల్లో వున్న రెండు కోట్ల 89 లక్షల 63 వేల 753 రూపాయలను జప్తు చేశారు. ఈ నేరగాళ్ల ముఠాలు తెలంగాణలో 101 నేరాలకు పాల్పడ్డాయి. ఇందులో హైదరాబాద్ లో 30 వున్నాయి. ఈ నేరగాళ్లను పట్టుకున్న పోలీసు బృందాలను కమిషనర్ అభినందించి రివార్డులు అందించారు.

సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో అన్ని వర్గాల వారు అన్ని వేళలా అప్రమత్తంగా వుండాలని కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఘట్‌కేసర్‌లో డ్రగ్ తయారీ కేంద్రంపై ఎక్సైజ్ పోలీసుల దాడి

### 30 లక్షలు విలువైన మూడు కిలోల ఆల్ఫోజోలం స్వాధీనం.. ఐదుగురి అరెస్టు



ఘట్‌కేసర్ మండలం దివ్యానగర్‌లోని డ్రగ్స్ తయారీకేంద్రం సమీపంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టర్ విబి. కమలాహాసన్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఒక కంపెనీలో చిరుఉద్యోగిగా జీవితం ప్రారంభించిన నిందితుడు డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని స్థాపించి డ్రగ్ ప్రపంచానికి డాన్‌గా ఎదగాలని కలలు గని ఆ కలలు తీరకముందే ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖకు చిక్కి కటకటాల పాలైన సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ తయారు చేస్తున్న అడ్డాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖ అధికారులు శుక్రవారం రాత్రి దాడిచేసి 30 లక్షల విలువైన ఆల్ఫ్రాజోలంతోపాటు తయారీసామాగ్రిని స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. సంఘటన వివరాలను శనివారం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట్‌కు చెందిన మేన శ్రీనివాస్ బిఎస్సీ చదువుకుని ఓ కంపెనీలో కెమిస్ట్‌గా జీవితాన్ని ప్రారంభించాడు. రాత్రికిరాత్రి కోటీశ్వరుడు కావాలని దురాశతో ఆల్ఫోజోలం తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని శ్రీనివాస్ తన మిత్రులు కాకర చంద్రశేఖర్, పోలిశెట్టి రాంబాబు, తాటి లక్ష్మణ్‌లను సంప్రదిస్తే వారు అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రధాన నిందితుడు శ్రీనివాస్ కూకట్‌పల్లి వైజంక్షన్‌లో గల నర్మదా కెమికల్స్ యాజమాని రాజేశ్వరావు నుండి ఆల్ఫోజోలం తయారీ ఫార్ములాకు కావాల్సిన ముడిసరుకును క్రయవిక్రయాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చున్నట్లు తెలిపారు. తయారుచేసిన డ్రగ్‌ను పెద్దఎత్తున సరఫరా చేసి విక్రయించేందుకు నిజామాబాద్ జిల్లాకు చెందిన సునీల్ అలియాస్ శ్రీనివాస్ సంప్రదించి కోనుగోలు ఒప్పందం చేసుకున్నాడు.

డ్రగ్స్ తయారీతో పాటు సరుకు విక్రయం పూర్తయిన తర్వాత ఆల్ఫోజోలం కేంద్రం ఏర్పాటుకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పంచాయతీ పరిధిలోని దివ్యా నగర్‌లోని గేటేడ్ కమ్యూనిటీ కాలనీని ఎంచుకున్నాడు. దివ్యానగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకుని జీడిమెట్లలో ఓ షాపు నుండి ఆల్ఫోజోలం తయారీకి కావాల్సిన ముడి సరుకు కోనుగోలు చేసి డ్రగ్ తయారీని ప్రారంభించాడు. ఇదిలా ఉండగా డ్రగ్స్ తయారు చేస్తున్నారని ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం అడిషనల్ ఎస్‌పి భాస్కర్ అక్రమ డ్రగ్ తయారుదారులైన శ్రీనివాస్ కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. డ్రగ్ కేంద్రాన్ని గుర్తించి శుక్రవారంరాత్రి దాడిచేసి మేన శ్రీనివాస్‌తోపాటు చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా డ్రగ్స్ తయారీగుట్టును వెల్లడించినట్లు తెలిపారు. వీరికి సహకరించిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన వారిలో నాచారంలోని రాఘవేంద్రనగర్‌కు చెందిన మేన శ్రీనివాస్, గాజుల రామారానికి చెందిన కాకర చంద్ర శేఖర్), నాగోల్‌కు చెందిన పోలిశెట్టి రాంబాబు, వనస్థలిపురానికి చెందిన తాటి లక్ష్మణ్, కూకట్‌పల్లికి చెందిన రాజేశ్వర్‌రావును అరెస్టుచేసి వారి నుండి 30 లక్షల విలువైన మూడు కిలోల ఆల్ఫోజోలం మత్తుపదార్థంతో పాటు ఉత్పత్తికి ఉపయోగించే ముడిసరుకు, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరినీ వదలేది లేదు

### కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టకరణ

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుతో సంబంధం వున్న ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరిని విచారిస్తామని ఆయన తెలిపారు.

ఈ కేసులో ఇప్పటి వరకు కీలకంగా వున్న నలుగురు నిందితులు అరెస్టయ్యారని, పరారీలో వుండి అమెరికాలో తల దాచుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవ ణ్ రావులను కూడా త్వరలోనే పట్టుకుంటామని కమిషనర్ తెలిపారు. వీరికి మొదట బ్లూకార్నర్ నోటీసులు జారీ చేయాలనుకున్నామని, అయితే దీనివల్ల వారిని అమెరికా నుంచి భారత్‌కు తీసుకురాలేమని ఆయన వెల్లడించారు. వీరిని భారత్‌కు రప్పించాలంటే రెడ్‌కార్నర్ నోటీసు ఒక్కటే సరైన పరి ష్కారంగా ఆయన తెలిపారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని సిబిఐ డైరెక్టర్‌ను కోరామని కొత్వాల్ తెలిపారు. ఈ కేసు విచారణ వేగంగానే సాగుతోందని ఆయన అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
కొల్లాపూర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం
నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
టెండర్ ప్రకటన నెం.E/01/ లెడ్ స్ట్రీట్ లైట్స్/DMFT/2024-25 తేదీ: 23.08.2024
మొత్తం పనుల సంఖ్య : 01 పని. కంట్రాక్ట్ అంచనా విలువ : రూ.10.00 లక్షలు. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం: 24.08.2024 సా.4.00గం. బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 27.08.2024 సా.4.00గం. తదుపరి వివరాలకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://tender.telangana.gov.in దర్శించండి. బిడ్స్ ఆహ్వానించే అధికారి : కమిషనర్, కొల్లాపూర్ మునిసిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ. ఫోన్ నం.లు: 9391155240, 8099897968.
సం/-. (శ్రీనివాసన్) కమిషనర్, కొల్లాపూర్ మునిసిపాలిటీ.
DIPR.No.3237-PP/CL/Advt/1/2024-25 తేదీ: 24.08.2024

సీజనల్ వ్యాధులతో రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీతో పాటు ఫీవర్ ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ ఆసుపత్రులకు వస్తున్నవారిలో సగానికి పైగా సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారేనని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, రాష్ట్రంలో కొన్నిచోట్ల వైద్య,ఆరోగ్యశాఖ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు రావడం లేదన్న విమర్శలున్నాయి. పని చేసే చోట కాకుండా దగ్గరలోని పట్టణాలలో నివాసం ఉంటూ ఏదో సమయానికి ఆసుపత్రులకు వచ్చి వెళుతుండటంతో పిహెచ్‌సిల లో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.దీంతో తప్పనిపరిస్థితుల్లో ప్రజలు వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాష్ట్రప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డా.రవీందర్‌నాయక్ సూచించారు.వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలలో తగ్గుదల, గాలిలో తేమవంటి వాతావరణ మార్పులవల్ల వైరల్ ఇన్ఫెక్షన్లు సోకేప్రమాదం ఉందన్నారు.అలాగే దోమలు,ఆహారం, నీటి ద్వారా వ్యాధుల వ్యాప్తి పొంచి ఉంటుందనీ, వీటి కారణంగా మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.దోమల సంతానోత్పత్తి సమయాలైన ఉదయం, సాయంత్రం తలుపులు,కిటికీలు మూసిఉంచాలనీ, దోమలు కుట్టకుండా లోషన్లు రాసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలలో, మురుగు కాల్వల్లో నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలనీ, కాచివడబోసిన నీళ్లు, బయట ఉన్నప్పుడు బాటిల్డ్‌వాటర్ తీసుకోవాలని ఈ సందర్భంగా డా.రవీందర్ నాయక్ సూచించారు.

# వైరల్ జ్వరాల బారిన తెలంగాణ

**వేదాంతాచార్యులు**

తెలంగాణను వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. రాష్ట్రంలోని పల్లెటూళ్లు, ఏజెన్సీ ప్రాంతాలు మొదలుకొని నగరాల దాకా ప్రతీ ఇంటిలో ఒక వ్యక్తి జ్వరాల బారిన పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలతో పాటు మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా శరీర ఉష్ణోగ్రతల్లో ఒక్కసారిగా మార్పులు రావడంతోపాటు దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ లక్షణాలను సాధారణ జ్వరాలుగా నిర్లక్ష్యం చేసి మరి కొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. రాష్ట్రంలో డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజలు డెంగీతో విలవిల్లాడుతున్నారు. రాష్ట్రంలో పల్లెటూళ్లు, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో డెంగీ విజృంభిస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. డెంగీ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండోసారి డెంగీ వైరస్ సోకిన వ్యక్తులలో ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు, కీళ్లనొప్పులు డెంగీ లక్షణాలు. ఈ వ్యాధి ప్రభావం అధికంగా ఉన్న వారిలో తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్ సోకిన మనిషిలో రక్తస్రావం, షాక్‌కు దారితీస్తాయి. ఇది చివరికిప్రాణాంతకంగా మారుతుంది. కొన్నిసార్లు డెంగీ జ్వరం దోమల కాటు కారణంగా సంభవిస్తుంది. డెంగీ కారక దోమ ఒక వ్యక్తిని కుట్టినప్పుడు ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. అయితే, డెంగీ సోకిన వ్యక్తి కోలుకున్న తరువాత దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది. డెంగీ వైరస్ మరొక లక్షణం తేలికపాటి ఫ్లూ లేదా ఇతర సాధారణ వైరల్ ఫీవర్ల మాదిరి కనిపిస్తుంది. డెంగీ వైరస్ ఏడిస్ ఈజిప్టై అనే దోమకాటు వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. పగలు కుట్టే దోమల వల్ల ఇతరులకు సంక్రమిస్తుంది. ఇంటి పరిసరాల్లో నీళ్లు ఎక్కువగా నిలిచిఉన్నా దోమలు వృద్ధి చెందుతాయి. ఎయిర్ కూలర్స్, రిఫ్రిజిరేటర్‌లో గల డ్రిప్‌ప్యాన్, పూలకుండీలు, టైర్లు, మూతపెట్టని నీరు నిల్వచేసే తొట్టీలు, కుండీలు, ఫౌంటెన్స్ ద్వారా దోమలు గుడ్లు పెట్టి తరువాత ఈ వైరస్ ఇతరులకు వ్యాపిస్తుంది. సాధారణంగా మనిషి శరీరంలో ప్లేట్‌లెట్ కణాలు 1.5లక్షల నుంచి 4.5 లక్షల వరకూ ఉంటాయి. డెంగీ సోకిన వ్యక్తికి ప్లేట్‌లెట్‌లు 40వేల వరకు ఉంటే సాధారణంగా రక్తస్రావం కాదనీ, 30 వేలవరకు ఉంటే రక్తస్రావం కొద్దిగా కావొచ్చని వైద్యులు పేర్కొంటున్నారు. 20వేలకు పడిపోతే రక్తస్రావం ఎక్కువగా అవుతుందనీ, ఆసంఖ్య 10 వేలు మాత్రమే ఉంటే బ్లీడింగ్ విపరీతంగా ఉంటుందని వైద్యులు వివరిస్తున్నారు. డెంగీ లక్షణాలు కనిపించిన వెంటనే సరైన ట్రీట్‌మెంట్ తీసుకోవాలనీ, మంచి బలమైన పౌష్టికాహారం తీసుకోవాలనీ, డీహైడ్రేషన్‌కు గురి కాకుండా లిక్విడ్స్ ఎక్కు




వగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దాదాపు అన్ని ఆసుపత్రుల్లోనూ ఓపి సగటును 10 నుంచి 30 శాతం వరకు పెరిగింది. మారుమూల ప్రాంతాలు,ఏజెన్సీ ఏరియాల్లో ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఇరవై రోజులుగా డెంగీ బాధితుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రస్తుతం రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. వేసవిని తలపించే విధంగాఎండలు దంచికొడుతుండగా అందుకు భిన్నంగా భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వేసవి కాలం ముగిసి వర్షాకాలం ప్రారంభం కాగానే రాష్ట్రంలో జలుబు,దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులు విస్తరిస్తున్నాయి. దీనికితోడు వర్షాల కారణంగా పారిశుధ్యం లోపించడంతో దోమల వ్యాప్తి బాగా పెరిగింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా జ్వరాలు విస్తరిస్తున్నాయి. ప్రధానంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో డెంగీ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు అధికారికంగా 4395 డెంగీ కేసులు నమోదు కాగా, అందులో మూడోవంతు హైదరాబాద్‌లో నమోదు కావడం గమనార్హం. గత మూడు నెలలుగా ఈ సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలో ఈ ఏడాది కొన్ని జిల్లాలలో నమోదైన డెంగీ కేసులను పరిశీలిస్తే హైదరాబాద్‌లో 1751, సూర్యా పేట 416, మేడ్చల్ 399, ఖమ్మం 367, నల్గొండ 340, రంగారెడ్డి 310 కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొంటు న్నారు. రాష్ట్రంలో జూన్ వరకు 1078 మంది డెంగీ బారిన పడగా, ఒక్క ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 1856కు పైగా నమోదు కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.అయితే, అనధికారికంగా ఈ కేసులసంఖ్య అంతకు పదిరెట్లు ఉండవచ్చని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో రోజువారీ ఓపి సగటున 1100 నుంచి 1700వరకు ఉండగా, గతవారం రోజులుగా 2300 వరకు నమోదు అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జ్వరాలతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న వారిలో డెంగీజ్వరాలకుతోడు రాష్ట్రంలో మలేరియా, చికెన్ గున్యా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ లక్షణాలు ఉంటున్నాయి. అనుమానిత కేసుల రక్త నమూనాలను సేకరించి వ్యాధులను నిర్ధారిస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ప్రాణాంతక డెంగీ వ్యాధి తాజాగా ఇద్దరిని బలిగొంది. రంగారెడ్డి జిల్లాలో డెంగీతో తొమ్మిదేళ్ల బాలుడు మృతి చెందగా, సిరిసిల్ల జిల్లాలో డెంగీ లక్షణాలతో ఓ మహిళ మృతి చెందింది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన గౌతమ్‌కు జ్వరం రావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చూపించారు. బాలుడికి డెంగీ వచ్చినట్లు వైద్యులు ధృవీకరించి చికిత్స అందించారు. ఆ బాలుడి ఆరోగ్యం అప్పటివరకు బాగానే ఉన్నప్పటికీ మళ్లీ జ్వరం రావడంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మరో ఘటనలో రాజన్న సిరిసిల్లా మామిడిపల్లి గ్రామానికి చెందిన ఇందిర అనే మహిళ డెంగీ లక్షణాలతో మృతి చెందింది. వారంరోజుల క్రితంజ్వరం లక్షణాలు కనిపించగా, హఠాత్తుగా జ్వరం ఎక్కువ కావడంతో సమీపంలోని వేములవాడ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆ మహిళ మృతి చెందింది. అయితే, గ్రామాలు, మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ రోజులు నీటిని నిల్వచేసి ఉంచడం కారణంగా విషజ్వరాలకు కారణమైన దోమలు ఈ నీటిలో వృద్ధి చెందుతుంటాయి. అయితే, దోమకాటుకు గురైన వ్యక్తికి కొన్నిసార్లు సాధారణ జ్వరం రావడంతో ఆ ప్రాంతాల ప్రజలు అందుబాటులో ఉండే ప్రైవేట్ వైద్యుల వద్దకు తీసుకుని వెళుతుంటారు.సరైన పరీక్షలు చేయకుండానే రెండు మూడు రోజులు వారిచ్చే మందులు వాడి ఆ తరువాత కూడా జ్వరం తగ్గకపోవడంతో తీరా సమీపంలోని పట్టణాలు,నగరాల్లోకి ఆసుపత్రులకు తీసుకుని వెళుతున్నారు. సరైన వైద్యం అందని కారణంగా డెంగీ ఇతర విషజ్వరాల బారినపడిన వారు మృత్యువాత పడుతున్నారు. తెలంగాణలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా యి. ఈ వర్షాల కారణంగా ఉష్ణోగ్రతల తగ్గుదల, గాలిలో తేమ వంటి వాతావరణ మార్పులు జరిగి వైరల్ ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది. సాధారణంగా వర్షాకాలంలో దోమల బెడద కారణంగా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగీ నియంత్రణకు టెస్టింగ్ కిట్లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పిహెచ్‌సిలకు పంపడంతో పాటు జ్వరాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. అన్ని పిహెచ్‌సిలలో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించింది. ●

# కొత్త దారి ఎటు?

జార్ఖండ్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయ ఆటలో 'ప్రత్యామ్నాయం' అనేది చాలా సాధారణమైన విషయమే. ఎంత చక్రం తిప్పే నేతలైనా చాలా తరచుగా ప్రత్యామ్నాయంవైపు ముఖం తిప్పవలసి వస్తూంటుంది. పరిస్థితులు అలా మారిపోతుంటాయి. వారి అవస్థలు నవ్వు తెప్పిస్తాయి కూడా. జార్ఖండ్ తాజా మాజీ ముఖ్యమంత్రి చంపయ్‌సోరెన్ పరిస్థితి సరిగ్గా అటువంటిదే. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. తిరిగిఅదే ప్రత్యేకమైన పరిస్థితుల్లో పదవి నుండి దిగిపోయారు. నిజానికి దింపేశారు అనాలి. గత ఫిబ్రవరి 2వ తేదీన ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు అనుకొని ఉండకపోవచ్చు.తాను ఐదునెలలకంటె ఎక్కువ అధికారంలో ఉంటానని, జార్ఖండ్ ముక్తిమోర్చ (జెఎంఎం)లో చాలా సీనియర్ నేత, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చంపయ్ సోరెన్ రాజకీయ సంక్షోభం తలెత్తిన సమయంలో తొలిసారి సిఎం అయ్యారు. మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అప్పటి సిఎం అయిన హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేయడానికి యత్నించడం, దానికి ఒక రోజు ముందుగానే ఆయన పదవికి రాజీనామా చేయడంతో ఎవరో ఒకరిని సిఎం చేయవలసిన అవసరం ఏర్పడింది. హేమంత్ భార్యను కూడాకొందరు ప్రతిపాదించారు. బీహార్‌లో లాలూయాదవ్ పశుగ్రాస కుంభకోణంలో అరెస్టయినప్పుడు సిఎం పదవిని ఆయన భార్య రబ్రిదేవి అధిష్ఠించినట్లుగా హేమంత్ కూడా తన పదవిని భార్య కల్పనకు అప్పగించాలనుకున్నారు.జెఎంఎం వ్యవస్థాపక అధ్యక్షుడైన శిబుసోరెన్ కుమారునిగా, రెండుసార్లు సిఎంగా హేమంత్ రాష్ట్రంలో కీలకపాత్రనే పోషిస్తున్నారు. అయితే భూ కుంభకోణం, మనీలాండరింగ్ ఆరోపణల్లో చిక్కుకొని చివరికి సిఎం పదవినే వదులుకున్నారు. ఆరునెలల క్రితం చంపయ్ సోరెన్‌ను సిఎం అభ్యర్థిగా పార్టీఎంపిక చేయడానికి ముందు నిజానికి చాలా రాజకీయమే నడిచింది.గిరిజన నేతగా పలుకుబడి ఉన్న చంపయ్‌కి ఉద్యమ నేపథ్యం కూడా బాగానే ఉంది. 90 దశకంలో జార్ఖండ్ ఉద్యమం ఉధృతంగా సాగుతున్నప్పుడు శిబుసోరెన్‌తో కలిసి ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంపయ్‌కి కూడా తగిన ప్రాధాన్యమేలభించింది. శిబుసోరెన్ వర్గంలో చాలా ముఖ్యస్థానంలోఉన్న చంపయ్‌ని అప్పట్లోనే సిఎం చేయాలనుకున్నారు. కానీ హేమంత్ పోటీకి దిగడంతో సహజంగానే ఆయనకే ప్రాధాన్యత లభించింది. శిబు కుమారునిగా సిఎం అయిన హేమంత్ తర్వాత భారీ కుంభకోణాలలోనే చిక్కుకొన్నారు. ఆ సమయంలో చంపయ్‌ని పార్టీదాదాపు విస్మరించిందనేచెప్పాలి.ఒకసందర్భంలో ఆయనకు మంత్రిపదవి లభించినా, అది తాత్కాలికమే అయింది. పోటీ చేసిన ప్రతిసారి ఎమ్మెల్యేగా ఎన్నికవుతున్నా పార్టీలోను, ప్రభుత్వంలోను తనకు తగిన ప్రాధాన్యం లభించకపోవడంతో'ప్రత్యామ్నాయం' కోసం ఆయన ఎప్పటి నుంచో ఎదురు చూస్తూనే ఉన్నారు. అది



చంపయ్ సోరెన్

గమనించినపార్టీ అధిష్ఠానం గత ఫిబ్రవరిలో హేమంత్ విధిలేని పరిస్థితిలో రాజీనామా చేయగానే సిఎం పదవిని చంపయ్‌కి అప్పగించింది. అప్పటికి హేమంత్ భార్యకు శాసన సభ్యత్వం లేకపోవడం కూడా మరోకారణం కావచ్చు. పోటీ లేకుండా చంపయ్ సిఎం పదవిని అధిష్ఠించారు. అయితే అయిదు నెలలకే ఆయనపదవిని కోల్పోవలసి వచ్చింది.హేమంత్‌ను బెయిల్‌పై విడుదల చేయడంతో ఆయన మళ్లీ సిఎం పదవిని అధిష్ఠించారు.ఒక ఆపత్సమయంలో చంపయ్‌కిసిఎం పదవి ఇచ్చినపుడు ఆయనను పదవీకాలంముగిసేదాకా కొనసాగనిచ్చిఉంటే జెఎంఎంకు,హేమంత్‌కు కూడా హుందాగా ఉండి ఉండేది. కానీ జూన్ 28న హేమంత్ విడుదల కాగానే చంపయ్‌కి సంకేతాలు వెళ్లాయిరాజీనామా చేయాలని అధిష్ఠానం చెప్పాక తప్పదుగనుక చంపయ్ వెంటనే రాజీనామా చేసి పదవిని పదిలంగా హేమంత్‌కు అప్పగించేశారు.అయితే కథ అక్కడే కొత్తమలుపు తిరగడం గమనించవలసిన అంశం. తాను బలవంతంగా రాజీనామాచేయవలసి రావడంతోపాటు చాలా అవమానకరమైన పరిస్థితుల మధ్య వైదొలగవలసి వచ్చిందని ఆయన గతవారం చెబుతున్నప్పుడు రాజకీయస్వార్థం ఎన్నిరంగులుపులుముకొంటుందో! అనే అభిప్రాయమే అందరిలో కలిగింది.'వచ్చి ఐదు నెలలేగా అయింది' అంటూ చంపయ్ బెట్టుచేశారనీ, కానీ రాజీనామా చేయకపోతే క్రమశిక్షణ చర్య తీసుకోవలసి వస్తుందని పార్టీఅధిష్ఠానం హెచ్చరించడంతోఅప్ప టికప్పుడు రాజీనామా చేసినా,అప్పటినుండిప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తున్నారనీ చెబుతున్నారు.చంపయ్‌కి 12మందిఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లుగా తెలుస్తోంది. మొత్తం 81మంది సభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో కాంగ్రెస్,ఆర్‌జెడి మద్దతుతో జెఎంఎం అధికారంలోకి వచ్చింది.43మంది సభ్యుల బలం ఉన్నా నిజానికి దినదిన గండమే.వారిలో నుంచి చంపయ్ మద్దతుదారులు బయటికివస్తేహేమంత్ ప్రభుత్వం కూలిపోతుంది. అసంతృప్తితో ఉన్న చంపయ్ గతవారమంతా బిజెపి, కాంగ్రెస్ అధిష్ఠాన నేతలతో నిర్విరామంగా చర్చలు జరిపారుగానీ హేమంత్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి కాంగ్రెస్ అంగీకరించకపోవడం,బిజెపి అధిష్టానం చంపయ్‌ని పూర్తిగా విశ్వసించకపోవడంతో ఇక తనకు'ప్రత్యామ్నాయం' తప్పదనే ఆయన భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది.కొత్తపార్టీ ఏర్పాటు చేయడమే తగినప్రత్యామ్నాయమనుకొంటున్నచంపయ్ ఇప్పుడు ఆదిశగానే పావులు కదుపుతున్నట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు.చంపయ్‌ని తమవైపు తిప్పుకొంటే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి వెంటనే అసెంబ్లీ ఎన్నికలు జరపవచ్చని కూడా బిజెపి భావిస్తున్నదనీ,ఆపార్టీతో చంపయ్ చర్చలు ఫలప్రదమైతే అదే ఆయనకు ప్రత్యామ్నాయమవుతుందనీ,అలా జరగకపోతే కొత్త పార్టీ సరైన ప్రత్యామ్నాయంగా ఆయన భావిస్తున్నారనీ, జెఎంఎంలో మాత్రం ఇక కొనసాగకపోవచ్చునీ గట్టిగా వినిపిస్తోంది. ఏదిఏమైనా సుదీర్ఘ రాజకీయ జీవితంగల చంపయ్‌కి ఇప్పుడు 'ప్రత్యామ్నాయం' వెతకవలసిన పరిస్థితి ఎదురైంది. ●

# వెంటాడుతున్న 'బందీ' భయం!

బంగ్లాదేశ్

**గన్ని మోహన్**

బంగ్లాదేశ్‌లో వెల్లువెత్తిన నిరసనల ఉద్యమంతో తీవ్రస్థాయి హింస చెలరేగి, చివరకు సైన్యం అదుపులోకి దేశం వెళ్లడం, అవామీ లీగ్ అధినేత షేక్‌హసీనా రాజీనామా చేసి దేశం వీడి భారత్‌లో ఆశ్రయం పొందుతుండటం మనకు తెలిసిందే. ముందుగా బ్రిటన్ లేదా సౌదీఅరేబియాకు వెళ్లాలని తలపోసినా బ్రిటన్ తమకు ఎలాంటి ప్రతిపాదన రాలేదని, తన అయిష్టతను పరోక్షంగా తెలియడంతో భారత్‌లోనే కొంతకాలం ఉండాలని హసీనా నిర్ణయించుకున్నారు.దీనికితోడు భారత్‌సైతం అందుకుఎలాంటి అభ్యంతరాలు తెలపడంలేదు. బంగ్లాలో హసీనా ప్రభుత్వంకూల్చివేతకు అమెరికాయే కుట్రచేసిందని హసీనా బహిరంగంగానే ఆరోపణలుచేసారు. మరోపక్క ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ వేగుల హస్తం కూడా ఉందని, విద్యార్థుల ఉద్యమంలో ఉగ్రవాదులు,దేశవ్యతిరేకశక్తులు చేరారని హసీనా కూడా ఆరోపించారు. అయితే అందుకు బలమైన ఆరోపణలు ఏమీరాకపోయినా ఇప్పుడు హసీనాను తమ దేశానికి అప్పగించాలని,ఆమెపై హత్య, ఆస్తుల విధ్వంసం, కిడ్నాప్,దోపిడీ వంటి కేసులు నమోదుచేసారు. ప్రతికేసులోనూ ఆమెపేరు చేర్చి ఆమెకేబినెట్ సభ్యులు సంబంధిత శాఖల హసీనా విధేయులైన అధికారులను చేర్చిమరీ న్యాయస్థానాల్లో వేసిన పిటిషన్లపై హసీనాకు కేసులు శరపరంపరగాఎదురవుతున్నాయి. ఇప్పుడు భారత్‌కు బంగ్లాదేశ్‌నుంచి వస్తున్న డిమాండ్ ఒక్కటే. నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని అనుసరించి షేక్ హసీనాను తమదేశానికి అప్పగిస్తే ఆమెపై నమోదైన కేసులు విచారణ చేస్తామని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం చెప్పకపోయినా ప్రభుత్వ మద్దతు ఉన్న బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీఅధినేత మాజీ ప్రధాని ఖలీదాజియా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ డిమాండ్‌పై భారత్ స్పందించకపోయినా భవిష్యత్తులో ఒత్తిడి పెరిగే అవకాశాలు లేకపోలేదు. అయితే ఇందుకు సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచవచ్చన్నవాదనలు కూడా ఉన్నాయి. అయితే హసీనాను భారత్ నుంచి తీసుకురావడం అంతతేలికకాదన్న అంశం బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకులకు సైతంతెలుసు. అందుకు ఈఅప్పగింత ఒప్పందంలోఉన్న లొసుగులు, షరతులు, నిబంధనలేనని చెప్పాలి. ఈప్రకారం చూస్తే హసీనాను అప్పగించేపరంగా న్యాయపరంగా ఎదురయ్యే చిక్కులు, ఎత్తుగడలతో వాయిదా కూడావేయవచ్చు. వాస్తవానికి షేక్ హసీనా భారత్‌కు గడచిన 50ఏళ్లుగా అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా కొనసాగుతున్నారు. రాజకీయ పరమైన అభియోగాలు, నేరాలు ఎదుర్కొంటున్న వ్యక్తులు అప్పగించే ప్రతిపాదనలు వస్తే తిరస్కరించవచ్చని 2013లో రెండు దేశాల మధ్యజరిగిన ఖైదీల అప్పగింత ఒప్పందం చెపుతోంది.రాజకీయాలకు సంబంధించినదైతే నిష్కర్షగా తిరస్కరించవచ్చు. అయితే హసీనాపైహత్య, అదృశ్యం, బాంబుదాడులు, ఉగ్రవాదం, కిడ్నాప్ వంటి కేసులున్నాయి. సుమారు 30కిపైగా కేసులు ఇప్పుడు ఆమెను విచారించాలని కోర్టులు ఆదేశాలిచ్చాయి. వాస్తవానికి విదేశాలకు పరారైన ఉద్దేశ్యపూర్వక ఆర్థిక నేరగాళ్లనే భారత్ తీసుకురాలేకపోతోంది. విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీలతోటు పాటు ముంబయిపేలుళ్ల నిందితుడు తహవ్వూర్ రాణా వంటివారిని ఇప్పటికీ రప్పించలేని పరిస్థితి ఉంది. అయితే ఈ ఒప్పందానికి పదేళ్లక్రితం సవరణతెచ్చారు. బంగ్లాదేశ్‌లో ఏకోర్టు అయినా హసీనాఅరెస్టుకు వారంట్ జారీచేస్తే విధిగాభారత్ అప్పగించాలని బంగ్లా డిమాండ్‌చేసే వీలుంటుంది. అయితే ఒప్పందంలోని పదవ అధికరణం మూడో క్లాజ్‌ప్రకారం అప్పగించాలని చెపుతున్నా ఇదే అధికరణంలోని మరికొన్ని సెక్షన్లు అప్పగింతను తిరస్కరించవచ్చని కూడా చెపుతున్నాయి.అయితే భారత్‌లో షేక్ హసీనాపై ఎలాంటి కేసులు నమోదయి లేవు. అందువల్ల హసీనా అప్పగింత డిమాండ్‌పెరిగితే భారత్ నిస్సహాయత వ్యక్తంచేసే వీలుకూడా ఉంటుంది. అయితే సహజ న్యాయసూత్రాలు, చిత్తశుద్ధితో జరగలేదని భావిస్తే అభ్యర్థనను తిరస్కరించవచ్చని కూడా న్యాయసూత్రాలు చెపుతున్నాయి. అయితే హసీనా అప్పగింత వెంటనే తిరస్కరించకుండా పెండింగ్‌లో పెట్టవచ్చు. హసీనా ఏ పరిస్థితుల్లో భారత్ వచ్చారో భారత్‌కు స్పష్టంగా తెలుసు.ఆపదలో ఆశ్రయం ఇచ్చి మళ్లీ ఆమెను ఆపదల్లోకి పంపించడం భారత్ ప్రతిష్టను మంటగలుపుకున్నట్లే అవుతుంది. అలాగే హసీనాకు అండగా నిలవకపోతేరానున్న రోజుల్లో భారత్‌ను ఏ ఒక్కదేశం కూడా నమ్మేపరిస్థితి ఉండదు.అయితే అప్పగింత ఒప్పందంలోని లొసుగుల ఆధారంగా నెలలే కాదు ఏళ్లతరబడి కూడా పెండింగ్‌లో ఉంచే వీలుఉంటుందని న్యాయనిపుణులు, మాజీ రాయబారులు స్పష్టంచేస్తున్నారు. ఈలోపు షేక్‌హసీనా భారత్‌ను వీడి వెళ్లే ఆలోచన చేస్తే భారత్‌కు మరింతగా సులువవుతుంది. హసీనా వేరే దేశం వెళవచ్చన్న ఆలోచనలను భారత్‌సైతం కొట్టివేయడంలేదు. అదే జరిగితే ఆమెను అప్పగించాలన్న ప్రతిపాదన అభ్యర్థన రావడం, భారత్ నిర్ణయం తీసుకోవడం వంటి అంశాలు కూడా తలెత్తే అవకాశంలేదు.మొత్తంగా చూస్తే బంగ్లాదేశ్ విమోచనకు అవిరళకృషి చేసిన బంగాబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ ఎలా దారుణ హత్యకు గురయ్యారో ఇప్పుడు బంగ్లాదేశ్‌కు వెళ్లాల్సివస్తే షేక్ హసీనాకు ఇంచుమించు అలాంటి పరిస్థితులే ఎదురవుతాయి. అందువల్ల ఎంతో రాజకీయ చతురత కలిగిన హసీనా తొందరపాటు నిర్ణయాలు తీసుకోరనే భావించాలి. బ్రిటన్‌కు వెళ్లాలన్న ఆలోచనను విరమించుకున్న ప్రధాని షేక్ హసీనాకు భారత్ పరంగా ఎలాంటి అడ్డంకులు, అవాంతరాలు లేనందువల్ల తనదేశంలో ఎన్నికల ప్రకటన వచ్చేంతవరకూ భారత్‌లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నా అందుకు ఎలాంటి వ్యతిరేకత రాదు. అందువల్ల బందీగా వెళ్లడం కంటే అధినేతగానే తన దేశానికి వెళ్లాలని బంగబంధు కుమార్తె ధృఢసంకల్పంతో ఉన్నారు. ఇప్పుడు ఆమెపట్ల భారత్ అనుసరించే వైఖరే క్రియాశీలకం కానున్నదనడంలో సందేహంలేదు. ●



షేక్ హసీనా

# వైద్య విద్యార్థులకు రక్షణ కల్పించాలి



తండ సదానందం

మొన్న నిర్భయ, నిన్న దిశ, నేడు కోల్‌కతా డాక్టర్‌పై అత్యాచారం. ఇలా దేశంలో ప్రతి 16 నిమిషాలకు ఒక రేప్ కేస్ జరుగుతుంది.దేశంలో మహిళల భద్రత సంక్షేమం కరవైంది. ఆడపిల్లలపై అమానుష అత్యాచార ఘటనలు నిత్యకృత్యమైనాయి. పసిపాప నుండి పండు ముదుసలి వరకు అత్యాచారాలకు గురవుతూనేఉన్నారు.అలాంటి దుర్ఘటనే మరొకటి వెలుగులోకి రావడం విషాదకరం.ఆగస్టు 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్‌జికర్ బోధన ఆస్పత్రిలో 31 సంవత్సరాల మౌమిత దేబ్‌నాథ్ అనే పీజీ డాక్టర్ దారుణాతి దారుణంగా అత్యాచారానికి గురై, క్రూరంగా చంపివేయబడింది. దీంతో మరోసారి దేశమంతా నిరసన జ్వాలలు చెలరేగాయి. 2012లో ఢిల్లీలో నిర్భయపై జరిగిన అత్యాచారంలా దేశమంతా ప్రకంపనలు మొదలయ్యాయి. అత్యంత పాశవికంగా, కిరాతకంగా, లైంగికదాడి చేసి ప్రాణదాత ప్రాణాలను హరించి వేయడంతో దేశవ్యాప్తంగా,డాక్టర్లు సమ్మెకు పిలుపునిచ్చి సంఘీభావంగా రోడ్లపైకి ఎక్కి తమ ఆర్తనాధాలను సమాజానికి అర్థమయ్యేలా వ్యక్తపరుస్తున్నారు. గతంలో జరిగిన అత్యాచారాలకు వైద్యురాలిపై జరిగిన కర్కశకాండకు తేడా ఎంతోఉన్నది. సాధారణంగా రాత్రిపూట అమ్మాయిలు తిరగడం వలన, దుస్తులు ధరించడం వల్ల రెచ్చగొట్టే చర్యలు ఉండటంవల్ల అత్యాచారాలు జరుగుతున్నాయని అమ్మాయిలను తప్పుపట్టే ఘటనలు లేకపోలేదు. కానీ ఈ పీజీ డాక్టర్ నైట్ డ్యూటీలో ఉండగా జనాలతో కిటకిటలాడే ఆస్పత్రిలో, సెమినార్ రూమ్లో విశ్రాంతి తీసుకుంటుండగా, సీసీ కెమెరాల నిఘా నీడలో రాత్రి రెండు గంటల తర్వాత అత్యాచారం చేసి, కాళ్లు చేతులు విరిచి, గోళ్లతో రక్కి,మెడ ఎముక విరిచి, తలనుండి పాదాల వరకు రకరకాలుగా గాయపరిచి క్రూరంగా దుర్మార్గంగా చంపివేశారంటే దేశంలో మహిళల భద్రత ఏమేరకుఉందో అర్థం చేసుకోవచ్చు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిననెలలో ఆ సంబరాలు జరుపుకునే వారంలో, సాధించిన ప్రగతి గురించి గొప్పలు చెప్పుకునే సందర్భంలో ఈ వికృత ఘటన జరిగిందంటే భారతావని ప్రగతి పథంలో దూసుకుపోతుందనడం ఎంత సత్యదూరమో అవగతమవుతుంది. అర్థరాత్రి నడిరోడ్డుపై ఒంటరి మహిళ నడిచినప్పుడే దేశానికి స్వరాజ్యం వచ్చినట్లు అన్నగాంధీజీ మాటలు, ఒట్టి మాటలుగానే మిగిలిపోతున్నాయి.అర్థరాత్రికాదు కదా పట్టపగలు నడిచేపరిస్థితులు కూడా కష్టమే. నడిచే వాహనాలలో, గాలిలో ఎగిరే విమానాలలో, పనిచేసేచోట, ఇంట బయట అన్ని చోట్ల లైంగిక వేధింపులు విపరీతమవుతున్నాయి. మహిళల రక్షణ భద్రత సంక్షేమం కోసం అనేకచట్టాలు తయారు చేయడం జరిగింది.కానీవాటి అమలులో చిత్తశుద్ధి లోపించడం, అందులో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని శిక్షల నుండి తప్పించుకోవడం, మితిమీరిన రాజకీయ జోక్యంతో బయటపడడం జరుగుతుంది. అంతేకాకుండా కంచేచేను మేసిన విధంగా పాలక ప్రజాప్రతినిధులు ఈ దారుణాతిదారుణాలకు పాల్పడుతుండడం బాధాకరం. గుజరాత్‌లో జరిగిన బిల్కినో భాను ఉదంతం, భారత క్రీడాకారులైన రెజ్లర్లపై పాలక పార్టీ ప్రజాప్రతినిధి లైంగికదాడులకు పాల్పడినట్లు నెలలతరబడి ఆ క్రీడాకారులు రోడ్లపైకి వచ్చి ఉద్యమించడం లాంటి ఘటనలు కోకొల్లలు. దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిలో మహిళా ఉండడం, సంఘటన జరిగిన ప్రాంతం కోల్‌కతా రాజధానిగా ఉన్నపశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మహిళాఉన్న చోట మహిళా వైద్యురాలిపై అమానుష అత్యాకాండ జరగడం అత్యంత విచారకరం. ఈ ఘోర కృత్యమును దాచిపెట్టె ప్రయత్నాలు జరగడం, తండ్రిలాంటి వాడిని అని చిలక పలుకులు పలుకుతున్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆత్మహత్య చేసుకున్నదని, ఆమె సెమినార్ రూముకు ఎందుకు వెళ్లవలసి వచ్చిందని మాట్లాడడం తన వైఫల్యాలను, అసమర్థతను, నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునే చర్యలు భాగమే అవుతుంది. లేదా నేరస్తులకు సహకరించే ప్రయత్నంలాగా కనిపిస్తుంది.ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా అగ్నికీలలు విస్తరించడంతో, ఆ ప్రిన్సిపాల్‌ను రాజీనామా చేయించి ప్రిన్సిపల్‌కన్నామంచి హోదా



లో నియమించారంటే ఆయనకున్న రాజకీయ మద్దతును అర్థం చేసుకోవచ్చు. బాధిత తల్లిదండ్రులకు కొన్ని గంటల పాటు వరకు తమ కుమార్తె శవాన్ని చూడనీయకుండా, ఎటువంటి నిరసన కార్యక్రమాలను తెలియచేయకుండా ఉండడానికి డబ్బులు ఏరవేయడం లాంటివి చేసిన పోలీసుల ప్రతిపాదనలను చూస్తే ఈ సంఘటన వెనుక ఏదో పెద్ద చీకటి కోణం దాగి ఉన్నట్లుగా తెలుస్తుంది. అయితే కేసు విచారణను హైకోర్టు సిబిఐకి అప్పగించడం కొసమెరుపు. జరుగుతున్న అత్యాచారాల అమానుష అత్యాకాండలను నివారించేందుకు సక్రమమైన కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టకుండా సంఘటనలు జరిగిన తర్వాత మొసలి కన్నీరు కార్చడం నిండు ప్రాణాలు కోల్పోయిన తర్వాత బాధితులకు న్యాయం చేస్తామనడం పాలకులకు పరిపాటిఅయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఘటనలు జరిగిన ప్రతిసారిఇకపై ఇలాంటి దారుణకృత్యాలు జరగకుండాచూస్తామంటూ మాటలెన్నో చెప్పడం, హడావుడిగా తమకు తోచిన చట్టాలు తేవడానికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చి వాటి అమలును గాలికి వదిలేయడంతో చట్టాలన్నీ చట్టుబండలు అవుతున్నాయి.ఈ ఘోరకృత్యాలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. పలు సంఘటనలలో మానవ వనరులను కాపాడలేని ప్రభుత్వాలు ఎందుకు? అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఒక డాక్టర్ తయారు కావడం అంతా ఆషామాషి కాదు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి ఎంట్రెన్స్‌ల్లో విజయం సాధించి సీట్ సంపాదించి కఠినమైన విషయాలపట్ల అవగాహన పెంచుకుని పగలనకా రాత్రనకా రేయింబవళ్లు విధులు నిర్వర్తించి, నిర్వర్తిస్తూనే సేవలు అందించేవారు డాక్టర్లు. ఒక నైట్‌డ్యూటీ అంటే సాధారణంగా రాత్రిపూట మాత్రమే అనుకుంటాం.కానీ వైద్యవిద్యార్థులకు అది 36 గంటల డ్యూటీ. ఆ డ్యూటీలో కనీసంవారికి తినడానికి తీరిక కూడా ఉండదంటే అతిశయోక్తి కాదు. అలాంటి డ్యూటీలు వారానికి కనీసం మూడు చేయాల్సిందే. వాళ్లకు పండుగలు, ఫంక్షన్లు విందులు, వినోదాలు అచ్చటముచ్చట ఏమీఉండవు. వారానికి కనీసం ఒక వారాంతపు సెలవు కూడా ఉండదు. ఇది కోర్సు చదువుతున్న వైద్యవిద్యార్థుల ప్రస్తుతపరిస్థితి. ఇలాంటి తరుణంలో వారిపై ఒత్తిడి ఎలాఉంటుంది? వారి మానసిక పరిస్థితి ఏమిటి? అనేది అర్థం చేసుకోవాలి. విధులు నిర్వర్తించే క్రమంలో పేషంట్లతో పాట్లు, ఒకవేళ పేషెంట్ సీరియస్ కండిషన్లో ఉంటే వారి బంధువులైన అటెండర్‌లతో తంటాలు,తగవులు, తన్నులు పడాల్సిందే.ఇలాంటి బాధను అనుభవిస్తున్న జూనియర్ డాక్టర్లకు రక్షణ, సంక్షేమం కోసం కళాశాల అధిపతులు, యాజమాన్యాలు,ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వారు సేద తీరుదామన్న విశ్రాంతి గదులు,టాయిలెట్ సౌకర్యాలు, టీ టిఫిన్, భోజన వసతులు ఏవికూడా సరిగాఉండవు.శుచిశుభ్రత, ఆరోగ్యంగా ఉండడానికి సలహాలుఇచ్చే డాక్టర్లకు అవి కరవు అవడంఆశ్చర్యకరమైన విషయం. చాలామంది ఇవి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతుండడం డిప్రెషన్‌లోకి వెళ్లడం లాంటి మానసిక సమస్యలతో డాక్టర్లు సతమతమవుతున్నారు. ఇలా వైద్యవిద్యార్థులు విపరీతమైన ఒత్తిడితో మానసిక సమస్యలు బారిన పడుతున్నారని సాక్షాత్తు జాతీయ మెడికల్ కమిషన్ నివేదిక తెలుపుతుంది. ప్రతి నలుగురు ఎంబిబిఎస్ విద్యార్థుల్లో ఒకరు మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రతి ముగ్గురు పిజివిద్యార్థుల్లో ఒకరిలో ఆత్మహత్య ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపింది. ఈవిధంగా మానసికంగా ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో రెసిడెంట్ డాక్టర్లు వారానికి 74గంటల కంటే ఎక్కువ పనిచేయవద్దని, వారానికి ఒకరోజు కచ్చితంగా సెలవుతీసుకోవాలని, వైద్య విద్యార్థులు సెలవు అడిగినప్పుడు తిరస్కరించకుండా మంజూరు చేయాలని జాతీయమెడికల్ కమిషన్ పలుసూచనలుచేసింది. వీటిని చిత్తశుద్ధితో అమలుపర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు వైద్యసిబ్బందిపై హింసకు వ్యతిరేకంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని పలువురు డాక్టర్లు, డాక్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు,ఆ చట్టాన్నితీసుకువచ్చి మెడికల్ కాలేజీలలో మహిళా డాక్టర్లు సిబ్బందికి భద్రతకల్పించాలి. ప్రతినిత్యం జరుగుతున్న అత్యాచారాల ఆకృత్యాలను నివారించాలి. నవీనకాలంలో ఆడవారిపైజరుగుతున్న అఘాయిత్యాలు అనాగరిక ఆటవిక విధానాలకు నిదర్శనం.అత్యాచారాలకు పాల్పడు తున్న నయా కీచకులను,మానవ మృగాలను తక్షణమేశిక్షించాలి. ●

# నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు

## కాంగ్రెస్‌తో పొత్తు ప్రభావం



**శ్రీనగర్, ఆగస్టు 24:** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలో టికెట్ల కేటాయింపు మొదలైంది. దీంతో పార్టీలోని పలువురు నేతల్లో అసమ్మతి ఎగసిపడుతుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ పొత్తు పెట్టుకుంది. దీంతో పలు సీట్లు కాంగ్రెస్ పార్టీకి కేటాయించింది. ఈ నేపథ్యంలో సీట్లు దక్కని నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలువురు నేతలు తిరుగుబాటు బావుటా ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. దాంతో ఆపార్టీకిరాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోదిగాలని వారంతా నిర్ణయించుకున్నారు. చీనాబ్ వ్యాలీతోపాటు బనిహాల్ ప్రాంతాల్లోని పలువురు కీలకనేతలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల వేళ ఈ పరి ణామం నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు 60-30 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపాలని ఒప్పందం చేసుకున్నాయి. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ వదులుకున్న స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బరిలో దింపుతుంది. అలాంటి వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలు వురు కీలక నేతలు పార్టీని వీడాలని నిర్ణయించారు. అదీకాక.. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్న సంగతి అందరికి తెలిసిందే. ఇక ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని ఇప్పటికే నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా.. తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల వేళ ప్రకటించిన విషయం విదితమే. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి దాదాపు దశాబ్దం తర్వాత జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో.. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను బరిలో నిలిపేందుకు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నాయి. మొత్తం 90స్థానాలున్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి మూడు దశల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబరు 4వ తేదీన వెలువడనున్నాయి. తొలి దశ పోలింగ్‌కు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి అరెస్ట్

**ఢాకా, ఆగస్టు 24:** ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని ఆ దేశ సైనికులు అదుపులోకి తీసుకున్నారు. సిల్హెట్ వద్ద దేశం దాటేందుకు మాజీ జడ్జి షంషుద్దీన్ చౌదరి మాణిక్ ప్రయత్నించినట్లుగా స్థానిక మీడియా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు మీదుగా భారత్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన షంషుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సైనిక ఉన్నతాధికారులు తాజాగా వెల్లడించారు. కాగా అవామీ లీగ్ నాయకుడు ఫిరోజ్‌ను అతని నివాసంలో అరెస్టు చేశారు. బంగ్లాదేశ్



మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ ఆగస్టు 8న తాత్కాలిక ప్రభుత్వ సలహాదారుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం హసీనా ప్రభుత్వంలో పనిచేసిన మాజీ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్, మాజీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దీపూ మోని, పలువురు ఉన్నతాధికారులను సైనికులు అదుపులోకి తీసుకున్నారు. అవామీలీగ్ పార్టీకి చెందిన నాయకుల ప్రాణాలకు ముప్పు ఉండడంతో వారు సైనిక స్థావరాల్లో ఆశ్రయం పొందుతున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. కాగా మాజీ న్యాయశాఖ మంత్రి అనిసుల్ హుక్, మాజీ ప్రధాని సలహాదారు సల్మాన్ ఎఫ్ రహ్మా ఢాకా నుంచి పారిపోవడానికి ప్రయత్నించడంతో సైనికులు వారిని అరెస్టు చేశారు. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు ఆమెను తమకు అప్పగించాలని తాజాగా బిఎన్‌పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండ్ చేశారు.



# ఆమోదనీయ నేతగా ప్రధాని మోడీ

## ఇప్సాస్ ఇండియాబస్ సర్వేలో 70% రేటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రధానిమోడీ అన్నివిధాలా సమర్థుడైన ప్రధాన మంత్రి అని దేశంలో 70శాతం మంది ఆమోదం తెలిపారు. ఇప్సాస్ ఇండియాబస్ పిఎం అప్రూవల్ రేటింగ్ సర్వే ఆగస్టు నెలకుగాను నిర్వహించిన సర్వేలో ప్రధాని మోడీకే 70శాతం మంది ఓటు వేసారు. గత మేనెలలో కూడా ఇదేవిధంగా ఆయనకు రేటింగ్స్ ఆమోదం లభించింది. ప్రధానిగా మోడీ పనితీరుకే ఎక్కువ మంది మార్కులు వేసారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోడీ పాపులారిటీ ఎక్కడా తగ్గలేదు. ప్రత్యేకించి ఉత్తరభారతావనిలో ప్రథమ శ్రేణి నగరాల్లో మరింతగా ఉన్నట్లు తేలింది. కేవలం రెండునెలలు మాత్రమే అయినందున ఈ సర్వేలో పాలనాపరంగానే ఎక్కువ మార్కులు లభించాయి. అందులోనూ కొన్ని ప్రాంతాల్లో అంటే విద్య, పరిశుభ్రత, హెల్త్‌కేర్ రంగాల్లో చేపట్టిన మార్పులు సంస్కరణలకు మోడీకే ఎక్కువ మార్కులు వచ్చాయి. అయితే దక్షిణాదిజోన్‌లో ప్రధానిమోడీకి తక్కువ రేటింగ్ వచ్చిందని రేటింగ్ ఏజెన్సీ వెల్లడించింది. మేనెలలో నిర్వహించిన సర్వేలో మోడీకి 70శాతం మార్కులు వచ్చాయి. సర్వేలో పాలొనగన్న అభ్యర్తులంతా కూడా ప్రధానిగా ఆయన అవిరళ కృషిచేస్తున్నట్లు మెచ్చుకున్నారు. అదే రీతిలో ఆయన పాపులారిటీ పెరుగుతూ వచినచంది. ఇప్సాస్ రేటింగ్‌సర్వే మేనెలలో నిర్వ హించిన సర్వేలో కూడా ఇదే తీరులో 70శాతం ఆమోదం పలికారు. ఇప్పటికీ ప్రధాని మోడీ అద్భుతమైన కృషిచేస్తున్నారని తమకు ఎక్కువ రేటింగ్ మార్కులు వచ్చాయని సంస్థ వెల్లడించింది. ఆగస్టు నెలలో నిర్వహించిన ఇప్సాన్ సర్వేలో కూడా మోడీ పట్ల ప్రజలు ఎక్కువ మొగ్గు చూపించారు. మేనెలకంటేకూడా ఎక్కువ రేటింగ్ వచ్చిందనిచెపుతోంది. ఆగస్టులో నిర్వ హించిన సర్వేతో మోడీకి ప్రజల మద్దతు ఘనం గానే ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాదిలో మాత్రం మరికొంత మెరుగుపడాల్సిన అవసరం ఉందని సర్వేసంస్థ ప్రస్తావించింది.

# కోల్‌కతా అత్యాచార నిందితుడికి పాలిగ్రాఫ్ పరీక్ష!







**కోల్‌కతా, ఆగస్టు 24:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు నిందితుడు సంజయ్‌రాయ్ సహా మరో ఆరుగురికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు సంజయ్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా జైల్లో ఉండగా అక్కడే లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇక, ఈ కేసులో ఆర్‌జికర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు కూడా నేడు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహి స్తున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ బృందం కోల్‌కతా చేరుకుంది. ప్రస్తుతం ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి. పాలిగ్రాఫ్ టెస్టునే లై డిటెక్టర్ అని కూడా పేర్కొంటున్నారు. దర్యాప్తు అధికారులు ప్రశ్నిస్తున్నప్పుడు నిందితులు నిజాలు చెబుతున్నారా లేదా అబద్ధమాడుతున్నారా? అనే విషయాన్ని దీని ద్వారా గుర్తించవచ్చు. ఇందులో ఎటువంటి ఔషధాలు, మత్తు మందులు వినియోగించరు. కేవలం వ్యక్తి శరీరానికి కార్డియో కఫ్‌లు లేదా తేలికపాటి ఎలక్ట్రోడ్‌లతోపాటు ఇతర పరికరాలు మాత్రమే అమర్చుతారు. వీటితో ఆ వ్యక్తి బిపి, శ్వాసక్రియ రేటును పర్యవేక్షిస్తారు. నిందితుడు సమాధానాలు చెప్పే సమయంలో వారి శరీరం ఎలా స్పందిస్తుందో వీటివల్ల తెలుసుకోవచ్చు. ఒకవేళ నిందితుడు అబద్ధం చెప్పినప్పుడు అతడి శరీరంలో మార్పులు కనబడతాయి. ముఖ్యంగా బిపి, శ్వాసక్రియ రేటు మారుతుంది. తద్వారా నిందితుడు చెప్పేది వాస్తవమా? కాదా? అని వాటికిచ్చిన నంబర్ ఆధారంగా దర్యాప్తు అధికారులు గ్రహిస్తారు. అయితే ఇందులో వ్యక్తి వాస్తవాలను దాచేందుకు ఆస్కారం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరీక్షను 19వ శతాబ్దంలో ఓ ఇటలీ క్రిమినాలజిస్ట్ తొలిసారి వినియోగించినట్లు నివేదికలను బట్టి తెలుస్తోంది.

## సందీప్‌ఘోష్ పై సిబిఐ కేసు నమోదు

ఆర్జీకార్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ కేసునమోదుచేసింది. కోల్‌కత్తా హైకోర్టు ఇప్పటికే దర్యాప్తుచేస్తున్న సిట్‌నుంచి సిబిఐకి దర్యాప్తు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేయడంతో సిబిఐ తాజా కేసునమోదుచేసింది. ఘోష్ హయాంలో కళాశాలలో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని ఆయనపై అభియోగాలు ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పటి డిప్యూటి సూపరింటెండెంట్ స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసారు కూడా. ఆర్జీకర్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ డిప్యూటి సూపరింటెండెంట్ అఖ్తర్ ఆలీ ఫిర్యాదులమేరకు సిట్ దర్యాప్తుచేపట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు హైకోర్టు ఆదేశాలతో సిబిఐ దర్యాప్తునుప్రారంభించింది. కాగా ఘోష్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. 31 ఏళ్ల పిజి విద్యార్థినిపై హత్యాచారం కేసు దరిమిలా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఆయన రాజీనామాచేసారు. అయితే ఆ తర్వాత రెండురోజులకే మరో కళాశాలలో ఉన్నతపదవిలో నియమించడంపై హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా చురకలువేసాయి. దీనితో ఆయన్ను హత్యాచారం కేసు పరంగా విచారిస్తున్న సిబిఐ కొత్తగా ఆయన ప్రిన్సిపాల్‌గా ఉన్న కాలంలో కొనసాగించిన అవినీతి, అవకతవకలపైనా దర్యాప్తు చేస్తోంది.

# మోడీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా స్పందన



**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటనపై వైట్‌హౌస్ స్పందించింది. ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది. ఇది ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ దేశాలు మోడీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్టయితే.. అది బాగా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నామని అమెరికా సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు.

శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతీ ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలని, యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోడీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగితెలుసుకున్నారు. మోడీ-జెలెన్‌స్కీలమధ్య జరిగిన చర్చల గురించి విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయంగా శాంతి, సుస్థిరతల స్థాపన జరిగేలా వినూత్న పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం చర్చలు జరుపుకోవాల్సిన ఆవశ్యక తను జెలెన్‌స్కీకి మోడీ నొక్కి చెప్పారని తెలి పారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఉక్రెయిన్ మద్దతు పలికినట్లు పేర్కొన్నారు. కాగా గత నెలలో మాస్కో వెళ్లిన మోడీ రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి అధ్యక్షుడుపుతిన్‌తో చర్చలు జరిపారు. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదని, చర్చలు, దౌత్యం ద్వారానే దేనికైనా పరిష్కారం లభిస్తుందని ఆయనకు తెలిపారు. ఇంకెంత మాత్రం సమయం వృథా చేయకుండా చర్చల దిశగా అడుగు ముందుకు వేయాలని సూచించారు.

## అసోం అత్యాచార ఘటన..

# తప్పించుకోబోయి నిందితుడు మృతి

**గువాహటి, ఆగస్టు 24:** అస్సాంలో పదోతరగతి చదువుతున్న బాలికపై ముగ్గురు మృగాళ్లు సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకొంది. ప్రధాన నిందితుడు తఫజుల్ ఇస్లాంను అరెస్టు చేసిన పోలీసులు శుక్రవారం దర్యాప్తులో భాగంగా అతడిని ఘటనా స్థలానికి తీసుకువెళ్లారు. దర్యాప్తు చేస్తుండగా నిందితుడు ప్రాణభయంతో తప్పించుకునే ప్రయత్నంలో చెరువులోకి దూకాడు. పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని బయటకు తీయడానికి ప్రయత్నించారు. రెండు గంటల అనంతరం రెస్క్యూ బృందం నిందితుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుంది. అస్సాంలోని నాగావ్ జిల్లాకు చెందిన ఓ బాలిక (14) ట్యూషన్ అనంతరం సైకిల్‌పై ఇంటికి బయల్దేరింది. ఆ దారిలో బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆమెను అడ్డగించి సమీపంలోని చెరువు వద్దకు లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడి పారిపోయారు. గాయాలపాలై, అపస్మారకస్థితిలో పడి ఉన్న బాలికను స్థానికులు గమనించి రక్షించారు. ప్రాణాలతో బయటపడిన బాధితురాలు ప్రస్తుతం నాగావ్ జిల్లాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని, మహిళలు, బాలికకు మెరుగైన భద్రత కల్పించాలని స్థానికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ ఘటనతో ప్రమేయమున్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.

# బుల్డోజర్ న్యాయం సమర్థనీయం కాదు: ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** మధ్యప్రదేశ్‌లోని ఛత్తాపూర్ జిల్లాలో జరిగిన నిరసనల్లో పాల్గొన వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ మండిపడ్డారు. బుల్డోజర్‌తో న్యాయం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆపేయాలని ఎక్స్ వేదికగా పోస్టు చేసారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరంచేస్తే కోర్టు వారిని శిక్షిస్తుందని, ఆరోపణలు మోపిన వెంటనే ఆ వ్యక్తిని శిక్షించడం, వారి ఇంటిని కూల్చేయడం అంటే అది చట్టాన్ని పాటించకపోవడం చట్టాన్ని కాపాడే వారికి ఉల్లంఘించేవారికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంద న్నారు. ప్రభుత్వాలు నేరస్థుల్లా ప్రవర్తించకూడదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, మానవత్వం వీటిని పాటించాలని, రాజధర్మం నెరవేర్చలేని వారుప్రజాశ్రేయస్సుకు దేశ సంరక్షణకు పనిచేయలేరని అన్నారు. ఇటీవలే ఒక ఆధానయత్మికవేత్త ఆరోపణలకు నిరసనగా ఛత్తాపూర్ జిల్లాలో నిరసనప్రదర్శనలు జరిగాయి. నిరసన సమయంలో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలకు కారణమైన ఒకవ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చేయడం గమనార్హం. ఇక నిరసనల్లో ఇద్దరు పోలీసులకు గాయాలవడంతో పాటు పలు వాహనాలు దెబ్బతిన్నాయని పోలీసులు తెలిపారు. నిరసనలో పాల్గొన్న 150 మందిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# జల్నా ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు

## 22 మంది కార్మికులకు గాయాలు
## ముగ్గురి పరిస్థితి విషమం



**జల్నా,(మహారాష్ట్ర), ఆగస్టు 24:** జల్నానగరంలోని ఎంఐడిసి ప్రాంతంలో ఉన్న ఒక ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిపోవడంతో 22 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గజ్‌కేసరి స్టీల్‌మిలులలో ఈ పేలుడు సంభవించింది. మధ్యాహ్నం వేళలో జరగడంతో సకాలంలోనే అక్కడికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెళ్లారు. ఈ పేలుడులో కొంతమేర వేడెక్కిన ఇనుపసామగ్రి కార్మికులపై పడింది. ముగ్గురు కార్మికులను ఛత్రపతి శంభాజీనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తేలింది. తుక్కునుంచి ఫ్యాక్టరీ ఇనుప కడ్డీలను తయారుచేస్తోంది.

హటాత్తుగా జరిగిన ఈ ప్రమాదం ఎవ్వరూ ఊహించనిదని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. పోలీసులు గాయపడిన కార్మికుల నుంచి వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. కంపెనీ యజమానిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

# బంగ్లాలో రాజకీయ అనిశ్చితి వేళ..

## భారీ వరదలు: 15 మంది మృతి, 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం



**ఢాకా, ఆగస్టు 24:** రాజకీయంగా అనిశ్చితి ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్‌పై మరో పిడుగు పడింది. ప్రకృతి ప్రకోపానికి పొరుగు దేశం అతలాకుతలం అవుతోంది. భారీ వరదలు పోటెత్తుతుండడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. సుమారు 50 లక్షల మంది ప్రజలు వరదల్లో చిక్కుకుపోగా, దాదాపు 15 మంది మరణించినట్లుగా స్థానిక మీడియా పేర్కొంది. సుమారు 5 నదులు కట్టలు తెగి పొంగిపొర్లుతున్నాయి. దీనివల్ల 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు వెల్లడించారు. 'మూడు దశాబ్దాల్లో దేశం చూసిన అత్యంత దారుణమైన వరదలు ఇవే. దేశవ్యాప్తంగా ప్రజలు వరదల్లో చిక్కుకుపోయారు. వర్షాలు కొనసాగుతుండటం వల్ల పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉంది' అని వాతావారణ మార్పుల డైరెక్టర్ లియాకత్ అలీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయక చర్యలు అందిస్తోంది. వరద బాధితుల కోసం ఆహారం, అత్యవసర వైద్య సేవలు అందించడానికి 3,176 షెల్టర్లను, 639 వైద్య బృందాలను నియమించినట్లుగా అధికారులు పేర్కొన్నారు. అయితే వీధుల్లో భారీగా వరదనీరు చేరడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతున్నదని, అత్యవసర వస్తువుల రవాణా క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఇటీవల దేశంలో నెలకొన్న ఘోరమైన రాజకీయ నిరసనలు, హింస వల్ల ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచివెళ్లారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారం చేపట్టింది.

# పుణే ఫౌద్‌లో కుప్పకూలిన ప్రైవేటు హెలికాప్టర్



**పూణె, ఆగస్టు 24:** నగరానికి సమీపంలోని ఫౌద్ వద్ద ప్రైవేటు హెలికాప్టర్ ఒకటి కూలిపోయింది. నలుగురుతో వెళుతున్న ఈ హెలికాప్టర్ హటాత్తుగా గింగిరాలు తిరుగుతూ కూలిపోవ డంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎడబ్ల్యు 139 జుహు ముంబయినుంచి పైకి లేచింది. ముంబయినుంచి హైదరాబాద్‌కు రావాల్సి ఉన్న ఈ హెలికాప్టర్ మార్గమధ్యంలోనే ఫౌద్ వద్ద కూలిపోయింది. అయితే ఈప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, కెప్టెన్ ఆనంద్‌కు కొంతమేరగాయాలయ్యాయని, సదర్ ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ కంపెనీ ఈ హెలికాప్టర్ సర్వీసులు నడుపు తోంది. కెప్టెన్‌ను ఆసుపత్రిలో చేర్చామని మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని కంపెనీ వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తుచేయాల్సి ఉందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. అలాగే గడచిన మేనెలలో కూడా ప్రైవేటు హెలికాప్టర్ కూడా ఒకటి ఇదే తరహా ప్రమాదానికి లోనయింది. శివసేన డిప్యూటి నేత సుష్మ అంధారేను పికప్‌చేసుకునేందుకు వచ్చిన హెలికాప్టర్ హటాత్తుగా కూలింది. కాప్టర్ పైలట్ ప్రమాదానికి ముందే కిందకు దూకేయడంతో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నారు. కాగా పశ్చిమ మహారాష్ట్రలోని పూణె, సతారా జిల్లాలకు ఒక మోస్తరునుంచి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఆరెంజ్ హెచ్చరికలను కూడా జారీచేసింది. మధ్య అరేబియా సముద్ర ప్రాంతంలో అల్పపీడన వాతావరణం అలుముకుంది. మహారాష్ట్ర తీరం వెంబడి ఈ హెచ్చరికలుండటంతో రానున్న 48 గంటల్లో మహారాష్ట్రలోని ఎక్కువ ప్రాంతాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెపుతున్నారు.

# ప్రధాని, సిఎంలను ప్రశంసించిందని ట్రిపుల్ తలాక్




**లక్నో, ఆగస్టు 24:** రాష్ట్రంలోని బహ్‌రైచ్ జిల్లాలో అర్షద్‌తో 19 ఏళ్ల మరియం షరీఫ్‌కు ఇటీవలే వివాహం అయింది. ఆ జంట తాజాగా అయోధ్యలో పర్యటించింది. ఈ సందర్భంగా అయోధ్యలో జరిగిన అభివృద్ధి రామాలయ నిర్మాణం, నగరాభివృద్ధిపట్ల సంతోషం వ్యక్తం చేసింది. ఆక్రమంలో ప్రధాని నరేంద్రమోడీతో పాటు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌లను ప్రశంసించింది. ప్రధానిగా దేశానికి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి యోగి చేస్తున్న సేవలను ఆమె కీర్తించింది. దీనితో బహ్‌రైచ్‌లోని అత్తింటికి చేరుకున్న తర్వాత ఆమెకు కష్టాలు ఆరంభం అయ్యాయి. ప్రధాని, సీఎంలను ప్రస్తుతించడంపట్ల ఆమె భర్తఅర్షద్ సహించలేకపోయాడు. ఇదే విషయం ఆతడు తన కుటుంబసభ్యులకు తెలిపాడు. దాంతో ఆమె కష్టాలు మరింత అధికమయ్యాయి. ప్రధాని సీఎంలను ప్రశంసించడాన్ని సహించలేకపోయిన భర్త అర్షద్ ఆమెకు ట్రిపుల్ తలాక్ చెప్పాడు. అంతేకాకుండా వేడివేడి పప్పునుసైతం ఆమె ముఖంపై విసిరికొట్టాడు. అత్తా మామ, మరుదులు ఆడపడుచు ఇలా అత్తింటిలోని వారంతా ఒక్కటై ఆమెను హింసించడం ప్రారంభించారు. దీనితో ఆన్‌లైన్‌లో ఆమె మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సైతం ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసింది. అలా అత్తింటివారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. అనంతరం వారిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు బహ్‌రైచ్ జిల్లా ఎస్పీ విరుద్ శుక్లా వెల్లడించారు.

# ఢిల్లీలో భారీ వర్షాలు:పార్కులోని వరదనీటిలో మునిగి బాలుని మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకుగాను అమన్‌విహార్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని రోహిణి సెక్టార్‌లో డిడిఎ పార్కువద్ద ఒక వర్షపునీటి గుంతలోపడి ఏడేళ్ల బాలుడు ప్రమాదకర పరిస్థితిని తెచ్చుకున్నాడు. తరుణ్ అనే ఈ బాలుడు వర్షపునీటిధాటికి ఒక గుంతలో పడిపోయాడు. బాలుడి పరిస్థితి వెంటనే తెలుసుకున్న ఆప్రాంత పోలీసులు ఆప్రాంతానికి హుటాహుటిన వెళ్లి బాలుడిని రక్షించి ఆసుపత్రికి తీసుకునివెళ్లారు. అయితే వైద్యులు పరీక్షించి బాలుడు చనిపోయాడని నిర్ధారించారు. పార్కులో వర్షపునీరు పేరుకునిపోయి ఒక చెరువులాగా తయారయింది. ఈ చెరువులోనికే తరుణ్ ముందు కొట్టుకునిపోయాడని, అందువల్లనే చెరువులో మునిగిపోతున్న తరుణంలోనే తమకు అందిన ఫిర్యాదుతో అప్రమత్తం అయినట్లు పోలీసులు తెలిపారు. బాలుడి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, ఇందుకు సంబంధించి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అమన్ విహార్‌లో ఈబాలుడు నివసిస్తున్నాడని, ఆరో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఆతని తండ్రి ఒక గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తాడని, తల్లిగృహిణి అని పోలీసులు వివరాలు సేకరించారు. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఛాత్‌ఘాట్‌వద్ద జిల్లాపార్కులో వర్షపునీరు ఎక్కువ రావడంతో అక్కడ ఒక చెరువు తయారయింది. పార్కులో వేసిన కాంక్రీటు బెంచ్‌లు కూడా ఈ వర్షపునీటిలో మునిగిపోయాయి. అయితే ప్రమాదాన్ని పసిగట్టి ఈ చెరువుచుట్టూ కంచెనిర్మించారు. ఈ చెరువు సమీపానికి ఎవ్వరూ వెళ్లవద్దని హెచ్చరికలు కూడా మున్సిపల్ అధికారులు చేస్తున్నారు. కానీ ఏడెనిమిది మంది చిన్నపిల్లలు ఈ హెచ్చరికలను బేఖాతరుచేసి చెరువులోకి వెళుతున్నారని అధికారులు తెలిపారు. పార్కులో పనిచేసే గార్డు చెరువులో మునిగిపోయిన బాలుడిని గుర్తించి ఫిర్యాదుచేసాడని పోలీసులు తెలిపారు. బాలుడు పార్కులోకి వెళ్లిన విషయం కుటుంబానికి తెలియదని ఆ బాలుడి బంధువు జస్వంత్‌సింగ్ తెలిపారు. ఇలాంటి చెరువులపట్ల తగిన రక్షణ చర్యలు తీసుకోవడంలేదని అధికారులపై బాలుడి కుటుంబం ఆగ్రహం వ్యక్తంచేసింది. సరైన హెచ్చరికలతో బోర్డులు ఏర్పాటుచేయాలని, పార్కులో అనునిత్యం పర్యవేక్షణ ఉండాలని వారు కోరుతున్నారు.

# గణేశ ఉత్సవాలు సాఫీగా జరిగేలా అన్ని విభాగాలు కృషి చేయాలి




గణేశ ఉత్సవాల ఏర్పాట్లపై అంతర్ విభాగాలతో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో బల్దియా కమిషనర్ ఆమ్రపాలి తదితరులు

## ఏర్పాట్లపై అధికారులతో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న వినాయక చవితి.. అదేరోజున మొదలై 11 రోజులపాటు కొనసాగనున్న గణేశ ఉత్సవాల ఏర్పాట్లపై సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శనివారం పలువిభాగాల అధికా రులతోపాటు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నిర్వాహకులతో భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో జరిగిన ఈ భేటీలో బల్దియా కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సైబరాబాద్ కమి షనర్ అవినాష్ మొహంతి, సిటీ శాంతిభద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గణేశ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు అన్ని సర్కారీ విభాగాలు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఉత్సవాల వేళ వినాయక విగ్రహాల ప్రతిష్ట మొదలుకొని నిమజ్జనం వరకు అన్ని కార్యక్రమాలకు వాహనాలు ఎంతో అవసరమని, ఈ విషయంలో రవాణా శాఖ తమ వంతు సహ కారం అందించాలని ఆయన కోరారు. దీంతోపాటు పారిశుధ్య నిర్వహణలో బల్దియా, విద్యుత్ సరఫరాలో ట్రాన్స్‌కో విభాగాలు సహకారం అందించాలని ఆయన కోరారు. వినాయక విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు అంతా సక్రమంగా జరిగేలా చూడాలని కమిషనర్ కోరారు. భక్తులతోపాటు సాధారణ పౌరులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడా లని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాచకొండ పోలీసు కమిషనరేట్ అధికారు లతో పాటు వాటర్ వర్క్స్, రవాణా, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, హెచ్ఎండిఎ, మెట్రో రైల్ విభాగాల అధికారులు కూడా పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి ఐసెట్-2024 కౌన్సెలింగ్

### 8 వరకు దరఖాస్తులకు అవకాశం.. 14న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 3 నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది. సెప్టెంబర్ 4 నుంచి 11 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. సెప్టెంబర్ 14న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందినవారు 14 నుంచి 17 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంని ఐసెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ సెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం జరగగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రితోపాటు సభ్యులు పాల్గొన్నారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ సెప్టెంబర్ 20న దరఖాస్తుకి అవకాశమిచ్చారు. 21న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 21, 22 తేదీల్లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25న సీట్ల కేటాయింపు చేస్తారు. ట్యూషన్ ఫీజు చెల్లించి 25 నుంచి 27 తేదిల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని ప్రైవేటు ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను సెప్టెంబర్ 27న జారీ చేయనున్నట్టు కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు.

# బిసి గురుకుల బిఎ యానియేషన్ కోర్సు దరఖాస్తుకు 31 వరకు అవకాశం

### ఇంటర్ పూర్తిచేసిన వారు అర్హులు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలో కొత్తగా ప్రారంభించిన బీఏ యానిమేషన్ కోర్సులో అడ్మిషన్ల కోసం గడువును మరో సారి పొడిగించారు. ఈ నెల 31 వరకు గడువును పొడిగించినట్టు బీసీ గురు కుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి బీఏ యానియమేషన్ కోర్సును ప్రారంభిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 17 వరకు స్వీకరించనున్నట్టు ఈ నెల 2న ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం దర ఖాస్తు గడువును మొదట ఈ నెల 24 వరకు పొడిగించగా.. గడువును కాస్త మరో సారి ఈ నెల 31 వరకు పొడిగించినట్టు ప్రకటనలో తెలిపారు. బీఏ యానిమేషన్ కోర్సులో ప్రవేశం పొందడం కోసం ఇప్పటికే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు బీఏ యానిమేషన్ కోర్సులో చేరడానికి సొసైటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, భర్తీ చేసిన ఫారమ్‌ని స్కాన్ చేసి ఎంపీజే యానిమేషన్45యట్‌ది రేట్ జీమెయిల్‌కి మెయిల్ చేయాలని సూచించారు. మెయిల్ పంపించిన దరఖాస్తు ఫారమ్‌ను కాలేజీ అడ్రస్‌కి రిజిస్టర్ పోస్ట్ పంపించాలన్నారు. పూర్తి వివరాలకు 9032644463, 9063242329 నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్బన్ హెల్త్‌ట్రైనింగ్ సెంటర్‌కు రెండెకరాల భూమిని కేటాయించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎయిమ్స్ బీబీనగర్‌కు అనుబంధంగా అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని, అప్పటి వరకు తాత్కాలికంగా ఏదైనా ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. రాష్ట్రంలో 2019లో బీబీనగర్‌లో రూ.1300 కోట్లతో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఓపిడి సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎయిమ్స్ మెడికల్ కాలేజీని కూడా కొత్త ఏర్పాటు చేయడం, ప్రస్తుతం వైద్య కళాశాల తరగతులు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. ఎయిమ్స్ కొత్త భవనానికి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ నగరంలో ఒక అర్బన్ హెల్త్ గ్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు.

ఈ కేంద్రం ద్వారా వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన, శిక్షణ కార్యక్రమాలను, నగరంలో నివసిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలుగా ఉంటుందన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ ఎక్స్‌టెన్షన్ కోసం హైదరాబాద్ నగరంలో తాత్కాలికంగా ఒక ప్రభుత్వ భవనాన్ని కేటాయించినట్లైయితే అక్కడ బీబీనగర్‌కు అనుబంధంగా అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి నగరంలో నిసిస్తున్న ప్రజలకు తాత్కాలికంగా వైద్య సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. నగరం నడిబొడ్డున రెండు ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించినట్లాయితే అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌కు శాశ్వత భవనాన్ని నిర్మాణం చేయడానికి ఎయిమ్స్ బీబీనగర్ సిద్దంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ జూలై 26న డిప్యూటీ డైరెక్టర్ ఎయిమ్స్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెండు ఎకరాల భూమిని బీబీనగర్ ఎయిమ్స్‌కు కేటాయించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొంటాం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వరు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలను న్యాయపరంగా ఎదుర్కొంటామని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంక టేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి గ్లోబెల్స్‌ను మించి అబద్దాలతో ప్రచారం చేస్తూ లబ్ధిపొందడమే పనిగా పెట్టుకుందన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ కుటుంబం మాత్రమే పోరాం చేసిందని అసత్యపు ప్రచారాలు చేసిందన్నారు. రాహుల్ కుటుంబం, గాంధీ వారసులు కాకపోయినా రాజకీయ అవసరాల కోసం గాంధీ వారసత్వాన్ని పుణికిచ్చుకున్నారన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తన అనుచర బృందం బిజెపికి వ్యతిరేకంగా అబద్దపు ప్రచారం చేసింది. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం లేదని, అందుకు లోపాయికార ఒప్పందమే కారణంటూ కాంగ్రెస్ పార్టీ అబద్దపు ప్రచారం చేసిందన్నారు. రుణమాఫీ సగం మందికే చేశారన్నారు. రైతులకు అనేక హామిలిచ్చి అమలు చేయకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగించే కుట్ర చేస్తుందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో ఫిర్యాదు చేశామన్నారు.

# మహిళలపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండిస్తున్నాం

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మహిళలపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఫార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ప్రతిపక్ష పోషిస్తున్నారా అర్థం కావడం లేదన్నారు. మమ్మల్ని జుట్టుపట్టుకుని బూట్లతో తన్నారన్నారు. సిఐ విచారణ చేసి యూనిఫాం వేసుకున్నదొంగ పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. మాజీ మంత్రి కెటిఆర్‌ను చూస్తే మహిళలు తలదించుకుని పోతారన్నారు. మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారన్నారు. కెటిఆర్ అహంకారం ఇంకా తగ్గలేదన్నారు. మహిళా కమిషన్ కెటిఆర్‌పై సుమోటోగా తీసుకుని కేసు పెట్టాలన్నారు. అన్ని పార్టీల మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజాసమస్యల పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయాలి

### ముఖ్యమంత్రి కార్యదర్శి మానికారాజ్

**కొడంగల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి కార్యదర్శి కే.మానికా రాజ్ తెలిపారు. శనివారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కడా కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలో ప్రజల నుంచి 874 వివిధ అంశాలపై వచ్చిన ధరఖాస్తులపై శాఖల వారిగా వికారాబాద్, నారాయణపేట్ జిల్లా కలెక్టర్లు ప్రతీక్‌జైన్,స్నిక్తా పట్నాయక్‌లతో కలిసి సీఎం కార్యదర్శి మానికారాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అధికారులు రోజు వారీ కార క్రమాలను ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఉదో ్యగుల విధానంలో మార్పులు రావాలని, జిల్లా అధికా రులు వారంలో కనీసం 3 రోజులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కార్యదర్శి మానికారాజ్

ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రమాదాలు అధికంగాజరిగే ప్రాంతా లను గుర్తించి సూచిన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్‌అండ్‌బి, రవాణా, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదిలోపు విద్యుత్తు సమస్యల పరిష్కారానికి సంభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్తును అందించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్స్ నిమిత్తం వచ్చిన అర్జీలను పరిశీలించి సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**మంగళవారం గ్రీవెన్స్ యాప్‌పై శిక్షణ : ముఖ్యమంత్రి కార్యదర్శి**

మంగళవారం కడా కార్యాలయంలో గ్రీవెన్స్ రిపోర్ట్ లను తెలుసుకునేందుకు గ్రీవెన్స్ యాప్‌లో అర్జీలను ఎలా అప్లోడ్ చేయాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి కార్యదర్శి మానికా రాజ్ తెలిపారు. ఈ యాప్ ద్వారా సమస్య స్థితి గతులు, సమస్య పరిష్కారం అయ్యింది లేనిది తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. సమీక్షా సమావేశంలో వికారాబాద్, నారాయణపేట ఎస్పీలు కే.నారాయణరెడ్డి, యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ నరుల, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోని మాల, మాదిగ ప్రజాప్రతినిధులు రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు : గజ్జెల కాంతం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో ఉన్న మాల, మాదిగ ప్రజాప్రతినిధులు ఎవరూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల కాంతం అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అన్ని దళజత వర్గాలు వర్గీకరణకు కట్టుబడి ఉన్నాయన్నారు. క్రిమలేయర్‌ను అడ్డంపెట్టుకుని మోడి ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. మోడీ మాల, మాదిగల మధ్య గొడవ పెట్టాలని చూస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై క్రిమిలేయర్ విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని కిషన్‌రెడ్డి, బిజెపి నాయకులు స్పందించలేదన్నారు. మందకృష్ణ మాదిగ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిజెపికి అనుకూలంగా మాట్లాడుతున్నారన్నారు.



ఐక్యతను చాటుతున్న సమితి నాయకులు. చిత్రంలో వడ్లమూరి కృష్ణస్వరూప్ తదితరులు

# వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలి

### సెప్టెంబరు 2, 11, 16, 27న ఆందోళన కార్యక్రమాలు

### ఎస్సీ, ఎస్టీ వర్గీరణ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ 'వర్గీకరణ అంతం-దళితుల పంతం' అనే నినాదంతో ఉద్యమిస్తామని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వర్గీకరణకై ప్రయత్నం చేసినా, ఆర్డినెన్స్ తీసుకువచ్చిన పెద్ద ఎత్తును ఉద్యమిస్తామని సమితి జాతీయ ఛైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ చెప్పారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, 11వ తేదీన అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధుల నివాసాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపడతామని, 16వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని, 27న 'చలో హైదరాబాద్' పేరిట సచివాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే వర్గీకరణకు వ్యతిరేకంగా ఉత్తర భారతదేశంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిజెపి కుట్ర పూరితంగా దళితుల జీవితాలను సమాధి చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆయన ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు వెనుక బిజెపి, ఆర్ఎస్ఎస్ హస్తం ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి ఆర్డినెన్స్ తీసుకువస్తే ఆయన్ని ఇంటికి పంపుతామని, ఆర్డినెన్స్‌పై కోర్టులో సవాల్ చేస్తామని, సిఎంకు దమ్ముంటే ఆర్డినెన్స్ తీసుకురావాలని హెచ్చరించారు. సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, జాతీయ ప్రధానకార్యదర్శి వాడాల భాస్కర్, కార్యనిర్వా హక కార్యదర్శి గోలి నరేష్, రోజాలీలా, పి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల కేటాయింపు పూర్తయిన తరువాత.. వారు చేరిన కాలేజీల్లో ఇతర బ్రాంచ్‌ల్లోకి మారడానికి ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఇచ్చిన గడువు ముగిసింది. ఈ నెల 21, 22 తేదిల్లో రెండు రోజులపాటు ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. ఇంటర్నల్ స్లైడింగ్ చేసిన విద్యార్థులకి శనివారం సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం 10,300 మంది స్లైడింగ్‌కి ఆప్షన్ పెట్టుకున్నారు. వారిలో 5579 మందికి ఇతర బ్రాంచ్‌ల్లో సీట్లు కేటాయించారు. కొత్త బ్రాంచ్‌ల్లో సీట్లు పొందిన వారు.. కొత్త బ్రాంచ్‌ల్లో చేరడానికి శనివారం, ఆదివారం(ఆగస్టు 25) అవకాశం కల్పిం చారు. ఇంటర్నల్ స్లైడింగ్‌కి కన్వీనర్ కోటాలో అనుమతి ఇస్తున్నందున.. కొత్తగా కోర్సులో చేరే విద్యార్థులకి రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పిస్తున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం జారీ చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. ఎప్ సెట్-2024కి సంబంధించిన ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలోని కన్వీనర్ కోటాలో ఉన్న 86,943 సీట్లలో 75,107 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 86.39 శాతం సీట్లు భర్తీ కాగా.. మరో 11,836 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 75,107 సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 86.39 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,587 సీట్లు ఉండగా వాటిలో 57,637 సీట్లు భర్తీ కాగా.. మరో 3950 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 93.59 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 16,692 సీట్లు ఉండగా.. వాటిలో 12,672 సీట్లు భర్తీ కాగా.. మరో 4020 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 75.92 శాతం భర్తీ అయ్యాయి. ఇంజనీరింగ్‌లో కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7458 సీట్లు ఉండగా.. వాటిలో 4081 సీట్లు భర్తీ కాగా.. మరో 3377 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కోర్ కోర్సుల్లో 54.72 శాతం భర్తీ అయ్యాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1206 సీట్లు ఉండగా.. వాటిలో 717 సీట్లు భర్తీ కాగా.. మరో 489 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 59.45 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఓవరాల్‌గా రాష్ట్రంలోని 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 86,943 సీట్లకు గానూ 75,107 సీట్లు భర్తీ అయ్యాయి. మరో 11,836 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

## కన్వీనర్ కోటాలో 75,107 సీట్లు భర్తీ

### ముగిసిన ఇంటర్నల్ స్లైడింగ్

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన

# హైదరాబాద్‌లో గడువు తీరిన కర్ణాటక సర్కారు పాల పొడి అమ్మకాలు

### వ్యాపారి అరెస్టు.. భారీగా పాలపౌడర్ బస్తాలు జప్తు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పొరుగు రాష్ట్రం కర్నాటకలో క్షీర భాగ్య పథకంలో భాగంగా ప్రజలకు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన పాల పౌడర్ గడువు ము గియడంతో దానిని పెద్ద మొత్తంలో దొంగచాటుగా హైదరాబాద్‌కు తరలించి ఇక్కడ ఎక్కువ ధరకు అమ్ముతున్న ఓ వ్యాపారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 11 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే గడువు తీరిన పాల పౌడర్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర శనివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని భోలక్‌పూర్‌కు చెందిన చిట్టబోయిన దామోదర్ (46) ఓ చిరు వ్యాపారి. చిన్నాచితక వ్యాపారా లు చేసే ఇతను కొన్ని రోజుల క్రితం కర్నాటక రాష్ట్రంలో క్షీర భాగ్య పథకంలో భాగంగా పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన పాల పౌడర్‌ను పెద్ద మొత్తంలో కిలో 180 రూపాయల ధరకు షోలాపూర్‌లోని రవి అనే వ్యక్తి నుంచి కొన్నాడు. దీనిని ఇక్కడ 210 రూపాయలకు కిరాణా వ్యాపారులకు రోడ్ల పక్కన టీ బండ్లు నిర్వహించే వారి కి అమ్మసాగాడు. వాస్తవానికి ఈ పాల పౌడర్ గడువు ముగిసింది. దీనిని విక్రయిం చేందుకు వీల్లేదు. దీనిని వాడడం వల్ల వినియోగించే వారు అనారోగ్యానికి గరయ్యే ప్రమాదం వుంది. అయినా కూడా దామోదర్ ఈ విషయాన్ని దాచి తనకు తెలిసిన వారి ద్వారా గడువు ముగిసిన పాల పౌడర్‌ను అమ్ముతున్నాడు. దీనిపై బల్దియా ఫుడ్ సేఫ్టీ అధికారులు పక్కా సమాచారం సేకరించి టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి శుక్రవారం రాత్రి భోలక్‌పూర్‌లోని దామోదర్ ఇంట్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతని ఇంట్లో 3990 కిలోల లూజ్‌గా వున్న గడువు తీరిన పాల పౌడర్‌తో పాటు 1290 కిలోల కిలో ప్యాకెట్‌లో వున్న గడువు తీరిన పాల పౌడర్‌ను జప్తు చేశారు. వీటి విలువ 11 లక్షల 50 వేల రూపాయలు వుంటుంది. అరెస్టు చేసిన నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం బల్దియా సికింద్రాబాద్ సర్కిల్ విభాగానికి అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన వ్యాపారి, అతని వద్ద లభ్యమైన గడువు తీరిన కర్ణాటక సర్కారు పాల పౌడర్ బస్తాలు.

# ఎన్-కన్వెన్షన్ కూల్చేందుకు ఇన్నేళ్లు ఎందుకు పట్టింది?

### ఎంఐఎంకు భయపడి మీరాలంట్యాంక్‌పై ఆక్రమణలు తొలగించడం లేదు

### 2014లో కోర్టు ఆదేశాలు ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదు?:బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ తుమ్మిడి చెరువు వద్ద నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేందుకు ఇన్నేళ్ల సమయం ఎందుకు పట్టిందని బిజెపి ఎంపి రఘునందన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014లో కూల్చివేయాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఎందుకు కూల్చివేయలేదన్నారు. తెలం గాణ చేనేతకు నాగార్జున కోడలును ఎందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా పెట్టుకు న్నారన్నారు. ఈ కన్వెన్షన్‌పై వచ్చిన ఆదాయాన్ని హీరో నుంచి వసూలు చేయాల న్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ అప్పటి మంత్రి కెటిఆర్ ఎందుకు తొలగించలేదన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చాలని 2010లో హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 1994లో మీరాలం ట్యాంక్ అక్రమ నిర్మాణాలు తొలగించారన్నారు. ఈ రోజు మీరాలం ట్యాంక్ ఉందా అన్నారు. ఎంఐఎం కార్పొరేటర్లకు బయపడి హైడ్రా వెనక్కి తగ్గిందన్నారు. అక్కడికి సిఎం రేవంత్‌రెడ్డి వెళ్లాలన్నారు. ఆంధ్రోళ్లు అనేక కబ్జాలు చేశారని, వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇళ్లు లేవా? హరీష్‌రావు, కవిత, కెటిఆర్‌కు 111 జిఓ పరిధిలో ఆస్తులు లేవా అంటూ ప్రశ్నించారు. వాటిని ఎందుకు కాపాడుతున్నారన్నారు. ముందు ఈ ముగ్గురు ఇళ్లు కూలగొట్టాలన్నారు. జన్వాడ ఫాం కొట్టడానికి రేవంత్‌రెడ్డికి భయమెందుకు అన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి భయపడకుండా మీ జేసిబిలో మీరాలం ట్యాంక్ దగ్గరకు రావాలన్నారు. కెసిఆర్ హయాంలో జరిగిన నయీం ఎన్‌కౌంటర్, మియాపూర్ భూముల కేసు, డ్రగ్స్ కేసు ఎక్కడికిపోయింద న్నారు. అదేవిధంగా నటుడు నాగార్జున ఇచ్చిన వివరణపై స్పందిస్తూ కోర్టు ఎన్ కన్వెన్షన్ మీద స్టే ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. బరాబర్ కూలగొట్టాల్సిందే అన్నారు. కోర్టుకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ఎన్ కన్వెన్షన్ మీద గతంలో తీర్పు ఇచ్చిన జడ్జిమెంట్‌ను చూడాలన్నారు. ఏ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేసే అధికారం పంచాయతీ కార్యదర్శులు ఉందన్నారు.



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎంపి రఘునందన్‌రావు

# బిఆర్ఎస్ నేతలు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత బండ్రు శోభారాణి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు మహిళలను గౌరవించుకోవడం నేర్చుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత బండ్రు శోభారాణి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మా ప్రభుత్వం ఎప్పుడు మహిళలను గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట ఉచిత బస్సును ప్రయాణం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. ఉచిత బస్సుపై మహిళలను కించపరుస్తూ మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు చేశాడన్నారు. ఫాంహౌజ్ లీసుకున్నానని కెటిఆర్ మాట్లాడుతున్నారన్నారు. జన్వాడలో ఇంచుభూమైనా నీ కుటుంబం పేరు ఉందని తెలిస్తే అది తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఇవ్వడానికి నువ్వు సిద్ధమా అన్నారు.

# పర్యాటక అభివృద్ధికి చేయూతనివ్వండి

## కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో మంత్రి జూపల్లి కృష్ణారావు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు24:** తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి చేయూత నివ్వాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం ఢిల్లీలోని గజేంద్ర షెకావత్ క్యాంపు కార్యాలయంలో ఆయనతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. తెలంగాణలో టూరిజం అభివృద్ధికి కావాల్సిన వనరులు పుష్కలంగా ఉన్నాయని జూపల్లి తెలిపారు. పర్యాటక అభివృద్ధికి నిధులిస్తే టూరిజాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని ఆయన వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి షెకావత్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ పర్యాట కాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తున్నామని,ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లుతున్నామన్నారు. ఎకో,వాటర్ బాడీస్,టెంపుల్,హెల్త్ అండ్ వెల్నెస్ టూరిజంకు తెలంగాణ అనుకూలంగా ఉందని,దీన్ని దృష్టిలో ఉంచుకుని వార్షిక బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అవసరమని, నిధులు కేటాయించాలని గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరినట్లు మంత్రి తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నూతన పర్యాటక విధానం తీసుకువచ్చి తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి వెంట తెలంగాణ పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి షెకావత్‌ను కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రభుత్వ ఆస్తులు అక్రమించిన వారిపై చర్యలు తప్పవు:జూపల్లి:** అక్రమ కట్టడాల కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని,దాని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని ఆరోపించారు. భవిష్యత్ తరాల వారికి సంపదను కాపాడాల్సిన అవసరం ఉందని, అందుకే వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వ వ్యవస్థలు తమ పని తాము చేసుకోపో తున్నాయని,ప్రభుత్వం అధికారులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందని అన్నారు.


ధర్నా చేస్తున్న విద్యార్థులకు నచ్చచెబుతున్న పోలీసులు

# విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

## రోడ్డుపై విద్యార్థుల ధర్నా, నచ్చచెప్పిన పోలీసులు, విధుల నుంచి ఉపాధ్యాయుని తొలగింపు

**సంగారెడ్డిబ్యూరో ఆగస్టు 24,ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా, మండల కేంద్రమైన హత్నూరలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమగురుకుల పాఠశాలలో శనివారం దారుణం జరిగింది.పాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థిని,ఉపాధ్యాయుడు చితకబాదడంతో అసుపత్రిపాలయ్యాడు. 9వతరగతి చదువుతున్న బాలరాజును, ఔట్ సోర్సింగ్ విధానంపై విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గోపి శనివారం చిన్న విషయంపై చితకబాదడంతో గాయాలపాలైన బాలరాజు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి,మెరుగైన వైద్యం నిమిత్తం సంగారెడ్డి అసుపత్రికి తరలించారు. తోటి విద్యార్థిని ఆకారణంగా, చితకబాదిన ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థులు హత్నూర, జోగిపేట ప్రధానరహదారిపై ధర్నాచేయడంతో వాహనాలు నిలిచిపోయాయి.

విషయం తెలుసుకున్న హత్నూర ఎఎస్‌ఐ రాములు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని,విద్యార్థులకు నచ్చచెప్పి అందోళన విరమింపజేశారు. వివాదానికి కారణమైన ఉపాధ్యాయుడిని విధుల నుండి తొలిగిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బిక్షమయ్య ప్రభాతవార్తతో తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 4056 మంది పట్టివేత, 300 మందికి జైలు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** జంట నగరాలలో ఆగస్టు ఒకటవ తేదీ నుంచి 23వ తేదీ వరకు ట్రాఫిక్ పోలీసులు ఆయా ప్రాంతాలలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 4056 మంది మందుబాబులు అరెస్టయ్యారు. వీరిలో 300 మందికి జైలు శిక్ష పడింది. వీరిలో ఒక వ్యక్తికి పది రోజులు, 22 మందికి వారం రోజులు, 12 మందికి ఆరు రోజులు, 21 మందికి ఐదు రోజులు, 149 మందికి నాలుగురోజులు, ఇద్దరికి మూడు రోజులు, 70 మందికి రెండు రోజులు, 23 మందికి ఒక రోజు జైలు శిక్ష పడింది. ఇదే సమయంలో 19 మంది డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేశారు. వీరిలో 15 మందికి ఆరు నెలలు, ఒకరికి నాలుగు నెలలు, ఇద్దరికి మూడు నెలలు, ఒకరికి రెండు నెలలు సస్పెండ్ చేశారు. 161 మంది ద్విచక్ర వాహనదారులు 200 ఎంజి మద్యం సేవించి నట్లుగా వుంది. మందు బాబుల నుంచి రూ.76లక్షల 43వేల 700 రూపాయల జరిమానా వసూలు చేశారు. కాగా మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని ఇందుకు పది వేల రూపాయల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తారని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ తెలిపారు.

# హామీల అమల్లో వేగం పెంచాలి


## ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుక్కు సాగితే వ్యతిరేకత తప్పదు: కూనంనేని


శనివారం సిపిఐ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న నేతలు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్ని రీతిలో అమలవుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తక్షణం అర్హులైన రైతులందరికి రైతు భరోసా అందించాలని పంటల భీమా పథకం, కొత్త రేషన్ కార్డులు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్ల పెంపు లాంటి హామీలు అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 22వ తేది నుంచి మూడు రోజులుగా హన్మకొండలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాలు శనివారం ముగిశాయి. సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశాలలో సిపిఐ జాతీయ కార్యదర్శులు డా.కె.నారాయణ, సయ్యద్ అజీ జాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్, ఎన్.బాలమల్లేష్, ఐటీ నరసింహా, కలవేణి శంకర్, ఎం.బాలనరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీ సక్రమంగా కొనసాగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచుతూ చేసిన హామీ, ఆరోగ్య బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్ హామీలు కొంత వరకు అమలవుతున్నా, పేదలందరికీ రేషన్ కార్డులు లేకపోవడం పలు సాంకేతిక కారణాల నేపథ్యంలో ఈ హామి పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రధానమైన రూ.31వేల కోట్ల రునమాఫీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని ప్రకటించి మూడు విడుతలుగా 21.66 లక్షల మందికి 18,540,24 కోట్లు మాత్రమే ఇచ్చిందని, రేషన్‌కార్డు, పాస్‌బుక్కు, రెండు లక్షల మించి రుణముంటే పై మొత్తం కట్టాలనే నిబంధనలు ఇతర సాంకేతిక కారణాలతో చాలా మందికి రుణమాఫీ జరగలేదని ఆయన వివరించారు. ఈ విషయంపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనతో రైతులు సంతృప్తి చెందే పరిస్థితి లేదన్నారు. తక్షణం ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి ఎలాంటి షరతులు లేకుండా కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ త్వరితగతిన పూర్తి చేయకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందని ఆయన హెచ్చరించారు.

# ఆర్టీసి సిబ్బందికి త్వరలోనే రూ.200 కోట్లు ఇస్తాం: మంత్రి పొన్నం

## రాఖీపౌర్ణమిన ఆర్టీసికి రూ.32కోట్ల ఆదాయం: ఎండి వీసీ సజ్జన్నార్



శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డులను ప్రదానం చేస్తున్న రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ఆర్టీసి ఎండి వీసీ.సజ్జన్నార్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** త్వరలోనే ఆర్టీసి సిబ్బందికి ఆర్‌పిఎస్ బాండ్ కింద ఇవ్వాల్సిన రూ.200కోట్లను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఆర్టీసి ఎండి వీసీ.సజ్జన్నార్‌తో కలిసి ఈ అవార్డులను అందించి ప్రసంగించారు. ఆర్టీసి ఉద్యో గుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తోందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ద్వారా పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తుందన్నారు. అదే విధంగా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందని, వాటి నియామకప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందన్నారు. ఆర్టీసి ఎండి వీసీ.సజ్జన్నార్ మాట్లాడుతూ పనికి తగ్గ గుర్తింపు ఉంటేనే ఏ ఉద్యోగులైన ఉత్సాహంగా పనిచేస్తారని, ఈ విషయాన్ని ఆర్టీసి యాజమాన్యం గుర్తించి ప్రయాణీకులకు మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తూ విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన అధికారులు, సిబ్బందికి ప్రతి ఏటా 'ప్రగతిచక్రం' అవార్డులను అందిస్తున్నామన్నారు. సిబ్బంది పనితీరు ఫలితంగానే రాఖీపౌర్ణమి సందర్భంగా రికార్డుస్థాయిలో రూ.63లక్షల మందిని గమ్యస్థానాలకు సంస్థ చేర్చిందని, ఒక్కరోజులోనే రూ.32కోట్ల ఆదాయాన్ని సంస్థకు వచ్చిందని, ఈ రాఖీపౌర్ణమి ఆపరేషన్స్ గత ఆర్టీసి రికారులన్నీ తిరగరాసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు కృష్ణకాంత్, వినోద్‌కుమార్, వెంకటేశ్వరరావు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, సీపీఎం ఉమాదేవి, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జోనల్ హెడ్ అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో మరణించిన వరంగల్-2 డిపోకు చెందిన డ్రైవర్ మెరుగు సంపత్ కుటుంబ సభ్యులకు రూ.1.15కోట్ల విలువైన ప్రమాదబీమా చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన సంపత్ కుటుంబ సభ్యులకు యూనియన్ బ్యాంక్ ప్రమాదబీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# వక్ఫ్‌బోర్డు చట్టంలో మార్పులు అభ్యంతరకరం: బివి రాఘవులు

## అక్రమ కట్టడాలను కూల్చివేయాల్సిందే: తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** దేశంలో జరగనున్న రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ దుర్బుద్ధితో మత విభజనను సృష్టిస్తోందని సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు చట్టాన్ని సవరించి మార్పులు చేయాలనుకోవడం అభ్యంతరకరమన్నారు. ప్రధాని మోడీ సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాననే స్పృహ లేకుండా దూకుడుగా వ్యవహారిస్తున్నారని రాఘవులు మండిపడ్డారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం శుక్రవారం జరగగా శనివారం పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు జరిగాయి. వాటిలో తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్యతో కలిసి బీవీ రాఘవులు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఒక మతంలో ఇంకో మతస్తులు ఉండొద్దంటూ బీజేపీ నేతలు చెబుతారని.. కానీ వక్ఫ్‌బోర్డులో మాత్రం ఇతర మత స్తులను చేర్చి నియంత్రిం చాలని చెబుతున్నారని రాఘవులు అన్నారు. ఇటువంటి ద్వంద్వ ప్రమాణాలేంటనీ బీజేపీని ప్రశ్నించారు. హర్యానా, జమ్ము కాశ్మీర్, మహా రాష్ట్ర, జార్ఖండ్ లో ఎన్నికలు జరుగుతున్నా యని, దుర్బుద్ధితో మత విభజనను సృష్టించి ఓట్లు పొందాలని బీజేపీ చూస్తోందని బీవీ రాఘవులు విమర్శించారు. భూ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసు కోవద్దని అఖిలపక్షాన్ని పిలవాలని తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణ మాఫీని ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమికి ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సోమవారం నాడు జరగనున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా అబిడ్స్‌లోని ప్రసిద్ధ శ్రీకృష్ణ ఇస్కాన్ దేవాలయం వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. గన్‌ఫౌండ్రి నుంచి తిలక్ రోడ్ వైపు వచ్చే వాహనాలను నాంపల్లి వైపు అనుమతించరు. వీటిని అబిడ్స్, ఎంజె మార్కెట్ వైపు మళ్లిస్తారు. ఎంజె మార్కెట్ నుంచి అబిడ్స్ వచ్చే వాహనాలను నాంపల్లి వైపు మళ్లిస్తారు. నాంపల్లి నుంచి అబిడ్స్ మీదుగా కోఠి వైపు వచ్చే వాహనాలను యధాతథంగా అనుమతిస్తారు. బిజెపి కార్యాల యం వద్ద గల చిన్న మార్గం నుంచి ఓల్డ్ కలెక్టరేట్ కార్యాలయం వరకు గల రహదారిని మూసివేస్తారు. ఇదే సమయంలో ఓల్డ్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి బిజెపి కార్యాలయం వైపు కూడా మూసివేస్తారు. ఆంక్షల సమయంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ కోరారు. ఆంక్షల సమయంలో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటే 9010203626 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. కాగా కృష్ణాష్టమి సందర్భంగా ఆంక్షల సమయంలో అబిడ్స్ సర్కిల్, ఓల్డ్ హైదరాబాద్ కలెక్టరేట్, చిరాగ్ అలీ లేన్, నాంపల్లి స్టేషన్ రోడ్ మార్గాలలో ట్రాఫిక్ రద్దీ వుంటుందని విశ్వప్రసాద్ తెలిపారు. కాగా ఇస్కాన్ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలకు వచ్చే భక్తుల కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, వసంత్ విహార్, అబిడ్స్ జిపిఓ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

# సౌదీ ఎడారిలో కరీంనగర్ వాసి మృతి


షహబాజ్ ఖాన్ (ఫైల్)

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సౌదీ అరేబియా ఎడారిలో తప్పిపోయిన తెలంగాణ యువకుడు మహ్మద్ షహబాజ్ ఖాన్ దయనీయస్థితిలో మరణించాడు. కరీంనగర్‌కు చెందిన మహమ్మద్ షహబాజ్ ఖాన్(27) బతుకుదెరువు కోసం మూడేళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లాడు. అల్ హసా ప్రాంతంలోని ఒక టెలికం కంపెనీలో సెల్ ఫోన్ టవర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. తన డ్యూటీలో భాగంగా నాలుగు రోజుల క్రితం తన సహోద్యోగి అయిన సూడాన్ వాసితో కలిసి, మరో స్నేహితుడుని కలిసేందుకు సౌదీలోని ఓ ప్రాంతానికి వెళ్లాడు. వారు వెళుతున్న క్రమంలో జీపీఎస్ పనిచేయకపోవడంతో వారిద్దరూ దారి తప్పిపోయారు. వారు వెళ్లాల్సిన గమ్యస్థానానికి కాకుండా రుబా అల్ ఖలీ అనే ఎడారిలో చిక్కుకున్నారు. దారితప్పి వెళ్లగా అక్కడ వారి వాహనంలో పెట్రోల్ అయిపోయింది. ఈ విషయాన్ని ఇతరులకు తెలియజేసే లోపే వారి సెల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ కావడం వారి ఇద్దరి మరణానికి కారణమాయ్యాయి. సర్వీస్ కోసం వెళ్లిన ఇద్దరు ఉద్యో గులు కనిపించకుండా వెళ్లారని యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టి, చివరకు ఎడారిలో విగతజీవులుగా ఉన్న వారిద్దరినీ గుర్తించారు. వారి మరణవార్తను కుటుంబ సభ్యులకు చెప్పగా వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# గిరిజన ప్రాంతాల్లో సివిల్ సూట్ల విచారణ ఐటిడిఎకు లేదు

## హైకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాల్లో సివిల్ సూట్లను విచారించే అధికారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)కు లేదని హైకోర్టు కీలక తీర్పు వెలవరించింది. ఏజెన్సీ చట్ట నిబంధనల ప్రకారం సివిల్ సూట్లపై విచారణ జరిపే అధికారం సంబంధిత జిల్లా కలెక్టర్లకు మాత్రమే ఉందని స్పష్టం చేసింది. అయితే ఈ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఏజెంట్లుగా ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్లు (పీఓ)లకు కట్టబెట్టడం చెల్లదని తేల్చిచెప్పింది. ఇదే సమయంలో 2002లో ఉట్నూరు ఐటిడిఎ పీఓకు సివిల్ సూట్లను విచారించే అధికారాన్ని అప్పగిస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టరు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. అంతేకాకుండా రాష్ట్రంలోని ఐటిడిఎ పీఓల వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ సూట్లను కలెక్టర్లకు బదిలీ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. కాగా ఒక సివిల్ వివాదంలో డాక్యుమెంట్లను పరిశీలించే విషయమై ఉట్నూరు ఐటిడిఎ పీఓ ఉత్తర్వులు జారీ చేయడంతపై హస్నాపూర్‌కు చెందిన ఒకరు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ శరత్ ఈ ఆదేశాలు జారీ చేశారు.

# సింగరేణి వ్యాప్తంగా 13.30 లక్షల మొక్కలు నాటే లక్ష్యం: సిఎండి బలరాం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 13.30 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా కలిగి ఉన్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం వెల్లడించారు. ఇందులో భాగంగా సింగరేణి పరిధిలోని కొత్తగూడెంలోని సంస్థ అధికారిక బంగ్లా ఏరియాలో బలరాం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి కాలరీస్ పరిధిలో 664 హెక్టార్లలో మొక్కలు నాటుతున్నట్లు వివరించారు. ప్రధానంగా ఓపెన్ కాస్ట్ డంప్ యార్డులు, మైనింగ్ జరుగుతున్న పరిసర ప్రాంతాలతో పాటు, కార్మిక వాడల్లో మొక్కలు నాటుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ తాను స్వయంగా 40 ఎకరాల్లో 18,291 మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు.

# సోమశిల, సంగమేశ్వర ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ వేగం పెంచండి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి జూపల్లి కృష్ణారావు

## సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు ప్రారంభయ్యేలా చూస్తానన్న గడ్కరీ హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు24:** కృష్ణా నదిపై సోమశిల(తెలంగాణ)- సంగమేశ్వర(ఆంధ్రప్రదేశ్) మధ్య డబుల్ డెక్కర్ కేబుల్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలని కేంద్ర రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని వివిధ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణా నదిపై రూ.1082.56 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఐకానిక్ తీగల వంతెన నిర్మాణ ప్రక్రియ వివిధ కారణాల వల్ల గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉందని, నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీని కోరారు. ఈ వంతెన నిర్మాణంతో తెలుగు రాష్ట్రాలలో పర్యావరణ,దేవాలయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు మరింత సులువైన మార్గం ఏర్పడటంతో పాటు తెలంగాణ నుంచి తిరుపతికి కనీసం 70-80 కిలోమీటర్ల మేర దూరం తగ్గే అవకాశం ఉందని,గంటన్నర ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని,అంతేకాకుండా ప్రయాణికులు పడవ ప్రమాదాల భారిన పడకుండా సురక్షిత ప్రయాణానికి దోహదపడుతుందని వివరించారు. చుట్టూ విశాలమైన శ్రీశైలం జలాశయం, నల్లమల అడవి,ఎత్తయిన పర్వతాల మధ్య నిర్మించే ఈ వంతెన తెలంగాణ వైపున సంగమేశ్వర ఆలయాన్ని చూడటానికి ఇదో కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు పనులు త్వరిగతిన ప్రారంభమయ్యేలా చూడాలని గడ్కరీకి విన్నవించారు. దీనిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అవసరమైన ప్రక్రియలన్నింటినీ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామినిచ్చినట్లు చెప్పారు. మరోవైపు అలంపూర్ 'ఎక్స్' రోడ్(ఎన్‌హెచ్-44) నుంచి నల్లగొండ (ఎన్‌హెచ్-565)వరకు 203.5 కి.మీ. రోడ్డు అలంపూర్, జట్రోల్, పెంట్లవెల్లి, కొల్లాపూర్,లింగాల్, అచ్చంపేట, హాజీపూర్,డిండీ,దేవరకొండ- మల్లేపల్లి మార్గం ద్వారా కృష్ణా నది మీద 1.5 కి.మీ. ప్రధాన వంతెనను కలిగి ఉండే రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని గడ్కరీని కోరారు.

ఈ రహదారి నిర్మాణం వల్ల పరిశ్రమలు, వ్యవసాయ వృద్ధి-మార్కెటింగ్ సులభతరం అవుతుందని,రాకపోకలు మెరుగుపడి దూరం భారం తగ్గడంతో పాటు వైద్యం సౌకర్యాలు మరింత చేరువుతాయని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత గిరిజనులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. వీటన్నింటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని గడ్కరీకి సాను కూలంగా స్పందించారు.

# కేంద్రం తెస్తున్న వక్ఫ్ బోర్డు చట్ట సవరణ అంశంపై సిఎం రేవంత్‌రెడ్డితో అసదుద్దీన్ ఓవైసి సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 24:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి శనివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. సిఎంను కలిసిన సందర్భంగా వక్ఫ్‌బోర్డు అంశంపై చర్చించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు చట్టాన్ని సవరించి మార్పులు చేయాలనుకుంటోంది, ఈ క్రమంలో ముఖ్యమంత్రితో మజ్లీస్ అధినేత సమావేశమయ్యారు. సిఎంను కలిసిన వారిలో అసదుద్దీన్‌తో పాటు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డుప్రెసిడెంట్ ఖలీద్ సైఫుల్లా రెహ్మానీ ఉన్నారు.

# జెన్కో పరిధిలో కేడర్ స్ట్రెంత్ తేల్చేందుకు కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు24:** జెన్కో పరిధిలో భద్రాద్రి,యాదాద్రి థర్మల్ ప్లాంట్లలో ఆపరేషన్స్,మెయింటనెన్స్ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న కేడర్ స్ట్రెంత్‌ను తేల్చేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు జెన్కో సిఎండీ రోనాల్డ్ రోస్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 8 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో డైరెక్టర్లు సచ్చిదానందం, బి.లక్ష్మయ్య, ఎ.అజయ్, వెంకటరాజం, నర్సింగరావు, జగత్‌రెడ్డి,చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్‌రావు ఉన్నారు. కాగా,కన్వీనర్‌గా జెన్కో సిజీఎం రాజేంద్రప్రసాద్ కమిటీలో ఉన్నారు. వారం రోజుల్లోగా కేడర్ స్ట్రెంత్ తేల్చి నివేదిక అందించాలని సిఎండి ఆదేశించారు.

# రుణ మాఫీ 2 రూపాయలే

## సిఎం మెసేజ్ చూసి అవాక్కయిన రైతు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బ్యాంకుల రుణ మాఫీ జాబితలో తన పేరు ఉండడంతో ఒక రైతు ప్రభుత్వం తన రుణాన్ని మాఫీ చేసిందంటూ ఉబ్బితబ్బిబ్బయారు. అయితే ఆ ఆనందం ఎంతో సేపు నిలవ లేదు. అతనికి కేవలం 2 రూపాయలు మాత్రమే రుణ మాఫీ జరిగినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరుతో వచ్చిన మెసెజ్ చూసి అవాక్కయారు. అసలు విషయం తెలుసుకుంటే ఖమ్మం జిల్లా చింతకాని మండలం పరిధిలో గల నాగుల వంచ గ్రామానికి చెందిన అంబటి రాజేశ్ అనే రైతు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో 2022లో 1.10లక్షల రూపా యల మేర అప్పు తీసుకున్నారు. ఏడాది తర్వాత 2023 సంవత్సరం అక్టోబరులో నిర్ణీత గడువు (డ్యూ డేట్) లోపుగా అప్పులు చేసి సొసైటీ అధికారులకు ఇచ్చిన మాట ప్రకా రం అనుకున్న సమయానికి ఆ రుణాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాడు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తర్వాత రుణ మాఫీ అమలు ప్రకటన చేయగానే తాను కట్టిన సొమ్ము తిరిగి వెనక్కి వస్తాయని ఆ రైతు సంతోషం వ్యక్తం చేశాడు, ఈ క్రమంలో రుణ మాఫీ జాబితాలో తన పేరు ఉండడంతో తెచ్చిన అప్పును తీర్చి వేయవచ్చన్నే ఉద్దేశ్యాన్ని తోటి రైతులతో పం చుకున్నారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం 2023 డిసెంబరు 9వ తేదీ నాటికి ఉన్న అప్పులను మాత్రమే మాఫీ చేశారు. ఈ నేపథ్యంలో రైతు రాజేశ్ రుణ ఖాతాలో కేవలం 2 రూపాయలను మాత్రమే అప్పుగా చూపించడంతో ఆ మేరకు మాత్రమే రుణ మాఫీ చేశారు. రాజేశ్ రుణ ఖాతాలో 2 రూపాయలు ఉన్న అప్పును మాఫీ చేస్తున్నట్లు ఆయన ఫోన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరుతో సమాచారం రావడంతో ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు, మాట పోతుం దనే ఉద్దే శ్యంతో అప్పు చేసి రుణాన్ని సకాలంలో తీర్చడమే నేను చేసిన తప్పా అని ఆయన వాపోయారు.

# నితిన్ బ్యానర్‌లో మరో క్రేజ్ ప్రాజెక్ట్ మూవీ



హీరో నితిన్ హోమ్ బ్యానర్ శ్రేష్ట్ మూవీస్ అప్పుడప్పుడు కొన్ని నిర్ణయాలతో హాట్‌టాపిక్‌గా మారుతూ ఉంటుంది. నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అక్క నిఖిత్ రెడ్డి సినిమాలని నిర్మించడంతో పాటు ఇతర మూవీస్‌ని డిస్ట్రిబ్యూట్ చేస్తూ ఉంటారు. శ్రేష్ట్ మూవీస్‌కి తెలుగు రాష్ట్రాలలో డిస్ట్రిబ్యూషన్ కంపెనీగా మంచి పేరుంది. గతంలో యూనివర్సల్ యాక్టర్ కమల్ హాసన్ విక్రమ్ సినిమా తెలుగు రాష్ట్రాల థియాట్రికల్_ట్స్‌ని శ్రేష్ట్ మూవీస్ సొంతం చేసుకుంది. ఈ సినిమా వారికి మంచి లాభాలు తెచ్చిపెట్టింది. అడ్వటైజ్‌మెంట్ ఆల్‌సో రీడ్ – సామ్ ఏంటీ ఇలా మారిపోయింది? ఏం జరుగుతోంది? ఇప్పుడు మరో తమిళ్ మూవీ తెలుగు రాష్ట్రాల థియాట్రికల్ రైట్స్‌ని శ్రేష్ట్ మూవీస్ సొంతం చేసుకుంది. శివకార్తికేయన్ హీరోగా రాజ్‌కుమార్ పెరిస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ అమరన్ ఈ మూవీలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా రిలీజ్ కాబోతోంది. ఈ మూవీని రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటెర్నేషనల్, సోనీ పిక్చర్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. రాజ్‌కమల్ బ్యానర్ కమల్‌హసన్ దనే సంగతి అందరికీ తెలిసిందే. విక్రమ్ సినిమాతో శ్రేష్ట్ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డికి మంచి అనుబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అమరన్ సినిమా తెలుగు స్టేట్స్ థియాట్రికల్ రైట్స్‌ని ఫ్యాన్సీ ధరకి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈమూవీ రైట్స్‌ని శ్రేష్ట్ మూవీస్ దక్కించుకుందని తాజాగా వీడియో రిలీజ్ చేసి కన్ఫర్మ్ చేశారు.

# 'ఆయ్' మంచి పేరు తీసుకొచ్చింది

సంగీత దర్శకుడిగా అన్ని జోనర్ సినిమాలు చేయాలని వుంది. చిన్నప్పటి నుంచి కమర్షియల్ సినిమాలుచూస్తూ పెరిగాను. కమర్షియల్ సినిమాలకు సంగీతం అందించాలనేది నా కోరిక. సంగీతాన్ని ట్రెండీగా.. కమర్షియల్‌గా చేయడానికి ప్రయత్నిస్తాను. ఇటీవల విడుదలై 'ఆయ్' సినిమా నాకు సంగీత దర్శకిగా మంచి పేరును తీసుకొచ్చింది అన్నారు. సంగీత దర్శకుడు అజయ్ అరసాడ. ఇటీవల విడుదలైన ఆయ్ చిత్రానికి మూడు పాటలు, నేపథ్యసంగీతం అందించాడు ఈ యువ సంగీత దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూ ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా విజయపథంలోకి దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా అజయ్ అరసాడతో జరిపిన ఇంటర్వ్యూ ఇది.

**సంగీతంలో నేను ఎక్కడ శిక్షణ పొందారు?** సంగీతంలో నేను ఎక్కడ శిక్షణ పొందలేదు. మాది సంగీత నేపథ్యం వున్న కుటుంబం కావడంతో సొంతంగా నేర్చుకున్నాను. చిన్నప్పటి నుంచి గిటార్‌ప్లే చేసేవాడిని, మొదట్లో షార్ట్‌ఫిల్మ్స్‌కు సంగీతం అందించేవాడిని మరో వైపు టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా జాబ్ చేసేవాడిని 2014లో 'జగన్నాటకం' అనే సినిమాతో సంగీత దర్శకుడిగా పరిచయం అయ్యాను. ఇక 2018లో జాబ్ వదిలేసి పూర్తిగా దృష్టి సినిమాలపై పెట్టాను. ఆ తరువాత కిరాక్, నేడు విడుదల, క్షీరసాగర మదనం, శ్రీరంగనీతులు, మిస్సింగ్ చిత్రాలకు సంగీత దర్శకుడిగా చేశాను. తాజాగాఆయ్ సినిమాలో మూడుపాటలకు సంగీతంతో పాటు నేపథ్య సంగీతం అందించాను.

**ఆయ్ సినిమా మీకు ఎలాంటి పేరు తీసుకొచ్చింది?** ఆయ్ సినిమాలో మూడు పాటలు నేపథ్య సంగీతంచేశాను. ఆయ్ అనేది లెటెస్ట్ సక్సెస్, సినిమా పరంగా చాలా మంచి పేరు వచ్చింది. ఐటెమ్ సాంగ్, ప్రీక్లైమాక్స్ సాంగ్ వచ్చింది. టైటిల్ సాంగ్‌కు సంగీతం అందించాను. పాటలతో పాటు నేపథ్య సంగీతం కూడా బాగా చేశావనే పేరు వచ్చింది. ఆయ్ సినిమా వల్ల నాకు ఎక్కువ ఎక్స్‌పోజర్ వచ్చింది. పతాక సన్నివేశాల బీజీఎమ్‌కు కూడా ఎక్కువ అప్లాజ్ వస్తుంది.

**ఆయ్ చిత్రానికి మీ రందుకున్న బెస్ట్ కాంప్లిమెంట్?** నిర్మాత బన్నీవాస్ నీ నేపథ్య సంగీతం వల్ల అందరూ సినిమా చూసే విధానం మారిపోయింది. పతాక సన్నివేశాల్లో నేపథ్య సంగీతం చాలా ప్లస్ అయింది అన్నారు.

**సంగీత దర్శకుడిగా మీ ప్లస్ ఏమిటని అనుకుంటున్నారు?** సాంగ్స్ అండ్ బ్యాక్‌గ్రాండ్ స్కోర్ పూర్తిగా అంకిత భావంతో ఇంకా మంచి అవుట్‌పుట్ ఇస్తారనే నమ్మకం వుంది. ఇక నాకు నేపథ్య సంగీతం నాకు ఆసక్తి. నా శక్తి కూడా అదే. సేవ్ ద టైగర్స్‌కు నేపథ్య సంగీతం ఒక పాట చేశాను. మొదటి సీజన్ గురించి ఎవరూ మాట్లాడలేదు. రెండో పార్ట్‌లో నేపథ్యసంగీతం వల్ల ఎమో షన్స్ బాగా క్యారీ అయింది. కామెడీ సినిమాలకు నేపథ్య సంగీతం అందించడం మంచి సంతృప్తి వస్తుంది.

**మీకు ఏ జోనర్ సినిమాలకు సంగీతం అందించాలని వుంది?** నాకు అన్ని జోనర్‌లు చేయా లని వుంది. చిన్నప్పటి నుండి కమర్షియల్ సినిమాలు చూసి చూసి నా బ్లడ్‌లో ఆ సినిమా మమేకం అయింది. కమర్షియల్ సినిమాలకు సంగీతం అందించడం నాకు చాలా ఇంట్రెస్ట్ కమర్షియల్ సినిమాలు చేయడ నా టార్గెట్, కమర్షియల్ సినిమాలకు ట్రెండీగా మ్యూజిక్ ఎలా చేయాలనేది రకరకాలుగా ఆలోచిస్తాను. నా బీజీఎమ్‌ను హమ్ చేసుకుంటే ఆ బీజీఎమ్ హిట్ అనేది నా నమ్మకం. కామెడీ కూడా కమర్షియల్ జోనర్‌లోనే ఉంటుంది. మన మైండ్‌లో వున్న ఎమోషన్‌ను సంగీతంగా మలచడం పెద్ద టాస్క్. దానికి ప్రాక్టికల్ ఇంప్లిమెంట్ అనేది ముఖ్యం. ఈ విషయంలో నేను పర్‌ఫెక్ట్‌గా వుంటా. ఇంకా కామెడీలో డీట్యూన్స్ కూడాను బాగా చేస్తానని అందరూ అంటుంటారు.




# 'కన్నప్ప' అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతోన్న సంగతి తెలిసిందే. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ ఇస్తూ సినిమా మీద అంచనాలు పెంచేస్తూనే ఉన్నారు. సినిమాలోని కీలక పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ బజ్ క్రియేట్ చేస్తున్నారు. కృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆగస్టు 26న స్పెషల్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్ విడుదల కానుంది. ముఖ్యపాత్రలో నటిస్తున్న అవ్రామ్ ఈ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేస్తున్నాడు. మంచువారి మూడు తరాలు ఇందులో కనిపించబోతున్నాయి. మోహన్ బాబు, విష్ణుమంచు, అవ్రామ్ మంచు కలయికతో ఈ చిత్రం స్పెషల్ కానుంది. అవ్రామ్ పాత్ర, సినిమాలో లుక్ ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే మరో 3 రోజులు ఆగాలి. విష్ణుమంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి అద్భుతమైన స్పందన రావడంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.



# సిల్వర్ స్క్రీన్‌పై సమంత



స్టార్ హీరోయిన్ సమంత.. ఈమధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారినపడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమె మళ్లీ సిల్వర్ స్క్రీన్ చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడు పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్‌పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపు తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆడ్వటైజ్‌మెంట్ ఆల్ సో రీడ్ – స్పిరిట్.. సందీప్ ప్లాన్ ఎలా ఉండబోతోంది? అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటి కప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంది. హెల్త్‌కు సంబంధిం చిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి పికిల్ బాల్ లీగ్‌లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీషర్ట్ కాస్త ఫిట్‌గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటి జన్లు కామెంట్స్ పెట్టారు.

# కిరణ్ అబ్బవరం, రహస్యగోరక్ వివాహం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్యగోరక్ వివాహం కర్ణాటకలోని కూర్గ్‌లో ఘనంగా జరిగింది. కూర్గ్‌లోని ఓ రిసార్ట్ లో కుటుంబ సభ్యులు, సన్నిహితులైన మిత్రుల సమక్షంలో వీరి వివాహ వేడుకలు జరిగాయి. కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ వివాహ వేడుకలు ఫొటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. సినీప్రియులు, చిత్ర పరిశ్రమకు చెందిన మిత్రులు ఈ కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు చేస్తున్నారు. రాజా వారు రాణిగారు సినిమాలో కలిసి నటించిన కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ .. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే పరస్పరం ఇష్టపడ్డారు. ఇప్పుడు పెద్దలఅంగీకారంతో వైవాహిక బంధంలోకి అడుగు పెట్టారు. కిరణ్ అబ్బవరం ప్రస్తుతంభారీ పీరియాడిక్ థ్రిల్లర్‌మూవీ 'క'లో నటిస్తున్నారు. ఈత్వరలోనే ఈ సినిమా పాన్ ఇండియా రిలీజ్‌కు రెడీ అవుతోంది.






# 'సీతారాం సిత్రాలు' ట్రైలర్ లాంచ్

లక్ష్మణ మూర్తి రతన, భ్రమరాంబిక తూటిక ప్రధానపాత్రల్లో రైజింగ్ హ్యాండ్స్ ప్రొడక్షన్స్ పి.పార్థ సారథి, డి.నాగేంద్ర రెడ్డి, కష్ణ చంద్ర విజయబట్టు నిర్మాతలుగా డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న సినిమా సీతారాం సిత్రాలు. ఈ సినిమా గ్రాండ్ ట్రైలర్ లాంచ్ నేడు ఆకష్ జగన్నాథ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సినిమా ఈ నెల 30న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు సినిమా నచ్చితే తమ భుజాల పైన వేసుకుని ముందుకు తీసుకెళ్తారు. ప్రతి ఇండస్ట్రీ కూడా మన తెలుగు ప్రేక్షకుల వైపే చూస్తుంది. సినిమా బాగుంటే పెద్ద విజయాన్ని అందిస్తారు. ఈ సినిమా కూడా అందరూ చూసి ఆదరించి పెద్ద విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, సీతారాం సిత్రాలులో పనిచేసిన ప్రతి ఒక్కరు ఇది తమ సొంత సినిమా లాగా కష్టపడి పని చేశారు. ఈ సినిమా డిజిటల్‌గా ట్రైలర్ లాంచ్ చేసిన డైరెక్టర్ మారుతికి, రెండు పాటల్ని విడుదల చేసిన హీరో విశ్వక్సేన్‌కి, హీరో సందీప్ కిషన్‌కి కృతజ్ఞతలు. చిన్న సినిమా అయిన సపోర్ట్ ఇస్తున్న హీరో కార్తికేయకి కృతజ్ఞతలు. ట్రైలర్ లాంచ్ చేసి మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న ఆకాష్ జగన్నాథ్‌కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ప్రేక్షులుఅందరూ ఈ చిన్న సినిమాని ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ భ్రమరాంబిక మాట్లాడుతూ, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేసిన ఆకాష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం మేం అంత ఎంతో ఇష్టపడి కష్టపడి చేసాం. ప్రేక్షకులు కూడా ఈ సినిమాను చూసి మంచి సక్సెస్ చేయాలని మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాము అన్నాము. డైరెక్టర్ డి.నాగశశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఎంతో సపోర్ట్ చేస్తూ ఉన్న డైరెక్టర్ మారుతికి, హీరో విశ్వక్సేన్‌కి, హీరో సందీప్ కిషన్‌కి, హీరో కార్తికేయకి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చి సపోర్ట్ చేస్తున్న ఆకాష్ జగన్నాథ్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా 2019 కోవిడ్ వచ్చిన తర్వాత మెంట్ స్ట్రెస్‌కి జనాలు ఎక్కువ గురవుతున్నారు. ఆ కోవిడ్ టైంలో ఎక్కువ స్ట్రెస్ రిలీఫ్‌ఇచ్చింది సినిమాలే. నేనుఎక్కువ చూసిన జంధ్యాల, ఈవీవీసత్యనారాయణ, రేలంగి గార్ల సినిమాలు ఎక్కువ చూశాను. మా ఈ సీతారాం సిత్రాలు సినిమా కూడా అలాంటి స్ట్రెస్ రిలీఫ్ సినిమా అవుతుంది. ఖచ్చితంగా ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుంది అని నమ్ము తున్నాను అన్నారు. హీరో లక్ష్మణ మూర్తి తన మాట్లాడుతూ, గుడికి వెళితే ప్రశాంతంగా ఎలా ఉంటుందో ఈ సినిమా చూస్తే అంతే ప్రశాంతంగా ఉంటుంది. ఈ సినిమా మొత్తం కొత్త వాళ్లం కలిసిచేసాం. మమ్మల్ని నమ్మి సినిమా చేసిన మా ప్రొడ్యూసర్లకి కృతజ్ఞతలు. దర్శకుడు శశిధర్ చెప్పిన కథ చాలా బావుంది. ప్రేక్షకులందరూ ఈ సినిమాని చూసి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. నటీనటులు: లక్ష్మణ మూర్తి రతన, భ్రమరాంబికతూటిక, కిషోర్ ధాత్రక్, ఆకేళ్ల రాఘవేంద్ర, సందీప్ వారణాసి ఢిల్లీ రాజేశ్వరి, కృష్ణ మూర్తి వంజారి. సాంకేతిక నిపుణులు: బ్యానర్: రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్, నిర్మాతలు: పార్థసారధి, డి. నాగేందర్ రెడ్డి, కృష్ణ చంద్ర విజయ బట్టు, కెమెరామెన్: అరుణ్‌కుమార్, పర్వతనేని మ్యూజిక్: రుద్ర కిరణ్, బిజిఎమ్: శిరీష్ సత్యవోలు, ఎడిటర్: ప్రణీత్‌కుమార్, సౌండ్ డిజైన్: సాయిమనిందర్ రెడ్డి, లిరిక్స్: శేఖర్ రాజు విజయభట్టు. రచన, దర్శకత్వం: డి. నాగ శశిధర్‌రెడ్డి, డిజిటల్ మీడియా: వారియ్ మీడియా, పిఆర్ఓ: మధు విఆర్ తదితరులు.



# 'మట్కా' షెడ్యూల్ షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ 'మట్కా'తో పాన్ ఇండియాలో అడుగుపెడుతున్నారు. కరుణకుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. వరుణ్‌తేజ్ డిఫరెంట్ లుక్స్‌లో ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా కాకినాడలో షూటింగ్ జరుపుకుంటుంది. ఈ ముఖ్యమైన షెడ్యూల్‌లో, టీమ్ టాకీపార్ట్, ప్రముఖ తారాగణంతో కూడిన యాక్షన్‌పార్ట్‌ను చిత్రీకరిస్తోంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో వరుణ్‌తేజ్ చేతిలో తుపాకీతో కాకినాడ ఓడరేవులో క్రూయిజ్ షిప్ ముందు నిలబడి కనిపించారు. పిరియాడికల్ బ్యాక్‌డ్రాప్ సాగే ఈ సినిమాలో వరుణ్‌తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. మీనాక్షిచౌదరి, నోరాఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ.కిషోర్‌కుమార్ డీవోపీ పని చేస్తుండగా, కార్తీక్ శ్రీనివాస్ ఆర్‌ఎడిటర్. తారాగణం: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర, సలోని, అజయ్‌ఘోష్, కన్నడకిషోర్, రవీంద్ర విజయ్, పి.రవిశంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల రజనీ తాళ్లూరి బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్, ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్, సంగీతం: జి.వి. ప్రకాష్‌కుమార్, డీవోపీ: ఎకిషోర్‌కుమార్, ఎడిటర్: కార్తీకశ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: కిరణ్ కుమార్ మన్నె, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పీఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



# అందం.. పర్యావరణహితం !



ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్లాస్టిక్..ప్లాస్టిక్. నీళ్ల బాటిల్ దగ్గర నుంచి తినే ప్లేట్స్ వరకూ ఏదో ఒకసారి ప్లాస్టిక్ వస్తువుల్ని వాడాల్సి ఉంటూనే ఉంటుంది. దీనివల్ల సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మన శరీరంలోకి చొచ్చుకెళ్లి చేసే నష్టమూ ఎక్కువే.కాబట్టే, ఇప్పుడు ఎక్కువమంది పర్యావరణహిత ఉత్పత్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం ఇంట్లో మంచాలూ, కుర్చీలే కాదు వంటగదిలో వాడే వస్తువులు కూడా సాధ్యమైనంత వరకూ చెక్కవీ ఉండేలా చూసుకుంటున్నారు. అందుకోసం ఎగ్, స్పూన్ల, హోల్డర్లూ, స్టాండ్లూ, టేబుల్ కోస్టర్లూ,







ప్లేట్లు వంటి ఎన్నో రకాలు ఆన్‌లైన్లో అందుబాటులో ఉంటున్నాయి. మిగతా లోహాల్లా ఇవి తుప్పు పడతాయనో, హానికారక మెటీరియల్లతో తయారుచేశారన్న భయమో ఉండదు. వీటిని కిచెన్‌లో సర్దితే చూడ్డానికి అందంగా ఉండడంతోపాటు పర్యావరణహితమైన వస్తువులను వాడుతున్నామన్న సంతృప్తీ ఉంటుంది. ఆరోగ్యానికీ మేలు! □

# పేద మహిళల అభివృద్ధే లక్ష్యంగా..



**భుయ్‌రా.. హిమాచల్ ప్రదేశ్ సిర్మౌర్ జిల్లాలోని మారుమూల కొండ ప్రాంతమిది! ఇక్కడికి వెళ్లాలంటే కాలి నడకన కొండ లెక్కాల్సిందే.. ఎందుకంటే ఈ గ్రామానికి రోడ్డు మార్గం లేదు. ఇక రాత్రయితే వీధులన్నీ చిమ్మచీకట్లు కమ్ముకుంటాయి. కారణం.. వీధిదీపాలు లేకపోవడమే! సాధారణంగా ఇలాంటి చోట నివసించే మహిళలు పురుసాధిపత్యం, అంక్షల వలయంలో చిక్కొని గడప దాటకపోవడం చూస్తుంటాం. కానీ ఈ గ్రామంలో ప్రతి మహిళా వీటన్నింటినీ జయించి ఆర్థిక స్వావలంబన సాధించింది.**

పనిచేస్తూ నాలుగు రాళ్లు వెనకేసుకుంటోంది. తాను చదువు కోకపోయినా తన పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తోంది. దీని వెనుక బ్రిటన్ మహిళ లిన్నెట్ ముస్రాన్ కృషి దాగుంది. ఆమె ప్రారంభించిన జామ్స్ తయారీ వ్యాపారమే ఇప్పుడీ మహిళలకు ప్రధాన ఆర్థిక వనరుగా మారింది. ఇదంతా తెలుసుకున్న ప్రముఖ సినీ దర్శక-నిర్మాత షాలినీ వార్ష్‌వాల్ ఈ మహిళల కథను 'అవుట్ ఆఫ్ ఎ జామ్' పేరుతో డాక్యుమెంటరీగా తెరకెక్కించారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై. ప్రేక్షకుల మెప్పు పొందిన ఈ డాక్యుమెంటరీ.. ఈ నేపథ్యంలో ఈ మహిళల స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం.

లిన్నెట్ యూకెలోని సొమర్‌సెట్‌లో పెరిగింది. స్కాట్లాండ్‌లో చదువుకునే సమయంలోనే వినయ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుందామె. అయితే ఆమె భర్త భారత మూలాలున్న వ్యక్తి. ఈ క్రమంలోనే ఓసారి తన భర్తతో కలిసి హిమాచల్ ప్రదేశ్‌లోని భుయ్‌రాలో ఉన్న తన భర్త మేనమామ ఇంటికొచ్చింది లిన్నెట్. అవడానికి మారుమూల గ్రామమే అయినా. కనీస సౌకర్యాలు లేకపోయినా.. అక్కడి ప్రకృతి అందాలకు ముగ్ధురాలైందామె. ఈ మక్కువే ఆమెకు ఇక్కడ స్థిరపడేలా ప్రేరేపించింది.

**జెల్లీస్‌తో మొదలుపెట్టి..** ఎప్పటికైనా వ్యాపారం చేయాలన్నది లిన్నెట్ కోరి. దాంతో తోటి మహిళల్నీ అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందామె. ఈ క్రమంలో ఎక్కడిదాకానో ఎందుకు? ఈ గ్రామంలోనే వ్యాపారం ప్రారంభించి.. ఇక్కడ మహిళలకు ఉపాధి కల్పించాలన్న ఆలోచన వచ్చాందామెకు. అయితే దీన్ని ఆచరణలో పెట్టడానికి ముందు. ఇక్కడ విరివిగా పండే యాపిల్స్‌తో తన తల్లి చిన్నతనంలో నేర్పిన జెల్లీస్ రెసిపీని తయారుచేసేది లిన్నెట్. వాటిని ఇంట్లో వాళ్లకు, గ్రామస్థులకు రుచి చూపించేదామె. వాళ్ల నుంచి మంచి స్పందన రావడంతో విభిన్న ఫ్లేవర్స్‌తో కూడిన జెల్లీస్‌ని తయారుచేసేది.

ఇదే 1999లో భుయ్‌రా జామ్స్ పేరుతో వ్యాపారం ప్రారంభించేందుకు దోహదం చేసింది. నాలుగు జర్నర్స్, ఎలక్ట్రిక్ స్టౌలతో ఇదే గ్రామంలో తొలి మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ని తెరిచింది లిన్నెట్. క్రమంగా ఈ క్రమంలోని మహిళలకు జెల్లీస్, జామ్.. తయారీలో శిక్షణ ఇస్తూ వారినీ వ్యాపారంలో భాగం చేసింది. ఆపై ఇక్కడికి దగ్గర్లోని హాలోనిపుల్ అనే గ్రామంలో డో తయారీ యూనిట్‌ని తెరిచిన ఈ బ్రిటిష్ ఆంత్రప్రెన్యూర్.. ప్రస్తుతం తన వ్యాపారంలో ఈ రెండు గ్రామాలకు చెందిన వందలాది మంది మహిళల్ని భాగం చేశారు. తాను భారత్‌లో లేకపోయినా.. ఈ మహిళలే స్వయంగా వ్యాపారాన్ని నిర్వర్తించేలా సుశిక్షితుల్ని చేశానంటున్నారు లిన్నెట్.

**సీజనల్ పండ్లతో !....** యాపిల్స్‌తో పాటు ఆప్రికాట్స్ స్ట్రాబెర్రీ, పీచ్, ప్లమ్స్, చెర్రీస్.. వంటి గింజలున్న పండ్లు ఎక్కువగా హిమాచల్ ప్రదేశ్‌లోనే పండుతాయి. అది కూడా మార్చి సమయంలోనే ఈ పండ్లు చేతికొస్తాయి. వీటితోనే ఏడాది పొడవునా సరిపడేలా జామ్స్ తయారుచేస్తున్నామంటున్నారు లిన్నెట్.



భుయ్‌రాలో కరెంట్ కోతలు ఎక్కువ. ఇక్కడ గ్యాస్ పైప్‌లైన్ సదుపాయం కూడా లేదు. ఎక్కువ మొత్తంలో పండిన పండ్లను నిల్వ ఉంచడానికి కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు కూడా లేవు. అందుకే జామ్స్ తయారీ కోసం స్థానిక రైతుల దగ్గర్నుంచి సేకరించిన పండ్లను కోల్డ్ స్టోరేజ్ చేయడానికి చండీగఢ్ పంపిస్తున్నాం. తిరిగి అవసరమైనన్ని పండ్లను తెప్పించుకుంటూ జామ్స్ తయారుచేస్తున్నాం. సీజనల్ పండ్లే అయినా జామ్స్ మాత్రం ఏడాదంతా కావాలనుకుంటారు కస్టమర్లు. అందుకే ఎప్పటికప్పుడు తాజాగా వీటిని తయారుచేసి మార్కెట్లోకి తీసుకొస్తున్నాం.. అంటోన్న ఈ బిజినెస్ క్వీన్.. చక్కెర, ప్రిజర్వేటివ్స్ ఉపయోగించకుండా సహజసిద్ధంగానే వీటిని తయారుచేస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా వివిధ రకాల పండ్లతో జామ్స్, జెల్లీస్ ఉత్పత్తి చేస్తోన్న ఈ సంస్థ. పచ్చళ్లూ తయారుచేస్తూ వీటిని దేశవ్యాప్తంగా విక్రయిస్తోంది.

**టెక్నాలజీ నేర్పుతూ... !** వ్యవసాయమే భుయ్‌గా గ్రామ ప్రజల వృత్తి. కొన్నేళ్ల క్రితం వరకు వంటింటికే పరిమితమైన ఈ ప్రాంతంలోని మహిళలు ఆర్థికంగా తమ భర్తల పైనే ఆధారపడేవారు. ఎప్పుడైతే లిన్నెట్ తన జామ్ వ్యాపారంతో ఈ మహిళల్ని భాగం చేశారో అప్పట్నుంచి ఈ మహిళల స్థితిగతులే మారిపోయాయని చెప్పచ్చు. వీరిని తన బిజినెస్‌లో భాగం చేసి ఆర్థిక స్వావలంబన సాధించేలా చేయడమే కాదు.. సాంకేతికతనూ ఈ మహిళలకు నేర్పుతున్నారామె. ఈ క్రమంలోనే కేవలం తయారీ విభాగానికే వీళ్లను పరిమితం చేయకుండా.. మార్కెటింగ్, డిజిటల్ ప్రమోషన్.. వంటి పనుల్నీ ఈ మహిళలతో చేయిస్తున్నారామె. 'ఈ ఆల్-విమెన్ ఫ్యాక్టరీలో చేరకముందు డబ్బు విషయంలో ప్రతి దానికీ భర్తపైనే ఆధారపడేవాళ్లం. కానీ ఈ సంస్థ మాలాంటి ఎంతోమంది జీవితాల్ని మార్చేసింది. ప్రస్తుతం ఉన్న రెండు తయారీ యూనిట్లలో వందలాది మంది మహిళలం పనిచేస్తున్నాం. మాకొచ్చిన డబ్బుతో కనీస అవసరాఇ్న తీర్చుకోవడమే కాదు. మా పిల్లల్నీ ఉన్నత చదువులు చదివించగలుగుతున్నాం.. అంటున్నారు ఈ సంస్థలో పనిచేస్తోన్న మహిళలు. □

# పాలివ్వడం తల్లికి ఎంతో మంచిది..

**తల్లి పాలు తాగడం వల్ల పాపాయికే కాదు.. పాలిచ్చే తల్లికీ ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. అవేంటంటే..**

★ బిడ్డ రొమ్ము పట్టినప్పుడు తల్లి మెదడు నుంచి సంకేతాలు వెలవడి..ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలవుతుంది.ఇది పాలు పడడానికే



కాకుండా గర్భాశయం త్వరగా సంకోచించడానికీ దోహదం చేస్తుంది. దీంతో కాన్పు తర్వాత రక్తస్రావమూ తగ్గుతుంది. ఎందుకంటే మాతృ మరనాల్లో చాలావరకు రక్తస్రావం ఆగకపోవడమే ప్రధాన కారణమట.

★ కాన్పు తర్వాత ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు.. వంటివి బిడ్డకు పాల్విడం వల్ల తగ్గుముఖం పడతాయి.

★ బిడ్డకు పాలివ్వడం వల్ల ప్రెగ్నెన్సీలో పెరిగిన బరువు సైతం సులభంగా తగ్గే అవకాశం. ఉంటుందట. అదెలాగంటే. పాపాయికి పాలు పట్టే క్రమంలో తల్లి శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా ఖర్చువుతాయి. తద్వారా తల్లులు ఈజీగా బరువు తగ్గేయచ్చు.

★ పాలు పట్టడం వల్ల తల్లి మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడే అవకాశం చాలావరకు తగ్గుతుంది.

★ పాలివ్వడం వల్ల నిద్ర కూడా హాయిగా పడుతుంది. చక్కటి మానసిక ఆరోగ్యానికి భావోద్వేగాల నియంత్రణకూ ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.

★ బుజ్జాయికి పాలు పడుతున్నప్పుడు నెలసరి కాస్త ఆలస్యంగా వస్తుంది. తద్వారా ఆ వెంటనే గర్భం ధరించే అవకాశమూ చాలావరకు తగ్గుతుంది.

★ బిడ్డకు పాలిచ్చే మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ముప్పు తక్కువని.. గుండె జబ్బులు, ఎముకలు గుల్లబారే అవకాశం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. □

# అప్పటికప్పుడు చేసుకునే పచ్చళ్లు

అప్పటికప్పుడు చేసుకునే ఇతర తాత్కాలిక పచ్చళ్ల పనిపడదాం. అవి కూడా ఎప్పుడూ చేసుకునే టిమాటోలూ.. నిమ్మకాయలతో అనునేరు. కాస్త కొత్తగా క్యారెట్, క్యాలీఫ్లవర్ బీట్‌రూట్ వంటి వాటితో చేసి చూద్దాం !

## బీట్‌రూట్‌తో..



**కావల్సినవి :** బీట్‌రూట్-ఒకటి, ఉప్పు-తగినంత, కారం-అరకప్పు, ఆవపిండి-పావుకప్పు, నిమ్మరసం-ఆరుచెంచాలు, పసుపూ, నూనె-కప్పు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చి-రెండు.

**తయారీ :** బీట్‌రూట్‌ని చిన్నముక్కలుగా తరిగి అందులో నిమ్మరసం కలిపి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ వేయించి పొయ్యి కట్టేయాలి. అందులోనే తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ వేసి నిమిషం అయ్యాక ఈ తాలింపునంతా బీట్‌రూట్ ముక్కలకు కలిపితే చాలు.

## క్యాబేజీతో...



**కావల్సినవి :** క్యాబేజీ-చిన్న ముక్క, ఉప్పు-తగినంత, కారం-నాలు చెంచాలు, వెనిగర్-రెండు చెంచాలు, ఆవపిండి-మూడు చెంచాలు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చీ-నాలుగు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పల్లీనూనె-కప్పు.

**తయారీ :** క్యాబేజీని సన్నగా తరిగి వెనిగర్ కలిపి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఉప్పు, కారం, నూనె, ఆవపిండి కలపాలి. ఇందులో వెల్లుల్లి తరుగు వేయాలి. వెనిగర్‌లో క్యాబేజీ వూరిన తర్వాత ఇందులో కలపాలి. దీనిపై ఆవాలూ, ఎండుమిరినచతో తాలింపు వేస్తే ఆ వేడికి క్యాబేజీ బాగా మగ్గి మంచి రుచి వస్తుంది. ఇష్టమైన ఆరు పల్లీలు కూడా వేసుకోవచ్చు.



## దొండకాయతో....

**కావల్సినవి :** దొండకాయలు-ఎనిమిది, ఉప్పు రెండు చెంచాలు, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-రెండు చెంచాలు, పల్లీనూనె-పావుకప్పు, నిమ్మరసం నాలుగు చెంచాలు, పసుపూ- పావుచెంచా, ఆవాలు-అరచెంచా ఎండు మిర్చి-రెండు, మెంతిపిండి-పావు చెంచా.

**తయారీ :** దొండకాయలను చిన్న ముక్కలుగా తరిగి పసుపూ, నిమ్మరసం పట్టించి పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ, మెంతుపిండీ, ముప్పావువంతు నూనె వేసి అన్నింటినీ బాగా కలిపి పెట్టుకోవాలి. ఇందులో దొండకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు మిగిలిన నూనెను వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చి వేయించి పచ్చడిపై వెయ్యాలి. ఇష్టమైన వాళ్లు ఆ తాలింపులో వెల్లుల్లీ వేసుకోవచ్చు.

## కూరగాయలతో..



**కావల్సినవి :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ-ఒక్కోటి చొప్పున, క్యాబేజీ తరుగు-రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి-ఐదు, వెల్లుల్లి తరుగు-పెద్ద చెంచా, ఆవనూనె-పావుకప్పు, ఉప్పు-తగినంత, ఆవపిండి-రెండు చెంచాలు, ఎండుమిర్చి-మూడు, నిమ్మకాయ-ఒకటి, ఆవాలు-చెంచా.

**తయారీ :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పు వేసి మరోసారి కలపాలి. తరవాత నిలువుగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ. వెల్లుల్లి ముక్కలు వేయించి.. ఈ కూరముక్కలపై వేయాలి. చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరంలేదు.

## క్యాలీఫ్లవర్‌తో..



**కావల్సినవి :** క్యాలీఫ్లవర్ పువ్వులు-కప్పు, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-చెంచా, నిమ్మరసం రెండు చెంచాలు, నువ్వుల నూనె-అరగ్లాసు, మెంతి పిండి-చెంచా, ఇంగువ. పసుపు-చిటికెడు చొప్పున.

**తయారీ :** ఒక పాత్రలో కానయలీఫ్లవర్ పువ్వులు తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. తరవాత కడిగి తడి పూర్తిగా ఆరిన క్యాలీఫ్లవర్ పువ్వులు వేయాలి. ఇందులో ఇంగువ ఉంటుంది కాబట్టి. అదనంగా తాలింపు వేయాల్సిన అవసరం లేదు. □

# నిత్యం ప్రార్థించాలి

అంతర్వాణి



**'నీతి మంతునికి కలుగు ఆపదలు అనేకములు** వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును.. ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు' (కీర్తన 34:19,20). ప్రస్తుతం మన జీవితం నిత్యం ప్రమాదాలగుండా పయనిస్తున్నది. రోడ్డుపైకి వస్తే, విపరీతమైన ట్రాఫిక్. ఏ వాహనం మనల్ని ఏక్షణంలో ఢీకొడుతుందో తెలియదు. మన తప్పులేకపోయినా, మనం ప్రమాదాలకు గురికావచ్చు. ఎప్పుడు ఏ ఉపద్రవం వచ్చి పడుతుందో తెలియదు. రోజురోజుకు కొత్తకొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలు పెరిగిపోతున్నాయి, మనకంటూ ఎక్కడా భద్రత అనేది లేదు. పిల్లల్ని, యువతను బయటకు పంపాలంటే భయం. డ్రగ్స్, విషపూరితమైన సోషల్‌మీడియా వంటి ప్రమాదాలమధ్యలో వారు జీవిస్తున్నారు. ఇవన్నీ ఉన్నాయని ఇంట్లోనే కూర్చొని ఉండలేం. అయితే మనల్ని రక్షించి, కాపాడే దేవుడు ఉన్నాడు. కాబట్టి మనం భయపడాల్సిన పని లేదు. అందుకే ప్రతిరోజూ, ప్రతి గంట, ప్రతిక్షణం మనం దేవుడిపై ఆధారపడి జీవించాలి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే, సహజంగానే విశ్వాసులకు శత్రువులు చాలామందే ఉంటారు. మన భక్తి, విశ్వాసం, రాజీ పడలేని విధానాలను బట్టి మనల్ని ద్వేషించేవారు ఉంటారు. నిత్యం మన లోటుపాట్లను గమనిస్తూ, విమర్శిస్తూ, మనల్ని తమకు శత్రువులుగా భావిస్తారు. తద్వారా మనల్ని ఇబ్బందులకు గురిచేయవచ్చు. ఈర్ష్య, ద్వేషం వల్ల కూడా మనకు ఆపదలు కలుగుతాయి. అయితే వీటన్నింటిపై మనం పోరాడలేం. పోరాడినా గెలుపొందలేం. మన విజయశాలి యేసుప్రభువే. కాబట్టి దేవుడిపై ఆధారపడి జీవించాలి. ఉదయాన్నే ఈ విషయంపై ప్రార్థించాలి. మనం, మన బిడ్డలు, మన కుటుంబాలు బాగుండాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఉదయం ప్రార్థించాల్సిందే. ఏవిధంగానైనా ప్రమాదం రావచ్చు, ఏ శోధన అయినా రావచ్చు. 'నీ పాదములకు రాయి తగులకుండ వారు (దూతలు) నిన్ను తమ చేతులమీద ఎత్తి పట్టుకొందరు' (కీర్తన 91:12), 'నీ రాకపోకలయందు యెహోవా నిన్ను కాపాడును' (కీర్తన 121:8)..ఇలాంటి వాగ్దానాలపై మనం ఆధారపడడం మాత్రమే కాదు, దేవుడిని వేడుకోవాలి. మనల్ని విమర్శించేవారిని, ఇబ్బందులకు గురిచేసేవారి గురించి తప్పకుండా 'రక్షణ' పొందాలని ప్రార్థించాల్సిన బాధ్యత మనపై ఉందనే సత్యాన్ని విస్మరించకుండా, ప్రేమతో అందరిగురించి నిత్యం ప్రార్థిందాం.

-పి.వాణిపుష్ప

# ఆఫీసులో ఐకమత్యం ఉందా!

ఐక్యమత్యమే మహాబలం.. చిన్నప్పుడు ఈ మాట చాలాసార్లే వినుంటాం కదా! పిల్లలకీ కథలుగానూ చెప్పుంటాం. మరి ఆఫీసులో ఈ సూత్రాన్ని పాటిస్తున్నారా?కొందరి తీరు నచ్చుదు. ఇంకొన్నిసార్లు మనం బాధపడుతోంటే చూసి ఆనందించేవారూ కనిపిస్తారు. స్నేహితులున్నా.. కనిపించనిపోటీ. నేను మెప్పు పొందాలనే తత్వం. తరచి చూస్తే పనిచేసే చోట ఎన్నో రకాల మనస్తత్వాల వారు కనిపిస్తారు. ఎలాగున్నా పనే ముఖ్యం అనుకుంటేనే విజయం అందుకు ఎద్దులు, సింహాల కథే రుజువు. నాలుగు ఎద్దులూ కలిసి ఉన్నప్పుడు సింహాన్నే ఎదిరిస్తాయి. వాటి మధ్య పొరపొచ్చాలు వచ్చి వేటికవే అయిపోయినప్పుడు అన్నీ అదే సింహానికి ఆహారమవుతాయి. ఆఫీసులోనే అంతే కలిసి పనిచేయడం, ఒకరిపై మరొకరికి నమ్మకం తప్పనిసిరి. అప్పుడే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుంది. పై ఎత్తులు వేస్తూ, నేను, నా పని అన్నట్లుగా సాగితే ఆపద వేళ తోడుండేవారే ఉండరు. ఇల్లంతా ఒకతాటిపై నడిచేలా చేసేవాళ్లం మనం. పనిచేసేచోటూ అలాగే భావించి చూడండి. సమష్టి విజయాల్లో ఉన్న ఆనందం తెలుస్తుంది. □



## ఒకే మ్యాచ్‌లో ట్రిపుల్ సూపర్ ఓవర్లు

### క్రికెట్ చరిత్రలో తొలిసారి అరుదైన ఘటన

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లోనైనా, ఫ్రాంచైజీ లీగ్ క్రికెట్‌లోనైనా డబుల్ సూపర్ ఓవర్ జరగడం చాలా చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అటు వంటిది కర్ణాటకలో జరుగుతున్న మహారాజ్ టి20 టోర్నీలో ఏకంగా మూడు ఓవర్లతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చాల్సి రావడం క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నమోదైంది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహారాజా టి20 ట్రోఫీలో ఈ అరుదైన ఘటన చోటు చేసుకుంది. ఈ ట్రోఫీలో భాగంగా తాజాగా హుబ్లీ టైగర్స్, బెంగుళూరు బ్లాస్టర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ఫలితం ఎట్టకేలకు మూడు సూపర్ ఓవర్లతో తేలింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో హుబ్లీ టైగర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేసింది. హుబ్లీ టైగర్స్ బ్యాటర్లలో కెప్టెన్ మనీష్ పాండే 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా నిర్ణీత ఓవర్లలో సరిగ్గా 9 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. బెంగుళూరు బ్లాస్టర్స‌ కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 54 పరుగులతో రాణించాడు. ఇక తొలిసూపర్ ఓవరల్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూరు బ్లాస్టర్స్ కేవలం 10 పరుగులు మాత్రమే చేసింది. మయాంక్ అగర్వాల్ గోల్డన్ డక్‌గా వెనుదిరగగా, అనిరుద్ జోషీ 8 పరుగులు చేశాడు. అనంతరం బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా మళ్లీ పరుగులు చేసింది. దీంతో రెండో సూపర్ ఓవర్ నిర్వహించాల్సి వచ్చింది. ఈ సారి రెండో సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ 8 పరుగులుచేయగా, బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా 8 పరుగులే చేసింది. దీంతో మళ్లీ స్కోరు సమంకావడంతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చ డానికి మూడో సపర్‌నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూరుబ్లాస్టర్స్ 12 పరుగులు చేయగా, అనంతరం హుబ్లీ టైగర్స్ 13 పరుగులుచేసి చారిత్రత్మక విజయాన్ని అందుకుంది.

# బ్యాట్ పడితే దూకుడే



## ప్రత్యర్థుల్లో అలజడి రేపే షాట్స్

### వరల్డ్ టాప్ 5 అగ్రెసివ్ క్రికెటర్లు

**న్యూ ఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. వీరిలో కొందరు మిస్టర్ కూల్‌గా పాపులర్ అయితే, మరొ కొందరు గ్రౌండ్‌లో బ్యాట్ పడితే దూకుడుతో ఆడి ప్రత్యర్థుల్లో అలజడి రేపడంలో ఆకట్టుకుంటారు. ఎటువంటి పరిస్థితులను అధిగమించి, మైదానంలో అద్భుత ఇన్నింగ్స్‌లతో రచ్చ రచ్చ చేసి తమ జట్టుకు విజయాలను అందిస్తారు. అటువంటి వరల్డ్ ఫేమస్ అగ్రెసివ్ క్రికెటర్లలో టాప్ 5ను పరిగణలోకి తీసుకుంటే నజాఫ్‌గఢ్ నవాబ్‌గా పేరొందిన మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ దూకుడు వేరే లెవెల్లో ఉంటుంది. మొదటి బంతి నుంచే బాదుడు మొదలుపెడతాడు. ఎదుట ఉన్న బౌలర్ ఎంతటి వాడైనా, ఎవరనే దానితో సంబంధం లేకుండా నిర్భయంగా ఆడతాడు. అతడు పరుగులు చేస్తుంటే బౌలర్లు ప్రేక్షకుల్లా మారిపోవడం సర్వసాధారణం. ఈ దూకుడుతోనే క్రికెట్ చరిత్రలో మోస్ ఎంటర్‌టైనింగ్ మరియు ఎఫెక్టివ్ ఓపెనర్‌గా సెహ్వాగ్ గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దూకుడు అతడి బ్యాటింగ్‌లోనే కాదు, ఆటలోనూ ప్రతీ అంశంలనూ కన్పిస్తుంది. ఎప్పుడు పరుగులు చేయాలనే కసితోఉండే కోహ్లీ, మొదటి బంతి నుండే ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్, కెప్టెన్సీ ఇలా అన్నింట్లో కోహ్లీ దూకుడుకు కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేశాడు. ఛేజింగ్‌లో అద్భుతంగా రాణించి, భారత్‌కు అత్యధిక విజయాలు అందించడంతో అతడు ప్రస్తుత క్రికెట్‌లో అగ్రెస్సివ్ క్రికెట్‌కి ఐకాన్‌గా మారాడు. అలాగే క్రిస్ గేల్‌ని క్రికెట్ ప్రపంచంలో యూనివర్స్ బాస్‌గా పేర్కొంటారు క్రికెట్‌లో పవర్, దూకుడుకు గేల్ పర్యాయపదం. ఎలాంటి పరిస్థితుల్లో నైనా బంతిని బౌండరీ దాటించడంలో దిట్ట. గేల్ తన దూకుడుతో టి20 క్రికెట్ టోర్నీల్లో చాలా విధ్వంసాలు సృష్టించాడు. క్రీజులో గేల్ కుదురుకుంటే ఇక ప్రత్యర్థి జట్టు తమ వ్యూహాలు మార్చుకోవాల్సిందే. కాగా ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బౌలర్లలో బ్రెట్ లీ ఒకడు. అతగి డెలివరీలు బ్యాటర్‌కు సవాలును విసురుతాయి. లీ దూకుడు అతని బౌలింగ్‌కే పరిమితం కాలేదు. ప్రత్యర్థులను మానసికంగా దెబ్బతీసేందుకు బ్రెట్‌లీ కామెంట్స్ చేస్తుంటాడు. అంతేకాకుండా స్లెడ్జింగ్‌కి దిగుతాడు.

చివరిగా ఫ్యాన్స్ ముద్దుగా బూమ్ బూమ్‌గా పిలుచుకునే పాకిస్థాన్ ప్లేయర్ షాహిద్ అఫ్రిది కూడా అగ్రెసివ్ క్రికెటర్, బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అతడు దూకుడుగా ఉంటాడు. బ్యాటింగ్ అంటే సిక్సులు కొట్టడమే అన్నట్లు ఉండే అతడి దూకుడు అందరినీ అలరిస్తుంది. అఫ్రిది లెగ్ స్పిన్ బౌలింగ్ కూడా అంతే ఎనర్జిటిక్‌గా ఉంటుంది. ఫ్లైట్, టర్న్‌తో బ్యాట్స్‌మెన్లను ఇట్టే బోల్తా కొట్టిస్తాడు. మైదానంలో ప్రతీ క్షణంలోను ఆధిపత్యం చెలాయించి ప్రత్యర్థిని ఇరుకున పెట్టి ఓడించాలనే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళతాడు.

# టి20లో వెస్టిండీస్ శుభారంభం



## చిత్తుగా ఓడిన దక్షిణాఫ్రికా

**న్యూ ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. తొలి టి20లో దక్షిణాఫ్రికాపై 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. ట్రినిడాడ్ వేదికగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 175 పరుగుల భారీ లక్ష్యాన్ని కరేబియన్లు ఊదిపడేశారు. 17.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయిన విండీస్ 176 పరుగులతో ఛేదించింది. లక్ష్య ఛేధనలో వెస్టిండీస్ ఓపెనర్లు అలిక్ అథ్‌నాజ్ 30 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు చేయగా, షాయ్ హోప్ 36 బంతుల్లో 51 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులతో అద్భుత ఆరంభాన్ని అందించారు. అనంతరం క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్ 7 సిక్స్‌లు, 2 ఫోర్లతో 65 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇక రోవ్మాన్ పావెల్ 15 బంతుల్లో 7 పరుగులకే ఔట్‌కాగా, రోషన్ చేస్ 4 పరుగలతో నాటౌట్‌గా నిలిచాడు. సఫారీ బౌలర్లలో బార్టమన్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రొటీస్ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ 42 బంతుల్లో 76 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆఖర్లో పట్రిక్ కుర్గర్ 32 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి జట్టు స్కోరును పెంచేందుకు దోహదపడ్డాడు. ఇక ర్యాన్ రికెల్టన్ 5 బంతుల్ల 4 పరుగులు, రిజ్జా హెన్‌డ్రిక్స్ 9 బంతుల్లో 4 పరుగులు, ఆడిన్ మర్రక్రమ్ 10 బంతుల్లో 14 పరుగులు, రాసెల్వ్ వాన్‌డెర్ డుస్సెన్ 9 బంతుల్లో 5 పరుగులు, దోనేవాన్ ఫిర్రారియా 8 బంతుల్లో 8 పరుగులు, ఫార్చ్యూన్ 8 బంతుల్లో 11 పరుగులతో వైఫల్యం చెందారు. వెస్టిండీస్ బౌలర్లలో ఫోర్డె 3 వికెట్లు పడగొట్టగా, జోషఫ్ 2 వికెట్లు, అకిల్ హోస్సేన్ తలా ఒక వికెట్ సాధించారు.



## ఓవరాల్ మహిళల టీమ్ ఛాంప్ భారత్

### వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సొంతం

### 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్

**న్యూ ఢిల్లీ:** భారత్ మహిళల జట్టు ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో ఫ్రీస్టయిల్ విభాగంలో తొలిసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ రెజ్లింగ్ ఛాంపియ్‌షిప్‌లో భారత్ మహిళ రెజ్లర్లు మొత్తం 8 పతకాలు సాధించిగా ఇందులో 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్‌లో ఉన్నారు. ఇప్పటికే 4 పతకాలు సాధించిన భారత్ మహిళా జట్టు, తాజాగా మరో 4 పతకాలు కైవసం చేసుకోవడం విశేషం. ఈ ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహిళల ఫ్రిస్టయిల్ విభాగంలో మొత్తం 10 వెయిట్ కేటగిరీల్లో పోటీలు జరగ్గా, 9 కేటగిరీల్లో భారత్ రెజ్లర్లు పోటీ పడ్డారు. ఇందులో 25 పాయింట్ల చొప్పున ఐదు స్వర్ణాలు, 20 పాయింట్లకు ఒక రజతం, 15 పాయింట్ల చొప్పున రెండు కాంస్యాలను సొంతం చేసుకున్నారు. మరో కేటగిరీలో 10 పాయింట్లుతో నాలుగో స్థానం లభించింది. ఓవరాల్‌గా 185 పాయింట్లతో భారత్ టాప్ ర్యాంక్ దక్కించుకుంది. ఇక 146 పాయింట్లతో జపాన్ రన్నరప్‌గా నిలవగా, 79 పాయింట్లతో కజకిస్తాన్ మూడో స్థానం పొందింది. తాజాగా జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన 69 కేజీల విభాగం ఫైనల్లో భారత్‌కు చెందిన కాజల్ 9-2 తో ఉక్రెయిన్‌కు చెందిన ఒలెక్సాండ్రా రిబాక్‌పై గెలిచి బంగారు పతకం సాధించింది. అలాగే 46 కేజీల విభాగం ఫైనల్లో భారత్ రెజ్లర్ శ్రుతిక శివాజీ పాటిల్ 0-13తో జపాన్‌కు చెందిన యు కత్సుమె చేతిలో ఓడిపోయి రెండో స్థానంలో రజత పతం దక్కించుకుంది. 40 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో రాజ్‌బాలా 11-5తో జపాన్‌కు చెందిన మొనాకా ఉమెకావాపై, 53 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో ముస్కాన్ 12-2తో అమెరికాకు చెందిన ఇసాబెల్లా గొంజాలెస్‌పై విజయం సాధించారు. 61 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో రజ్‌నత 2-6తో అజర్‌బైజాన్‌కు చెందిన హినై హర్బనోవా చేతిలో ఓడిపోయి నాలుగో స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటికే 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథెర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు.

## పట్టు కోల్పోని భారత్ మహిళా జట్టు

### రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 164 పరుగులు

**న్యూ ఢిల్లీ:** మరోసారి బౌలర్లు రాణించడంతో ఆస్ట్రేలియా ఎ మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక అనధికారిక టెస్టుపై భారత్ ఎ మహిళల జట్టు పట్టు కోల్పోలేదు. 28 పరుగుల స్వల్ప ఆధిక్యం పొందిన ఆస్ట్రేలియా ఎ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 60 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఎ ఓవరాల్ ఆధిక్యం 192 పరుగులకు చేరింది. మ్యాడీ డార్క్ (54 బ్యాటింగ్, 2 ఫోర్లు), లిల్లీ మిల్స్ (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టిన భారత్ ఎ జట్టు కెప్టెన్, ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆకట్టుకుంది. మిన్ను 20 ఓవర్లలో 6 మెయిడెన్లు వేసి 47 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది.

# వాణిజ్యం


## జిడిపి వృద్ధిరేట్లను తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భారత్ వృద్ధి జోరు ప్రపంచంలోని అనేక ఇతర దేశాలతో పోలిస్తే మెరుగ్గా ఉంది. ప్రధానంగా ఆసియాలో భారత ఆర్థిక పరిస్థితి అనేక ప్రపంచ ఇన్వెస్టర్లను చాలా కాలంగా ఆకర్షిస్తూనే ఉన్న విషయం విదితమే. అయితే ఇప్పుడు ఈ మెరుపులు మసకబారుతున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షగా భారతీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే అమెరికాకు చెందిన ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ గ్రూప్ ఇంక్ తాజాగా భారత ఆర్థిక వ్యవస్థ జిడిపి గురించి తన అంచనాలను ప్రక టించింది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వ వ్యయంలో తగ్గు దల కారణంగా ఈ యేడాది అంటే 2024తో పాటు తదుపరి సంవత్స రం అంటే 2025 సంవత్సరాల్లో భారతదేశ వృద్ధి అంచనాను 20 బేసిస్ పాయింట్లు చొప్పున తగ్గిం చింది. 2024 కేలండర్‌లో దేశ ఆర్థిక వ్యవస్థ 6.7శాతం, 2025లో 6.4శాతం వృద్ధి చెందుతుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. ప్రస్తుత సంవత్సరం డౌన్‌గ్రేడ్ కారకాలు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయంలో 35 శాతం సంకోచానికి కారణమయ్యాయి. దేశంలో సుదీర్ఘకాలం పాటు కొనసాగిన సార్వత్రిక ఎన్నిలు, యుఎస్ బ్యాంకు ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా నేతృత్వంలోని బృందం ఒక నివేదికలో పేర్కొంది. ద్రవ్యలోటును స్థూల దేశీయోత్పత్తిలో 4.5శాతం దిగువకు తీసుకురావడానికి బడ్జెట్‌లో ప్రభుత్వం కట్టుబడి ఉండడం వల్ల వచ్చే యేడాది భారతదేశ వృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని అంచనా వేసిం ది. బ్యాంకుల ద్వారా సెక్యూర్డ్ లోన్స్ నియంత్రించడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠినమైన నిబంధనల కారణంగా గృహ రుణాల మందగమనంతో నెమ్మదించిన వాస్తవ వినియోగ వృద్ధి నుంచి విస్తరణ ప్రతికూల పవనాలను ఎదుర్కొంటుందని ఆర్థికవేత్తలు తెలిపారు. వారి అంచనాల ప్రకారం ఈ యేడాది డిసెంబరులో భారతీయ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల తగ్గింపులను ప్రారంభించొచ్చని అంచనా వేశారు.




## ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ దావా..

**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ఐటి కంపెనీల మధ్యపోటీ ఎప్పటి నుంచో ఉన్న విషయం విదితమే. ఇన్నాళ్లుగా వ్యాపార పరంగా ఉన్న పోటీ కాస్త వ్యక్తిగత స్థాయిలకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో వ్యవ హారం అంతర్జాతీయ న్యాయస్థానాలకు చేరుకోవడం విశేషం. వివరాల్లోకి వెళితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేజర్ ఇన్ఫోసిస్ ప్రత్యర్థి కాగ్నిజెంట్ అనుబంధ సంస్థ కాగ్నిజెంట్ ట్రైజెట్టో టెక్సాస్ ఫెడరల్ కోర్టులో తన ఆరోగ్య సంరక్షణ బీమా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ చేసిన ఆరోపణలన్నింటినీఖండించింది. ఈ క్రమంలో దావాలో పేర్కొన్న అన్ని ఆరోపణలను తాము తిరస్కరిస్తున్నామంటూ బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ ప్రకటించింది. కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్‌లో ట్రైజెట్టోస్ ఫేసెస్, క్యూఎన్ఎక్స్‌టి ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ టాస్క్‌లను ఆటోమేట్ చేయడానికి హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఉపయోగించాయి. అయితే ఇన్ఫోసిస్ ట్రైజెట్టో సాఫ్ట్‌వేర్‌ను దుర్వినియోగం చేసి 'ఫేసెస్‌ల కోసం టెస్ట్ కేస్‌లను' రూపొందించిందని కాగ్నిజెంట్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఇదఇ ట్రైజెట్టో డేటాను ఇన్ఫోసిస్ ఉత్పత్తికి సరిగ్గా రీప్యాక్ చేసింది. సలీల్ పరేఖ్ కంపెనీ ఇన్ఫోసిస్ క్యూఎన్ఎక్స్‌టి నుంచి గోప్యమైన ట్రైజెట్టో సమాచారం, వాణిజ్య రహస్యాలను సేకరించేందుకు సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించిందని కాగ్నిజెంట్ తెలిపింది. ఈ క్రమంలో కాగ్నిజెంట్ నష్ట పరిహారంతో పాటు, తన వ్యాపరా రహస్యాలను ఇన్ఫోసిస్ దుర్వినియోగం చేయడాన్ని నిలిపివేయాలని కోర్టును కోరింది. వాస్తవానికి గతయేడాది చివర్లో భారతీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ తమ కంపెనీలో ముఖ్య అధికారిక పాత్రల్లో ఉన్న ఉద్యోగులను చేర్చుకోవడంపై యుఎస్ టెక్‌మేజర్ కాగ్నిజెంట్‌కు నిరసనగా తెలియచేసేందుకు లేఖపంపిన తర్వాత రెండు సంస్థల మధ్య పోటీ తారాస్థాయిలకు చేరుకుంది. జనవరి2023లో కాగ్నిజెంట్‌సిఇఒగా రవికుమార్ బాధ్యతలు, స్వీకరించినప్పటి నుంచి దాదాపు 20 మంది ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌లను, నలు గురు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లను నియ మించుకున్నారు. వీరిలో చాలా మంది విప్రో, ఇన్ఫోసిస్‌లకు చెందినవారు కావడం విశేషం.




## హీరో గ్రూప్ నుంచి మరో ఐపిఒ..

**ముంబై, ఆగస్టు 24:** హీరో గ్రూప్‌నకు చెందిన ఆటో కాంపొనెంట్ సంస్థ అయిన హీరో మోటార్స్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధమైంది. ఈ మేరకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతి కోరుతూ ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఐపిఒ ద్వారా రూ.900 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పబ్లిక్ ఇష్యూలో కొత్తగా రూ.500 కోట్ల విలువ చేసే షేర్లను జారీ చేయాలనుకుంటున్నట్లు ప్రాథమిక పత్రాల్లో పేర్కొంది. మరో రూ.400 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచుతున్నట్లు తెలిపింది. కంపెనీ ప్రమోటర్లు ఓపి ముంజల్ రూ.250 కోట్ల విలువైన షేర్లను ఒఎఫ్ఎస్ ద్వారా విక్రయించనున్నారు. ఇతర ప్రమోటర్లయిన భాగోదయ్, హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్‌లో మరో రూ.100 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు పేర్కొంది. ఒకవేళ ఇది విజయవంతమైతే, ఐపిఒ పరిమాణం తగ్గనుంది. దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల్లో ఒకటైన హీరో మోటోకార్ప్ చైర్మన్ పవన్ ముంజల్‌కు ఓపీ ముంజల్ సోదరుడు అవుతారు. హీరో మోటార్స్‌లో ఆయనకు 71.55 శాతం వాటా, భాగోదయకు 6.28 శాతం వాటా, హీరో సైకిల్స్‌కు 2.03శాతం వాటా ఉంది. ఈ సంస్థ ద్విచక్ర వాహనాలు, ఇ-బైక్స్, ఆఫ్-రోడ్ వాహనాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్ కాంపోనెంట్స్‌ను విక్రయిస్తుంది. బిఎండబ్ల్యూ ఏజీ, డుకాటీ మోటార్ వంటి అంతర్జాతీయ సంస్థలూ ఈ కంపెనీకి క్లయింట్లుగా ఉన్నారు. 2024 మార్చి ముగిసేసరికి ఈ కంపెనీ రూ.17 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు యేడాది నమోదైన రూ.40.5 కోట్లతో పోలిస్తే 58శాతం తగ్గడం విశేషం.




## టెస్లా వైస్ ప్రెసిడెంట్ రాజీనామా

**వాషింగ్టన్, ఆగస్టు 24:** ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ టెస్లాకు భారత సంతతికి చెందిన శ్రీలా వెంకటరత్నం గుడ్‌బై చెప్పారు. 2013 నుంచి టెస్లాలో వివిధ హోదాల్లో పని చేసిన ఆమె, సుదీర్ఘ విరామం తర్వాత కంపెనీని వీడారు. కుటుంబంతో సమయం గడపడానికి, స్నేహితులతో సరదాగా గడపడానికి తన సమయాన్ని కేటాయించడం కోసమే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన రాజీనామాను లింక్డిన్‌లో పోస్ట్ చేశారు. టెస్లాలో శ్రీలా వెంకటరత్నం 2013లో చేరారు. గత 11 యేళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారు. డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ ఆపరేషన్ హోదాలో తొలుత విధుల్లో చేరిన ఆమె, తర్వాత సీనియర్ డైరెక్టర్‌గా హోదా పొందారు. 2019 నుంచి 2024 వరకు కంపెనీ వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత టెస్లాకు రాజీనామా చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. తానుకంపెనీలో చేరిన తర్వాతే టెస్లా 700 బిలియన్ డాలర్ల కంపెనీగా అవతరించడం సంతోషం కలిగించే విషయమని పేర్కొన్నారు. కొంతకాలం పాటు విరామం తర్వాతే కొత్త అవకాశాల కోసం అన్వేషిస్తానని పేర్కొన్నారు. తన ఈ ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించినట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఇందులో తన తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు. తన పోస్టు కింద కామెంట్ పెట్టిన కంపెనీ మాజీ సిఎఫ్ఒ కామెంట్‌కు ఆమె రిప్లై ఇస్తూ 'టెస్లాలో పని చేయడం కష్టం' అని పేర్కొనడం విశేషం. అందుకూఆయన కూడా నిజమేనంటూ సమాధానం ఇచ్చారు. 'మంచి పని చేశావ్! టెస్లాలోపనిచేయడం అంత ఈజీకాదు' అంటూ ఆయన పేర్కొన్నారు. ఈయేడాది ఏప్రిల్‌నెలలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లు టెస్లాను వీడారు. కొన్ని నెలలవ్యవధిలోనే సీనియర్ ఉద్యోగి అయిన శ్రీలా కూడా గుడ్‌బై చెప్పారు.




## వెండి దిగుమతులు రెట్టింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీదారుల నుంచి వెండికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశంలో వెండి దిగుమతులు ఈ సంవత్సరం దాదాపు రెట్టింపుకు చేరుకునేలా కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద వెండి వినియోగదారు అయిన భారత్‌లో దిగుమతులు ఎక్కువ కావడం వల్ల గ్లోబల్‌గా దీని ధర కూడా పెరిగే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రముఖ వెండి దిగుమతిదారు ఆమ్రపాలి గ్రూప్ గుజరాత్ సిఇఒ చిరాగ్ ఠక్కర్ మాట్లాడుతూ, భారత్ గతేడాది 3,625 మెట్రిక్ టన్నుల వెండిని దిగుమతి చేసుకుంది. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కారణంగా ఈ యేడాది 6,500 నుంచి 7వేల టన్నుల వరకు పెరగవచ్చని అన్నారు. బంగారం అంటే మెరుగైన రాబడిని ఇస్తుందని ప్రజలు ఎదురు చూసి వెండిని కొనుగోలుచేయడంతో ఈ యేడాది మొదటి అర్ధభాగంలో పెట్టుబడి డిమాండ్ అద్భుతంగా ఉందని చెప్పారు. మేలో స్థానికంగా కిలో వెండి రూ.96,493 రికార్డు స్థాయికి చేరుకుంది. ఇది 2024లో ఇప్పటి వరకు బంగారం ధర 13శాతం పెరుగుదలను మించిపోయి 14శాతం పెరిగింది. భారతదేశం ప్రధానంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, చైనా నుంచి వెండిని దిగుమతి చేసుకుంటుంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2024 ప్రథమార్థంలో భారతదేశపు వెండి దిగుమతులు యేడాది క్రితం 560 టన్నుల నుంచి 4,554 టన్నులకు పెరిగాయి. స్మగ్లింగ్‌ను అరికట్టడం లక్ష్యంగా, ప్రభుత్వం జులైలో వెండిపై దిగుమతి సుంకాలను 15శాతం 6శాతానికి తగ్గించింది.



## విదేశీ నిల్వలు 674.66 బిలియన్ డాలర్లు

**ముంబై, ఆగస్టు 24:** భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆగస్టు 16తో ముగిసిన వారంలో 4.5 బిలియన్లు పెరిగి 674.66 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటాలో వెల్లడైంది. అంతకుముందు వారంలో నిల్వలు 4.8 బిలియన్లు తగ్గి 670.11 బిలియన్లకు చేరుకున్నాయి. దానికి ముందు ఆగస్టు 2తో ముగిసిన వారంలో నిల్వలు రికార్డు స్థాయిలో 674.92 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. డేటా ప్రకారం ఆగస్టు 16తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు, నిల్వలలో ప్రధాన భాగం, 3.609 బిలియన్లు పెరిగి 591.569 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సమీక్ష వారంలో బంగారం నిల్వలు 865 మిలియన్ డాలర్లు పెరిగి 60.104 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. అదే సమయంలో ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు 60 మిలియన్లు పెరిగి 18.341 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఐఎంఎఫ్‌లో భారతదేశ రిజర్వ్ స్థానం ఈవారంలో 12 మిలియన్ డాలర్లు పెరిగి 4.65 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆగస్టు 16తో ముగిసిన వారంలో రూపాయి స్థిరంగా ఉన్నట్లు కనిపించింది. రూపాయిని నిలబెట్టుకోవడంలో సహాయ పడడానికి ఆర్‌బిఐ ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా జోక్యం చేసుకుంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.